: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

ఒంగోలు

Published from Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

16-8-2026
ఆదివారం
సంపుటి: 32
సంచిక: 197
పేజీలు: 12
వెల: 8.00



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం అమరావతిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సిఎం చంద్రబాబు, సిఎస్ సాయి ప్రసాద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా



శనివారం ఎర్రకోట నుండి జాతినుద్దేశించి స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగం చేస్తున్న ప్రధాని మోడీ

ఏడు రంగాల వృద్ధితో దేశం సుసంపన్నం

మావోయిజాన్ని అంతం చేయగలిగాం

డిజిటల్ యుగంలో చిప్‌లకు పెరిగిన ప్రాధాన్యం

కరోనా, యుద్ధాలను దాటి ముందుకు వచ్చాం

దేశంలోని 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్

గత పన్నెండేళ్లలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

ఎర్రకోట స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోడీ

# వికసిత్ భారత్‌కు 'సప్తధార'

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** సప్తధార శక్తి సామర్థ్యాలతో దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తామని భారతావనికి నూతన వేగం అందిస్తామని, సరికొత్త లక్ష్యాలను సాధించి, వాటిని అధిగమించేలా శక్తివంతం చేస్తామని ప్రధానిమోడీ అన్నారు. తయారీ రంగం, రైతాంగం, సాంకేతికత, గతి శక్తి, రక్ష శక్తి, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్ పవర్‌అనే ఏడుధారల సాయంతో దేశాన్ని స్వయం సమృద్ధం చేస్తామన్నారు. నేడు ప్రతి హృదయం వందేమాతరం నినాదంతో మార్మోగుతోందని ప్రధాని పేర్కొన్నారు. 80వ భారత స్వాతంత్ర్య వేడుకల నేపథ్యంలో శనివారం ఉదయం ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురుతోందన్నారు. ఎందరో వీరుల బలిదానాల ఫలితమే స్వాతంత్రం అని వివరించారు. తొలిసారిగా ఎర్రకోట వద్ద వందే మాతరం గీతాన్ని ఆలపించామని అన్నారు. దేశం కొత్త ఉత్సాహంతో ముందుకెళ్తోందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా ఎదుగుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. సంకల్పం దృఢంగా ఉంటే కఠిన సవాళ్లను సునాయాసంగా ఎదుర్కోవచ్చు >>2

చేతిలో జాతీయ జెండా.. గుండెలో

# బలమైన అజెండా

విధ్వంసం నుండి వికాసం వైపు అడుగులు, ఇక వైభవం వైపు ప్రయాణం

శాంతియుత వాతావరణం, పెట్టుబడులకు భద్రత అవసరం

80వ స్వాతంత్ర్య వేడుకల్లో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:**మన చేతిలో జాతీయ జెండా ఉండాలి, గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలుగెత్తి చాటారు. 2047 నాటికి వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాకారందేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం తీసుకొచ్చిందన్నారు. నా దేశం, నా బాధ్యత అని ముందుకుసాగాలని సూచించారు. దేశం నాకు ఏం చేసిందని కాదు, దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలని కోరారు. 2047 నాటికి వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 100 యేళ్ల స్వాతంత్ర్య వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలన్నారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై జాతీయజెండాను ఎగురవేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్ర్య వేడుక జరిగే వేదిక వద్దకు సిఎం కాన్వాయ్‌తో పాటు బుల్లెట్ ఎస్కార్టు వచ్చింది. డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సిఎంకు స్వాగతంపలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీసు దళాలు ముఖ్యమంత్రికి గౌరవవందనం సమర్పించారు. ఎపిఎస్పీ సహా >>2

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని..

## అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం: మంత్రి లోకేష్

**విజయవాడ, ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరం కలిసి స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిన బూనుదామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ రోజు దేశం అంతా ఒక్కటే పండుగ. కులం లేదు, మతం లేదు, ప్రాంతం లేదు. అందరూ కలిసి జరుపుకునే ఒకే ఒక్క పండుగ జెండా పండుగ. ఈ రోజు దేశం మొత్తం జాతీయ జెండా గర్వంగా ఎగురుతుంది. ఆ జెండా మనందరి గుండె చప్పుడు. జెండా పండుగ నాకు ఒక పర్సనల్ ఎమోషన్. ఇక్కడ విద్యార్థులను చూసిన తర్వాత నా స్కూల్ డేస్ >>2



మహిళలతో బస్సులో ప్రయాణిస్తున్న సిఎం చంద్రబాబు

# 'స్త్రీ శక్తి'కి నీరాజనం

మహిళలు వివిధ రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం అండ

మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన సిఎం చంద్రబాబు

వారి కుటుంబ పరిస్థితులపై ఆరా

**విజయవాడ.ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీలు స్వయం శక్తి రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. మహిళల సామాజిక, ఆర్థిక పురోభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా 'స్త్రీ శక్తి'కి యేడాది రెట్టింపైన ఆత్మగౌరవం పేరిట వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రాజధానిలోని పరేడ్ గ్రౌండ్స్ నుంచి సీడ్ యాక్సిస్ రోడ్ మీదుగా సిఎం క్యాంప్ కార్యాలయం వరకు మహిళలతోకలిసి సిఎం బస్సులో ప్రయాణించారు. ప్రయాణంలో >>2







శనివారం అమరావతిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పోలీసు అధికారులకు, మహిళా అధికారులకు అవార్డులు అందజేస్తున్న సిఎం చంద్రబాబు







శనివారం అమరావతిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో అవార్డులు పొందిన శకటాలు

# గుండెలో బలమైన అజెండా

>> వివిధ పోలీసు దళాల సన్నద్ధతను సిఎం సమీక్షించారు. పోలీసు బలగాలు, ఎన్సీసీ క్యాడెట్లు, సిఆర్పిఎఫ్, కర్నాటక పోలీసు దళం మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తెలుగునేల కూడా స్వాతంత్ర్య సమరంలో తనదైన ముద్ర వేసిందన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఏపి ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమేనన్నారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడు అమరావతి నా రాజధాని అని గర్వంగా చెప్పుకునేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉంటామని హెచ్చరించారు. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు అవుతుందని సిఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు రూ. 25 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు.వచ్చే మార్చిలోగా రూ. 35 వేల కోట్లతో 36 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా, బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ కార్బన్ న్యూట్రల్, నో పోల్ సిటీ, డీప్ టెక్ క్యాపిటల్‌గా అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా నిర్మాణమవుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతియుత వాతావరణం, పెట్టుబడులకు భద్రత కావాలని అన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే చట్టం తన పని తాను చేయాలని అన్నారు. స్వాతంత్ర్యం మనల్ని ఐక్యం చేసింది, స్వర్ణాంధ్ర మనల్ని దేశంలో నెంబర్ వన్ శక్తిగా నిలబెడుతుందని చంద్రబాబు ఆకాంక్షించారు.

**10 సూత్రాలతో విజన్ సాకారం**

రాష్ట్రంలో 3 ప్రాంతాలను ఎదిగి, ప్రతీ జిల్లా ప్రగతి సాధించటమే నిజమైన అభివృద్ధి అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సామాజిక న్యాయం జరిగినప్పుడే ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమతుల్యంగా ముందుకెళ్తున్నామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపి లక్ష్యం కోసం 10 సూత్రాలు రూపొందించుకున్నామని సిఎం అన్నారు. పేదరికం లేని సమాజం, ఉద్యోగ ఉపాధి కల్పన, నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత ఫార్మర్ అగ్రిటెక్, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్ అనే ఈ 10 సూత్రాలతో విజన్ సాకారం చేద్దామని చంద్రబాబు ఆకాంక్షించారు. లక్ష్యాలకు తగ్గ కార్యాచరణలో భాగంగా ప్రతి నియోజకవర్గాన్ని ఒక అభివృద్ధి యూనిట్‌గా తీసుకుని విజన్ యాక్షన్ ప్లాన్‌లు రూపొందించామన్నారు. 201419 మధ్య 13.5 శాతంగా ఉన్న రాష్ట్ర వృద్ధి రేటు, 201924 మధ్య 10.3 శాతానికి పడిపోయిందని విమర్శించారు. అన్ని వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడంతో వృద్ధి రేటు 11.3 శాతానికి పెరిగిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రాష్ట్రంలో అర్హులందరికి 2029 నాటికి అందరికీ ఇళ్లు**

నవ్యాంధ్ర యువ ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. యువత కలలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ప్రభుత్వం సృష్టించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని అద్భుతాలు సృష్టించాలని సూచించారు. సమాజంలోని చివరి వ్యక్తికి కూడా సాయం అందేలా ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా పనిచేస్తున్నామన్నారు. ఎన్నికల హామీలో చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నామని సిఎం వెల్లడించారు. తల్లికివందనం సాయాన్ని ఖర్చులా చూడకుండా పిల్లల భవిష్యత్‌పై పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. బిసిలకు తమ ప్రభుత్వం ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని తెలిపారు. దశాబ్దాలుగా ఎస్సీలు కోరుకున్న వర్గీకరణను అమలు చేశామన్నారు. 2029 నాటికి అందరికీ ఇళ్లు నిర్మించాలనేది తమ లక్ష్యమని స్పష్టంచేశారు. ప్రభుత్వ భూముల్లో ఎన్నో యేళ్లుగా నివసిస్తున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

**శాంతిభద్రతలతోనే అభివృద్ధి:**

అభివృద్ధి కావాలంటే శాంతియుత వాతావరణం ఉండాలి అన్నారు. పెట్టుబడులు రావాలంటే భద్రత కావాలి.ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే చట్టం తన పని తాను చేయాలి. అందుకే పోలీసులకు ప్రజా భద్రతలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం అన్నారు.విజిబుల్ పోలీసింగ్....ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానం అనుసరిస్తున్నాంపోలీసు శాఖలో టెక్నాలజీ... డ్రోన్లు.. విస్తృతంగా వినియోగిస్తున్నాం. వీటి ఫలితాలు కనిపిస్తున్నాయి అన్నారు.నేరస్తులను వేగంగా గుర్తించడంతో పాటు, అంతే వేగంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నాం.రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉంటాం. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే.అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాం.ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాం. పోలీసుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యం ఇచ్చాం. వారికి రూ.427 కోట్ల బకాయిలు చెల్లించాం అన్నారు.

**స్వాతంత్రం నుంచి స్వర్ణాంధ్ర వరకు**

స్వాతంత్రం మనకు హక్కులు ఇచ్చిందని సిఎం అన్నారు.స్వర్ణాంధ్ర మనకు, మన పిల్లలకు బంగారు భవిష్యత్ ఇస్తుంది. స్వాతంత్రం మనకు అవకాశాలు ఇచ్చింది. స్వర్ణాంధ్ర ఆ అవకాశాలను ఆర్థిక శక్తిగా మారుస్తుంది.స్వాతంత్రం మనల్ని ఐక్యం చేసింది...స్వర్ణాంధ్ర మనల్ని దేశంలో నెంబర్ వన్ శక్తిగా నిలబెడుతుంది. 2024లో రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించాం. 2047 నాటికి అంతా గర్వించే స్వర్ణాంధ్రను నిర్మిద్దాం.ఇది కేవలం ప్రభుత్వ లక్ష్యం కాదు. ఇది ఐదున్నర కోట్ల ఆంధ్రుల సంకల్పం కావాలని పిలుపునిస్తున్నాను.ఇది మన పిల్లల భవిష్యత్ కోసం మన బాధ్యత. ఇది మన తరానికి వచ్చిన చారిత్రక అవకాశం. విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు వేశాం. ఇక వికాసం నుంచి వైభవం వైపు ప్రయాణిద్దాం.సంక్షోభం నుంచి స్థిరత్వానికి వచ్చాం స్థిరత్వం నుంచి స్వర్ణాంధ్ర వైపు సాగుదాం..ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఆత్మవిశ్వాసంతో... అంకితభావంతో ప్రతి రోజూ పనిచేద్దాం అన్నారు.. మన సంకల్పం ఒక్కటే...భారత్ ప్రపంచంలో నంబర్‌వన్ కావాలి. ప్రపంచంలో తెలుగుజాతి నెంబర్ వన్‌గా నిలవాలి వికసిత్ భారత్‌ను నిర్మిద్దాం! స్వర్ణాంధ్రను సాధిద్దాం అంటూ ప్రసంగం ముగించారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న శకటాల ప్రదర్శనలో అవార్డులు

**విజయవాడ.ఆగస్టు 15.ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి,. సంక్షేమ రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న అడుగులను వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన నిర్వహించారు. భాషా, సాంస్కృతిక శాఖ, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ, రెవెన్యూ శాఖ, అటవీ శాఖ, పర్యాటక శాఖ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఇంధన శాఖ, రవాణా శాఖ, ఎపిఎస్ఆర్టీసీ, మహిళలు, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, జల వనరుల శాఖ, పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్ష, ఉన్నత విద్యా శాఖ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, చేనేత, జౌళి శాఖ, ఎపిసిఆర్‌డిఎ, అమరావతి, గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలు, పరిశ్రమల శాఖ, ప్రణాళిక శాఖ, దేవాదాయ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, గనులు, భూగర్భ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ వంటి దాదాపు 25 శాఖల నుండి వచ్చిన శకటాల ప్రదర్శనలో వికసిత భారత్ నిర్మాణంలో విద్యా విప్లవం అంటూ సాగిన విద్యా సమగ్ర శిక్ష శకటానికి, ఉద్యానవన శాఖల శకటానికి సంయుక్తంగా ప్రథమ బహుమతి లభించింది. ద్వితీయ బహుమతిగా నేతన్నల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్న చేనేత, జౌళి శాఖకు లభించింది. అడవులను రక్షించండి, వన్య ప్రాణులను కాపాడండి అంటూ హరితాంధ్ర లక్ష్యంగా చేసుకుని సాగిన అటవీ శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖలు, పోలీసు, భద్రతా బలగాలు ప్రదర్శించిన క్రమశిక్షణ, ప్రతిభ, రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించే శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. విజేతలుగా నిలిచిన బృందాలను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. అయితే, ఈ కార్యక్రమం అనంతరం శకటాలను రాజధాని ప్రాంత గ్రామాల్లో ప్రదర్శించారు. శనివారం మధ్యాహ్నం నుంచి మల్కాపురం, వెలగపూడి, మందడం, వెంకటపాలెం, ఉండవల్లి, పెనుమాక, కృష్ణాయ పాలెం గ్రామాల్లోని ప్రధాన రహదారుల మీదుగా శకటాల ప్రదర్శన కొనసాగింది. రంగురంగుల అలంకరణలతో రూపొందించిన శకటాలు గ్రామాల మీదుగా సాగడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. వీటి ద్వారా ఆయా ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను శకటాలపై ప్రదర్శించిన తీరు పలు గ్రామస్థులను ఆకట్టుకుంది. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా శకటాల ప్రదర్శన సాగడంతో ప్రజలకు సమాచారం చేరువైనట్లయింది. వీటిని తిలకించేందుకు రాజధాని గ్రామాల ప్రధాన రహదారులపైకి పెద్ద సంఖ్యలో ప్రజలు పోటెత్తారు. కాగా, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం నిర్వహించిన ఈ శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# 'స్త్రీశక్తి'కి నీరాజనం

>> మహిళల యోగక్షేమాలు, కుటుంబ స్థితిగతులను ఆయన ఆరా తీశారు. అనంతరం వారితో కలిసి హైటీ (తేనేటి విందు) కార్యక్రమంలో పాల్గొని, వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో సిఎం ముఖాముఖి మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభించి నేటితో యేడాది అయింది... ఇప్పటి వరకు 87 కోట్ల ప్రయాణాలు జరిగాయని సిఎం అన్నారు. వివిధ ప్రాంతాలకు ఉచితంగా మహిళలు వెళ్లే వెసులుబాటు కల్పించాం అన్నారు. ఈ పథకం ద్వారా మహిళల డబ్బులను ఆదా చేసుకోగలుగుతున్నారు అన్నారు. రాబోయే రోజుల్లో అందరి ఆదాయం పెరగాలి.. అందరి ఆరోగ్యం బాగుండాలి. అప్పుడే అందరూ సంతోషంగా ఉంటారుఅన్నారు. దీన్ని నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. బాగా వెనుకబడిన కుటుంబాలను ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం అన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజారోగ్యం బాగుండేందుకు తీసుకో వాల్సిన ఆహారాన్ని కూడా ప్రచారం చేస్తున్నాం. మహిళలు అంటే ఒకప్పుడు చిన్నచూపు ఉండేది.. కానీ ఇప్పుడు ఇది రివర్స్అయింది అన్నారు. మహిళలే ఎక్కువగా సంపాదించే పరిస్థితివచ్చింది అన్నారు. సంజీవని వంటి పథకాలతో ప్రజారోగ్యం కోసం పని చేస్తున్నాంఅన్నారు. వీటితో పాటు.. ఆర్థిక పరిస్థితులు మెరుగపడేలా వివిధ రకాల పథకాలను అందిస్తున్నాం అన్నారు.

**ఆర్థికంగా ప్రగతి సాధించాలి.**

పి4 పథకం ద్వారా కూడా పేద కుటుంబాలకు చేయూతనిచ్చేలా మార్గదర్శులను ముందుకు తెస్తున్నాం అన్నారు. నేనుఅనే సంకల్పం తీసుకుని ప్రతి ఒక్కరూ పని చేయాలి అన్నారు. డ్వాక్రాసంఘాలను తెచ్చాను.. ప్రోత్సహించాను. అన్నారు. రూ.25వేలకోట్లు డ్వాక్రా సంఘాలద్వారా పొదుపు సొమ్ము బ్యాంకుల్లో ఉంది.అన్నారు. తీసుకున్న బ్యాంక్ రుణాలను తిరిగి చెల్లింపులు జరుపుతారు అన్నారు. కొన్ని పెద్ద కంపెనీలు కూడా రుణాలను ఎగవేస్తున్నాయి.. డ్వాక్రా మహిళలు మాత్రం తీసుకున్న రుణాలను ఠంచనుగా చెల్లింపులు జరిపారు అన్నారు. గంజాయి నిర్మూలనకు, అవగాహన పెంచేందుకు మహిళలు చొరవ తీసుకోవాలి. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని మహిళలు ఓ కంట కనిపెడుతూ ఉండాలి అన్నారు.

**రూ.3,095 కోట్ల సబ్సిడీ 87 కోట్ల ప్రయాణాలు**

ఈ పథకం ద్వారా గడిచిన యేడాది కాలంలో మహిళలు రికార్డు స్థాయిలో 87 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని సిఎం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సగటున 24లక్షలమంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రోజుకు రూ.8.53 కోట్ల సబ్సిడీ భరిస్తోందని తెలిపారు. యేడాదికాలంలో మొత్తం రూ.3,095కోట్లు ప్రభుత్వం వెచ్చించిందని వివరించారు. ఆర్టీసీలోని మొత్తం 9,978 బస్సులకు గాను, 7,631 బస్సుల్లో ఈ పథకం విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. మొత్తం ఆర్టీసీలోని 76 శాతం బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలు అవుతోందని సిఎం తెలిపారు.

**హర్షం వ్యక్తం చేసిన మహిళలు**

మహిళలతో మాట్లాడుతూ.. వారి కుటుంబ వివరాలు.. ఆర్థిక స్థితిగతులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురిచేసి ఓట్లేయించుకునే వారిని నమ్మొద్దన్న సిఎం చంద్రబాబు హితవు చెప్పారు..ఎన్నికల్లో ప్రలోభాలకు గురి కాకూడదని మహిళలు ప్రచారం చేయాలన్నారు..రాబోయే 10 యేళ్లలో ఏయే లక్ష్యాలను నిర్దేశించుకున్నారంటూ సిఎం ప్రశ్నలు....కోటి రూపాయల పెట్టుబడితో తన డ్వాక్రా సంఘం నుంచి వ్యాపారం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపిన కడప జిల్లా ముస్లిం మహిళ. .ఏఐ రంగంలో నైపుణ్యం సాధించడం ద్వారా తాను ఎంచుకున్న సాఫ్ట్ వేర్ రంగంలో టాప్ పొజిషనులోకి వెళ్లాలని వివరించిన విశాఖకు చెందిన ఓ ఉద్యోగిని...స్త్రీ శక్తి ద్వారా సుమారు రూ. 3 వేలు ఆదా చేసుకోగలుగుతున్నా మని తెలిపిన యువతి.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో మహిళలే ఎక్కువగా సంపాదిస్తున్నారని... తాము కూడా మరికొందరికి ఉపాధి చూపగలుగుతున్నా మన్న పలువురు మహిళలు.. అమరావతి నిర్మాణాలను చూడాలని ఉందని కోరిన మహిళలు.. రాజధానిలో మహిళల పర్యటనకు ఏర్పాటు చేయాలని అధికారులకు సిఎం ఆదేశించారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఎపి పర్యటన ఖరారు

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపిప జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఎపి పర్యటన ఖరారు. ఆగస్టు 17 నుంచి 21 వరకు 5 రోజుల పాటు ఎపిలో పర్యటించనున్న నితిన్ నబీన్ ఆగస్టు 17 సాయంత్రం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. విశాఖలో నితిన్ నబీన్‌కు బిజెపి నేతలు, కార్యకర్తల ఘన స్వాగతంపలుకుతారు. ఆగస్టు 18 ఉదయం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకుంటారు. అనంతరం విశాఖలో జిల్లా అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర పదాధికారులతో సమావేశం అవుతారు.

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని..

>> గుర్తొచ్చాయి. ఇండిపెండెన్స్ డే వస్తుంది అనగానే స్కూల్‌లో హడావుడి ఉండేది. ఫ్రెండ్స్ అంతా కలిసి క్లాస్ రూమ్స్, స్కూల్‌ని డెకరేట్ చేసేవాళ్లం. స్కూల్‌లో పెట్టే కాంపిటీషన్స్ కోసం స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర గురించి స్టడీ చేసేవాళ్లం. ఫైనల్‌గా ఎవరైనా గెస్ట్ వచ్చి జెండా ఎగరేసినప్పుడు గూస్ బంప్స్ వచ్చేవి. జనగణమనఅంటూ జాతీయగీతం పాడుతూ.. జాతీయజెండా ఎగరడంచూసినప్పుడు చాలా గర్వంగా ఉంటుంది. మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపైనే కాదు.. ఈ రోజు ప్రతి భారతీయుడి గుండెల్లో జాతీయ జెండా ఎగురుతుంది అన్నారు.

**యువతలో నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం..**

ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత నాకు ఇస్తే.. దేశ తలరాతను మారుస్తానని స్వామి వివేకానంద అన్నారు. ఇప్పుడు నేను అదే ఫాలో అవుతున్నా. నాలుగేళ్ల ఇంజనీరింగ్ చేస్తే ఉద్యోగం రాదు. నాలుగు నెలలు అమీర్ పేటలో కోచింగ్ తీసుకుంటే ఉద్యోగం వస్తుంది. అదే స్కిల్ గ్యాప్. అందుకే నేను పరిశ్రమలు కాలేజీలను అనుసంధానిస్తున్నాం. పరిశ్రమలు మన ఐటిఐలను అడాప్ట్ చేసుకుని వాళ్లకు కావాల్సిన నైపుణ్యాలను నేర్పిస్తారు. ఉద్యోగాలు వెంటనే వస్తాయి. అలానే ఉన్నత విద్యను కూడా ప్రక్షాళన చేస్తున్నాం. కరిక్యులమ్ మార్చాం. ఇన్నేళ్లుగా లేని ప్రొఫెసర్ రిక్రూట్ మెంట్ చేస్తున్నామని తెలిపారు.




శనివారం విజయవాడలో స్వాతంత్ర్య ఏడుకల్లో భాగంగా జెండా ఎగురవేస్తున్న మంత్రి లోకేష్

**అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం..**

ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం. పెన్షన్, తల్లికి వందనం, దీపం పథకం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, చేనేతలకు ఉచిత విద్యుత్, మత్స్యకార భరోసా అందిస్తున్నాం. అన్నా క్యాంటీన్లు ఏర్పాటుచేశాం. మెగా డీఎస్సీ ద్వారా 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. 6వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశాం. పదివేల పోస్టులతో జాబ్ కేలండర్ విడుదల చేశాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ప్రతి వంద రూపాయల పెట్టుబడుల్లో ఎపికి రూ.25 వస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనేది నా ఆశయం అన్నారు.

## వారం - వర్జ్యం

16-08-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, శుక్లపక్షం, ఆశ్లేషకార్తె
చవితి సా.4.58 న.హస్త రా.3.52
వ.మ.12.00-మ.1.37
దు.సా.4.46-సా.5.37
రాహు సా.4.30-సా.6.00
శుభ లేదు.

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం :** ఇంటిలో తల్లి ఆరోగ్యం కొంత కలవర పెడుతుంది. గృహనిర్మాణ యత్నాలు ఫలించవు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**మిథునం :** శాస్త్ర, సాంకేతిక విషయాల యందు ఆసక్తి చూపుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కర్కాటకం :** పట్టుదలతో ముందుకు సాగి పనులు పూర్తి చేస్తారు. చర్చాగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. విందు వినోదాలు.

**సింహం :** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారు అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. మిత్రుల కలయిక.

**కన్య :** ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**తుల :** దూర ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఇంటా బయటా అనుకూలం.

**వృశ్చికం :** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకుంటారు. వస్తు కొనుగోలు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**ధనుస్సు :** సన్నిహితుల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. వస్త్ర లాభం.

**మకరం :** భూ సంబంధిత వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం :** సోదరుల నుండి స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు. మిత్రుల కలయిక.

**మీనం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల మెలకువ అవసరం.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# డి.సిఎం పవన్‌కు అస్వస్థత

## ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన వైనం

### ఫిజియో థెరపీ కోసం కేరళకు వెళ్లే అవకాశం

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర జ్వరం కారణంగా ఈ సాయంత్రం లోక్ భవన్‌లో నిర్వహించే ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది. ఈ విషయాన్ని లోక్ భవన్ అధికారులకుకూడా సమాచారం అందించారు. కాకినాడలో 80వ స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న అనంతరం పవన్ రాజమహేంద్రవరంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఆ సమయంలో జ్వరం తీవ్రం కావడంతో కార్యక్రమాన్ని మధ్యలోనే త్వరగా ముగించారు. అక్కడ వైద్యులు ఉపముఖ్యమంత్రిని పరీక్షించారు. కొంత ఉపశమనం కలిగిన అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. ఇటీవల పవన్ కుడి భుజానికి శస్త్ర చికిత్స జరిగిన సంగతి విదితమే. శస్త్ర చికిత్స అనంతరం ఫిజియో థెరపీ గురించీ వైద్యులను కలవనున్నారు. కాకినాడలో జరిగిన కార్యక్రమాల్లో పవన్ పాల్గొన్నప్పుడు కొంత అసౌకర్యంగా కనిపించారు. జాతీయ పతాకానికి సెల్యూట్ చేసిన తర్వాత అలాగే వాహనంలో అభివాదం చేసిన తర్వాత కూడా భుజాన్ని చేతితో నొక్కుకున్నారు. ఆయనకు జ్వరంకూడా ఉన్నట్లు కార్యాలయవర్గాలు వెల్లడించాయి. పవన్ ఫిజిథెరపిలో భాగంగా వచ్చేవారంలో కేరళవెళ్లే అవకాశాలున్నాయి.ఇటీవలే ఆయన భుజానికి శస్త్రచికిత్స అనంతరం వేసిన కట్టుతీసారు.ఆ తరువాత కొన్ని ఇబ్బందులు పడుతున్నారు.దాంతో ఆయన కేరళకు వెళ్లే అవకాశం ఉంది.

# అత్యంత ఎత్తయిన ఇయు పర్వతం అధిరోహించిన ఏలూరు ఎస్ఐ



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎపికి చెందిన ఓ పోలీస్ అధికారి వినూత్న రీతిలో జరుపుకున్నారు. రాష్ట్రంలోని ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు యూరప్‌లోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించి, అక్కడ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రష్యాలో ఉన్న 5,642 మీటర్ల ఎత్తైన ఈ శిఖరంపైకి ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం) ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 100 మీటర్ల పొడవైన భారీ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించి తన దేశభక్తిని చాటుకున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన తోటి పోలీసు సిబ్బందికి తన ఈ ఘనతను అంకితం ఇస్తున్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. పర్వతారోహణపై ఆసక్తి ఉన్న ఆయన, ఈ యాత్ర కోసం కఠినమైన శారీరక, మానసిక శిక్షణ పొందారు. గతంలో కూడా ఆయనకు పలు శిఖరాలను అధిరోహించిన అనుభవం ఉంది. మౌంట్ ఎల్బ్రస్‌ను విజయవంతంగా అధిరోహించిన ఆయన, తన తదుపరి లక్ష్యం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడమేనని ప్రకటించారు.

# వికసిత్ భారత్‌కు 'సప్తధార'

>> నని ప్రధాని మోడీ తెలిపారు. సంకల్పం, కలలు ఉన్నతంగా ఉంటే సామర్థం పెరుగుతుందని చెప్పారు. ఇవాళ ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తోందన్నారు. శౌచాలయాలు 4 రెట్ల వేగంతో నిర్మించామని, పేదలకు ఇళ్లు 3 రెట్ల వేగంతో నిర్మించామని తెలిపారు. దేశవ్యాప్తంగా మెట్రోరైళ్ల సదుపాయాలు పెరిగాయని, ఆత్మనిర్భర భారత్ సాధనే మన లక్ష్యమని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఆత్మ విశ్వాసం పెంచుకోవడంతోపాటు స్వయం సమృద్ధి సాధించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. వోకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకెళ్తున్నామని అన్నారు. పలు ప్రాంతాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి విపత్తుల వల్ల ప్రభావితమైన కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తుందని అన్నారు.

**డిజిటల్ యుగంలో పెరిగిన చిప్ ప్రాముఖ్యం....**

డిజిటల్ ప్రపంచంలో ఎలక్ట్రానిక్ వస్తువుల్లో చిప్ ప్రాముఖ్యత పెరిగిందని వివరించారు. సెమీకండక్టర్ల రంగంలో స్వావలంబన దిశగా కీలక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మూడు ప్రధాన సెమీకండక్టర్ ప్లాంట్లు కార్యకలాపాలు చేపట్టాయని గుర్తు చేశారు. ఏడెనిమిదేళ్లలో దాదాపు 8 సెమీకండక్టర్ ప్లాంట్లు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రధాని మోడీ తెలిపారు. 200 గిగావాట్ల అణు ఇంధనం ఉత్పత్తి మన లక్ష్యమన్నారు. ఐదు అణు రియాక్టర్ల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోని 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్తుమ్నని చెప్పారు. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ లైన్ ద్వారా వంట గ్యాస్ అందిస్తున్నామని వివరించారు. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం అని నొక్కి చెప్పారు. దేశాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరంకాదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. 12 యేళ్లలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు. రైల్వే కోచ్, మొబైల్ ఫోన్ల తయారీ పెరిగిందని వివరించారు. డిజిటల్ లావాదేవీలు 100 రెట్లు పెరిగాయని గుర్తు చేశారు. రైల్వే విద్యుదీకరణను 30 నుంచి వందశాతానికి పెంచామన్నారు. తొలి హైడ్రోజన్ రైలును కూడా ప్రారంభించామని వివరించారు. అనేక చట్టాలను మార్చామన్నారు.

**కరోనాతర్వాత యుద్ధాలు ముంచేసాయి..**

కరోనా మహమ్మారి ప్రపంచాన్నే ముంచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా నుంచి బయటపడగానే యుద్ధాలు ముంచేశాయని పేర్కొన్నారు. ముందు ఉక్రెయిన్ యుద్ధం ఇప్పుడు ఇరాన్ యుద్ధం అని వివరించారు. యుద్ధాలు వస్తే ఇంధనం, ఎరువులు దొరకవని కొందరు భయపెట్టారని ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు లోటు రానివ్వలేదని చెప్పారు. సంక్షోభం వస్తుందని ముందే ఊహించి ముందస్తు ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. యూరియా, డిఎపి ధరలు పెరిగినా ఇక్కడ సబ్సిడీకి ఇస్తున్నామని పేర్కొన్నారు. భారత్‌లో స్థిరమైన ప్రభుత్వం ఉందని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. 2014 తర్వాత 40 దేశాలతో ట్రేడ్ అగ్రిమెంట్‌లు చేశామని గుర్తు చేశారు. మన టెక్స్‌టైల్, ఫార్మా, మత్స్య సంపద మనల్ని రక్షిస్తోందని చెప్పారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నారు. భారత్ నుంచి రక్షణ రంగ ఎగుమతులు పెరగాలని ఆకాంక్షించారు. గత 12 యేళ్లలో రక్షణ రంగ ఉత్పత్తి 4 రెట్లు పెరిగిందన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తి 5 రెట్లు పెరిగిందని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ తయారీ 7 రెట్లు, మొబైల్ ఫోన్ల ఉత్పత్తి 33 రెట్లు పెరిగిందని వివరించారు. భారత్ 6జీ టెక్నాలజీని ప్రపంచమంతా తీసుకెళ్లాలని తెలిపారు. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో భారత్ నుంచి 50 సంస్థలు ఉండాలని ప్రధాని మోడీ ఆకాంక్షించారు.

**నక్సలిజాన్ని అంతంచేసాం...**

దేశంలో నక్సలిజాన్ని అంతమొందించామన్నారు. నక్సలిజం, మావోయిజం ఎంతోమంది యువకులను బలి తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో ఎంతమంది సైనికులు చనిపోయారో నక్సలిజంతో అంతమంది పోలీసులు చనిపోయారని పేర్కొన్నారు. నక్సలిజం భావజాలం ఉన్నవారిని కట్టడి చేయాల్సి ఉందన్నారు. కానీ దేశంలో చాలామంది మావోవాదులు ఉన్నారని చెప్పారు. వారి మనసుల్లో మావోయిజం, నక్సలిజం ఇంకా ఉందని తెలిపారు. అలాంటి వారిని కనిపెట్టి నిర్మూలించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

మహిళా రిజర్వేషన్ల అమలుకు అన్ని పార్టీలు కలిసి రావాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ల కోటా అందాల్సి ఉందన్నారు. మహిళా బిల్లుకు సహకరించి ఆ ఘనత మీరే తీసుకోవాలని ప్రతిపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో జనగణన ఎంతో కీలకమని పేర్కొన్నారు. పథకాల రూపకల్పనకు జనగణన సమాచారం కీలకమని అభివర్ణించారు. జనగణనకు యువత సహకరించాల్సి ఉందన్నారు. జనగణన నమోదులో తప్పులు లేకుండా చూడాలని అందుకోసం యువతకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ అందిస్తామని ప్రధాని మోడీ వివరించారు.

16-8Pg3exHMNWJQE_16-8Pg3exHMNWJQE.qxd 16/Aug/26 12:23 AM Page 1





శనివారం జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు

# దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే

## శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శాసనమండలి ఛైర్మన్ క్రొయ్యే మోషేన్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఎస్పీఎఫ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. భారతదేశ భవిష్యత్తు యువత శక్తి, ప్రతిభ, నైపుణ్యాలపై ఆధారపడి ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరించిన పద్మలత

**విజయవాడ.ఆగస్టు 15.ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ఎస్సీ పీసీఆర్ సభ్యురాలు కేజీ పద్మలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ వేడుకలలో ఏపీఎస్సీ పీసీఆర్ సభ్యులు చల్లా మధుసూదన రావు, కమిషన్ సిబ్బంది మల్లీశ్వరి, పెద్దిరెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణకు మరిన్ని విద్యుత్ బస్సులు

## దాతల భాగస్వామ్యంతో పలు ప్రాజెక్టులు

## విజయవంతం: టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలక్షేత్రంలో పెరుగుతున్న వాహన కాలుష్యాన్ని నియంత్రించేందుకు విద్యుత్ బస్సులను పెద్దఎత్తున ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. దేశవిదేశాల నుండి ఇష్టదైవమ్ శ్రీవారి దర్శనార్థం ప్రస్తుతం తిరుమలకు 10 వేల నుండి 14 వేల వరకు వాహనాలు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ అత్యంత అవసరమన్నారు. దాతల సహకారంతో మరో 37 విద్యుత్ బస్సులను భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. రానున్న బ్రహ్మోత్సవాలకు సుమారు 25 విద్యుత్ బస్సులు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. గత ఐదు నెలల్లో లగేజ్ కౌంటర్ల ద్వారా సుమారు 2.6 కోట్ల బ్యాగులను సమర్థవంతంగా డిపాజిట్ డెలివరీ చేసినట్లు అదనపు



ఇఒ తెలిపారు. టిటిడి సాధిస్తున్న విజయాలు ఏ ఒక్క వ్యక్తివి కాదని, ప్రతి విభాగం, ప్రతి ఉద్యోగి, ప్రతి భాగస్వామి సమష్టి కృషి ఫలితమని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్పష్టం చేశారు. వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి మరిన్ని వినూత్న సంస్కరణలు, అద్భుతమైన ఫలితాలతో టిటిడిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో టిటిడిఅధికారులు, ఉద్యోగులు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అభివాదం చేస్తున్న
రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకరు రఘురామ

# ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యం

## రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అంత కుముందు ఎస్పీఎఫ్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన స్పీకర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు వందేమాతరం గీతాలాపనతో కార్యక్ర మాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని స్పీకర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు విశిష్ట సేవలందించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, తొలి స్వాతంత్ర్య సమరయోధుల్లో ప్రముఖుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు, గన్నవరం శాసన సభ్యులు.ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు, శాసన సభ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'స్వర్ణ శ్రీకాకుళం' అందరి ధ్యేయం కావాలి

## సంక్షేమానికి స్వర్ణయుగం.. శ్రీకాకుళం అభివృద్ధికి మహా ప్రణాళిక

## రైతు సంక్షేమం.. సాగునీటికి పెద్దపీట..

## మౌలిక వసతులకు భారీగా నిధులు: మంత్రి అచ్చెన్నాయుడు



శనివారం స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** సుపరిపాలనతో రాష్ట్రంలో సంక్షేమానికి స్వర్ణయుగాన్ని తీసుకురావడంతో పాటు శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతు సంక్షేమం, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 2047 నాటికి స్వర్ణ ఆంధ్ర-స్వర్ణ శ్రీకాకుళం లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి అచ్చెన్నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధులు కన్న కలల భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.1.49 లక్షల కోట్లను సంక్షేమ కార్యక్రమాలకు వెచ్చించామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛను మొత్తాన్ని రూ.4 వేలకు పెంచి జిల్లాలో 3,04,352 మంది పింఛనుదారులకు ప్రతి నెలా రూ.129.99 కోట్లు అందిస్తున్నామని మంత్రి వివరించారు. తల్లికి వందనం పథకం ద్వారా జిల్లాలో 2,54,456 మంది పిల్లలకు రూ.15 వేల చొప్పున రూ.381.684 కోట్లు వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. బడిబయట ఉన్న 8,654 మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించామని వివరించారు. ఖరీఫ్ 2026లో ఇప్పటివరకు 1,35,059 హెక్టార్లలో పంటలు సాగయ్యాయని వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద 2026లో తొలి విడతగా 2,79,100 మంది రైతులకు రూ.183.61 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. నారాయణపురం, మడ్డువలస జలాశయాల ద్వారా 44,160 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని చెప్పారు. వంశధార ఎడమ ప్రధాన కాలువ ద్వారా 1,48,230 ఎకరాలకు, కుడి ప్రధాన కాలువ ద్వారా 63,134 ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నేరడి బ్యారేజీ నిర్మాణానికి రూ.641.10 కోట్లతో పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేశామని చెప్పారు.పంచాయతీరాజ్ శాఖ ద్వారా రెండు సంవత్సరాల్లో రూ.240 కోట్లతో 551 కిలోమీటర్ల పొడవున 3,300 సీసీ రహదారులు పూర్తి చేశామని మంత్రి తెలిపారు. మరో రూ.107 కోట్లతో 104 కిలోమీటర్ల మేర 39 బీటీ రహదారులు పూర్తయ్యాయని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చే మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

మత్స్యకార సేవలో పథకం కింద 2026-27లో వేట నిషేధ భృతిగా 16,738 మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున రూ.32.38 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని వివరించారు. 2047 నాటికి శ్రీకాకుళం జిల్లాను పేదరిక రహితంగా, స్వయం సమృద్ధిగా, సాంకేతికత ఆధారితంగా, పెట్టుబడులకు అనుకూలంగా, ఉపాధి అవకాశాలతో కళకళలాడే జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓం పాండియా, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణే మా సంకల్పం

## శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తాం: టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ నలుమూలల నుండి తిరుమలకు విచ్చేసే శ్రీవారి భక్తుల సేవే టిటిడి ప్రధాన ధ్యేయమని, సనాతన ధర్మ పరిరక్షణే తమ సంకల్పమని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ఉద్ఘాటించారు. శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తూ, విద్య, వైద్యం, ధార్మిక సేవలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఉదయం టిటిడి పరిపాలనా భవనంలోని పరేడ్ మైదానంలో టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, ఇఒ ముద్దాడ రవిచంద్ర,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు డాక్టర్ ఎ.శరత్, ప్రభల గోపీనాథ్‌తో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు ఛైర్మన్ ఉద్యోగులనుద్దేశించి వేంకటేశ్వరస్వామి దివ్య కైంకర్యాల్లో సేవలందిస్తున్న అర్చక స్వాములు, భక్తుల సేవలో తరిస్తున్న ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, భద్రతా సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, శ్రీవారి సేవకులు, మీడియా , దేశ విదేశాల నుండితిరుమలకు విచ్చేస్తున్న భక్తకోటికి భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ప్రతి భక్తుడు శ్రీవారి దివ్యదర్శనానంతరం దివ్యానుభూతితో తిరిగి వెళ్లేలా సేవలను మరింత మెరుగుపరచడమే లక్ష ్యంగా టిటిడి బోర్డు, యంత్రాంగం పనిచేస్తోం దన్నారు. ఈ ఏడాది అధికమాసం కారణంగా సెప్టెంబరు 15 నుండి 23వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అదేవిధంగా అక్టోబరు 12 నుండి 20వ తేదీ వరకు నవరాత్రి బ్ర హ్మోత్సవాలకు విచ్చేసే ప్రతి భక్తుడు శ్రీవారి దివ్యదర్శనం, వాహనసేవలను భక్తిశ్రద్ధలతో వీక్షి ంచేలా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. లక్షలాది మంది భక్తులకు పరిశుభ్రమైన, నాణ్యమైన అన్నప్రసాదం అందించేందుకు దాతల సహకారంతో 120 కోట్లతో మరొక వంటశాలను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దాతల సహకారంతో 145 కోట్లతో అభివృద్ధి చేసిన తిరుమల ఎస్వీ మ్యూజియంలో శ్రీవారి సేవలు, ఉత్సవాలు, అరుదైన ఆభరణాల వైభవాన్ని 3డీ, 7డీ రూపంలో భక్తులకు త్వరలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు నాయుడు తెలిపారు. కోదండరామస్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక వైభవానికి తగినట్లుగా తీర్చిదిద్దేందుకు కడపజిల్లా ఒంటిమిట్టలో విశ్రాంతి గృహాలు, యాత్రికుల సౌకర్యాలు, విద్యుత్ అలంకరణలు, భూసేకరణ తదితర అభివృద్ధి పనులను వేగంగా చేపట్టి, ఒంటిమిట్టను మరింత ప్రముఖ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తమిళనాడులోని కోయంబత్తూరులో 19.62 ఎకరాలు, అస్సాంలోని గౌహతిలో 10.32 ఎకరాలు, తెలంగాణలోని ఖమ్మంలో 20 ఎకరాలు, కర్ణాటకలోని బెల్గాంలో 6.43 ఎకరాలు, ముంబైలోని బాంద్రా ప్రాంతంలో అదనంగా మరో 10 సెంట్లు, అదేవిధంగా బీహార్ రాష్ట్రంలో కూడా భూమిని సేకరించి శ్రీవారి ఆలయాల నిర్మాణ పనులను ముందుకు తీసుకెళుతున్నామన్నారు. గత రెండేళ్లుగా టిటిడిలోని వివిధ ట్రస్టులకు సుమారు 1,500 కోట్లకు పైగా విరాళాలు అందించిన ప్రతి దాతకు టిటిడి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. 161.40 కోట్లతో టిటిడి విద్యాసంస్థలను ప్రపంచస్థాయి విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ, సదాశివరావు, నరేష్‌కుమార్, అదనపు ఇఒవెంకయ్య చౌదరి, జెఇఒలు డాక్టర్ ఎ.శరత్, పి. గోపీనాథ్, సివిఎస్ఒ మురళీకృష్ణ, అదనపు సివిఎస్ఒ శివకుమార్ రెడ్డి, , సిఇ మనోహరం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిఎఫ్ఒ డి.



తిరుమలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో నప్రసంగిస్తున్న ఛైర్మన్ బి.ఆర్.నాయుడు

# గుంతకల్ రైల్వేడివిజన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం

## పాల్గొన్న డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, ఎడిఆర్ఎం శివ ప్రసాద్

**గుంతకల్ రైల్వే, ఆగస్టు 15 ప్రభాత వార్త:** దక్షి ణ కోస్తా రైల్వే జోన్ గుంతకల్ డివిజన్ 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రైల్వే గ్రౌండ్ నందు నిర్వహించిన వేడుకలలో గుంతకల్ డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా మరియు ఎడిఆర్ఎం శివప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. వారు మాట్లాడుతూ మన దేశభక్తులు, అమరవీరులు మరియు స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించే పవిత్రమైన సందర్భమిది. అదే సమయంలో, ప్రస్తుత సంవత్సరంలో మనకు కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో మన వంతు కృషిని సమీక్షి ంచుకుని, మరింత మెరుగైన పనితీరుకు కట్టుబడి ఉండాల్సిన సందర్భం కూడా ఇదే. దేశభక్తుల పోరాటాన్ని గుర్తుచేసే ఈ జాతీయ పండుగ, మన దేశం పట్ల గర్వంగా మరియు విధేయతతో ఉండేందుకు మనలో స్ఫూర్తిని నింపుతుందన్నారు. గత ఆర్థిక సంవత్సరం 2025-26లో డివిజన్ 15.73 మిలియన్ టన్నుల ఒరిజినేటింగ్ సరుకు లోడింగ్ సాధించింది. ఇది గుంతకల్ డివిజన్ చరిత్రలోనే అత్యధిక సరుకు లోడింగ్ నిర్వహించింది.





డివిజన్ ..2,426 కోట్ల అత్యధిక ఆదాయాన్ని సాధించిందన్నారు. జూలై 2026లో గుంతకల్ డివిజన్ 97.57 పంక్చువాలిటీతో దక్షి ణ కోస్తా రైల్వేలో మొదటి స్థానాన్ని సాధించింది.

జూలై 2026లో 3 సందర్భాల్లోఆగస్టు 2026లో 4 సందర్భాల్లో కోచింగ్ రైళ్లకు 100 పంక్చువాలిటీ సాధించి, భారతీయ రైల్వేల్లో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. బెస్ట్ ఎలక్ట్రిక్ షెడ్ మైంటైనడ్ బై డీజిల్ షెడ్ స్టాఫ్ " విభాగంలో 2వ అత్యుత్తమ పనితీరు కనబరిచిన షెడ్‌గా అవార్డు సాధించిందన్నారు. బెస్ట్ డీజిల్ షెడ్ హోమింగ్ ఎలక్ట్రికల్ లోకస్ "గా రైల్వే బోర్డు షీల్డ్‌ను అందుకుందన్నారు. గుంతకల్ డివిజన్ మీదుగా మొత్తం 15 జతల కొత్త రైళ్లు ప్రవేశపెట్టబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం /రామకృష్ణ, సౌత్ కోస్ట్ రైల్వే ఉమేన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు మమతా గుప్తా, బ్రాంచ్ అధికారులు, సహోద్యోగి అధికారులు, ట్రేడ్





# రెపరెప లాడిన 'తిరంగా జెండా'

## సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం శనివారం ఆలయాలు, మసీదుల వద్ద మువ్వన్నెల జెండా రెప రెప లాడింది. అలాగే పుణ్యక్షేత్రంలో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌సారధ్యంలో సారధ్యంలో మోటార్‌సైకిల్ ర్యాలి కార్యకర్తలతో కలసి నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మసీదుల వద్ద జమియతుల్ ఉలమ నాయకుడు ముఫ్తీనయిం సాహెబ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు పట్టణంలోని 15 మసీదుల వద్ద జాతీయ జెండా రెప రెప లాడింది. వాయులింగేశ్వరుని పరిపాలనా భవనాల వద్ద ఇఒ బికె వెంకటేశులు ముఖ్యఅతిథిగా పాల్గొనగా జాతీయ జెండాను ఎగురవేసి వందన స్వీకారం చేసారు. ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి పూజలతో కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. కాగా శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి సారధ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హజరై పలు శాఖల్లో సేవలందించిన వారికి ప్రసంసా పత్రాలను అందించారు. అలాగే రెండేళ్ళలో శ్రీకాళహస్తి నియోజకవర్గం సాధించిన ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడుకోలా ఆనంద్ కుమార్, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, మార్కెటింగ్ కమిటి చఛైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ కెవి కృష్ణారెడ్డి సారధ్యంలో స్వాతంత్రదినోత్సవ వేడుకలను నిర్వహించారు.


# కృష్ణానదిలో మునిగి ముగ్గురు యువకుల మృతి

**విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త:** కృష్ణానదిలో తాడేపల్లి పరిధిలో ముగ్గురు కృష్ణలంకకు చెందిన యువకులు స్నానానికని వెళ్ళి మృతి చెందిన వైనంపై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణలంక,ద్వారకానగర్,మొదటి లైనుకు చెందిన వీసం గౌతం ఇంటర్ పూర్తై సిఎ చదువుతున్నాడు. అక్కడే నివసిస్తున్న గెడ్డం జాషువా ఇంటర్ పూర్తి చేసి స్క్రాప్ కొట్లోకి పనిలోకి వెళ్తున్నాడు. వీరిద్దరూ బావా బామ్మర్దులు. ఒకే ఇంటిలో నివసిస్తుంటారు. పీగుళ్ళ తేజేష్ కూడ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఇతని తండ్రి ప్రైవేటు డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. వీరందరూ ద్వారకానగర్ లోనే నివసిస్తున్నారు. వీరు ముగ్గురుతో పాటు మరో ముగ్గురు శనివారం సాయంత్రం సుమారు 4 గంటలకు పార్కుకు వెళ్తున్నామని ఇంటిలో చెప్పి కృష్ణానదికి వెళ్ళారు. కృష్ణలంక మార్వాడీ గుడి వద్ద నుండి నడుచుకుంటూ వెళ్ళి విజయవాడ వైపు నీళ్ళు లేకపోవడంతో తాడేపల్లి పాయవైపుకు వెళ్ళినట్లు సమాచారం. గౌతం, తేజేష్, కృష్ణ, ప్రేమ్, జాషువా, తేజలు కలిసి వెళ్ళారు. కృష్ణానది పాయ లోకి నలుగురు దిగారు. మరో ఇద్దరు మాత్రం బయటే వేచి ఉన్నారు. వీరిలో తేజ నదిలో నుండి బయటకు వచ్చేశాడు. ముగ్గురు మాత్రం నదిలో మునిగిపోయారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రూ.1,226కోట్లతో తిరుపతి వన్ ప్రాజెక్టు

## స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మంత్రి ఆనం

**తిరుపతి,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతిజిల్లాను ఆలయాలు బీచ్, రిసార్ట్ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. తిరుపతికి సమీపంలోని దామినేడు వద్ద 1,226 కోట్ల రూపాయలతో "తిరుపతి వన్ "ప్రాజెక్టుకు 21 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. అలిపిరి, వడమాలపేట మండలం ఎస్వీపురం ప్రాంతాల్లో 440 కోట్లతో ఫైవ్‌స్టార్ లగ్జరీ రిసార్ట్ ఏర్పాటుకు 33 ఎకరాల భూమిని కేటాయించామని చెప్పారు. ఏఐ ఆధారిత సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తిరుపతిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లాలో చంద్రగిరి నియోజకవర్గం రాయలచెరువు వద్ద వాటర్ ఏరోడ్రోమ్, సీప్లేన్ సేవలకు చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. 80వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శనివారం ఉద యం తిరుపతి జిల్లా కేంద్రంలోని ఎంఆర్‌పల్లి ఏఆర్ పోలీస్‌మైదానంలో జరిగిన జాతీయజెండా వేడుకల్లో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. తిరుపతి జిల్లాలోని 36 మండలాల్లో 1,023 ఆలయాలు ఉండగా, క్యూ లైన్ నిర్వహణ, ఆర్‌టిజిఎస్, వాట్సాప్, "మనమిత్ర యాప్ ద్వారా పారదర్శక సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడి ఆలయాల విషయంలో రాష్ట్రంలోని 111 ఆలయాల్లో అన్నప్రసాదం, 65 ఆలయాల్లో నిత్యాన్నదానం నిర్వహిస్తూ ప్రతిరోజూ సుమారు 50 వేల మంది భక్తులకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఏడాదికి సుమారు 158 కోట్లను ఖర్చు చేస్తున్నామన్నారు. 5 వేల భజన మందిరాల నిర్మాణానికి 750 కోట్లు, 1,670 మందిరాలకు 570 కోట్లు రూపాయలు మంజూరు చేశామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు శాఖలో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ఉత్కృష్ట, అతి ఉత్కృష్ట సేవా పతకాలను, జిల్లా అధికారులకు అవార్డులను మంత్రి రామనారాయణరెడ్డి అందజేశారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన 165 మంది సిబ్బందికి అవార్డులు ప్రదానం చేశారు. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల్లో




ప్రతిభ కనబరిచిన విజేతలకు, డాగ్ షో బృందానికి కూడా అవార్డులను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అందజేశారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్,జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సంయుక్త కలెక్టర్ ఆర్. గోవిందరావు, చంద్రగిరి ఎం ఎల్ ఏ పులివర్తి నాని, తుడా ఛైర్మన్ సి. దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, మాజీ మంత్రి పరసా రత్నం, డిఆర్ఒ నరసింహులు,తిరుపతి కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ శారదాదేవి, తిరుపతి ఆర్డిఒ రామ్మోహన్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి ఆనంకి అస్వస్థత

## వైద్యచికిత్సతో కోలుకున్న మంత్రి

**తిరుపతి,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం జరిగిన 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్నరాష్ట్రమంత్రి ఆనంరామనారాయణరెడ్డి ఉన్నఫళంగా అస్వస్థతకు గురయ్యారు. ఆయన ప్రసంగిస్తూ క్రిందకు తుళ్ళి పడబోయాడు. వెనుకనే ఉన్న భద్రతసిబ్బంది, జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఆయన్ను పట్టుకుని కూర్చొబెట్టారు. వెంటనే అత్యవసరంగా ఉన్న వైద్యసిబ్బంది మంత్రికి వైద్యపరీక్షలు నిర్వహించి వైద్యం చేయడంతో కోలుకున్నారు. వెంటనే ప్రాథమిక చికిత్స అందించిన వైద్య బృందం బిపి లెవెల్స్ పడిపోయాయని వెల్లడించారు. కాసేపట్లో కోలుకున్న మంత్రి తిరిగి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన మిగిలిన ప్రసం గాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్లు చదివి వినిపించారు.

# నేడు విజయవాడలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

## రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతిని ఆదివారం కూటమి ప్రభుత్వం ఘనంగా, రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలి పారు. రాష్ట్ర స్థాయి జయంతిని విజయవాడలో నిర్వహిం చనున్నట్లు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ గౌతు లచ్చన్న విశేష కృషి చేసిన మహనీయుడని కొని యాడారు. స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించారన్నారు.

16-8pg4_16-8pg4.qxd 15/Aug/26 11:11 PM Page 1



పశ్చిమాసియాలో అశాంతి దేశంలోని మధ్య, దారిద్ర్యరేఖ దిగువన ఉన్న అందిరిపై ప్రభావం చూపుతోంది. గ్యాస్,పెట్రోల్ ధరలు పెరగడంతో ఉప్పుతోపాటు అన్నినిత్య వసరాల ధరలు పెరిగాయి. ఇరాన్‌పైఅమెరికా దాడి చేయడంతోనే ధరలు పెరుగుతూ ఉన్నాయి.గత సంవత్సరంకంటే 113శాతం అన్నింటి ధరలు పెరిగాయి. ఏం కొనేట్టులేని పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితిలో నిత్యవసరాలు కూడా పంపిణీ చేయాలని డిమాండ్ ప్రజల నుంచి వస్తోంది.తెలంగాణ ప్రభుత్వం నిత్యావసరాలు పంపిణీ చేయాల్సిన ఆవశ్యకత గుర్తించాలి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల15నుండి రాష్ట్రంలోని కోటి 5 లక్షల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తామని ప్రకటించిన నేపథ్యంలోస్మార్ట్ రేషన్ కార్డులతోపాటు 14 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రికి లేఖరాసి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రజల తరుపున డిమాండ్ చేశారు.ప్రస్తుతం కార్డుపై ఒక వ్యక్తికి 6కిలోల బియ్యం మాత్రమే అందుతున్నాయి.పెరిగిన ధరలకు అనుగుణంగా పేదకుటుంబాల ఆదాయాలు పెరగకపోవడంతో, వారు పౌష్టికాహారానికి దూరమవుతున్నారు.తద్వారా రక్తహీనత, పిల్లల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పేదలకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైఉన్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డుదారులకు న్యూట్రీషియన్లతో సంప్రదించి, బియ్యంతో పాటు కందిపప్పు,శనగపప్పు,పెసరపప్పు,మంచినూనె,గోధుమలు/గోధుమ పిండి,కోడిగుడ్లు, మిల్లెట్స్,చక్కెర, చింతపండు,పసుపు, కారం పొడి, ఉప్పు, కొబ్బరినూనె వంటి నిత్యావసర సరుకులైన 14రకాల వస్తువులను రేషన్‌కార్డు ద్వారా పంపిణీ చేయాలి.దారిద్ర్యరేఖకు దిగువనఉన్నవారికికే కాకుండా దిగువ,ఎగువమధ్య తరగతి ప్రజలకు కూడా ఉప్పు, చింతపండు, జీలకర్ర,మెంతులు,కందిపప్పు,తదితర పల్లిలు వంటివి సరఫరా చేయాల్సిన అవసరంఉంది.

# స్మార్ట్‌గా సివిల్ సప్లయ్ ఆధునీకరణ

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

'అదిరిందయ్యా ఉత్తమ్! స్మార్ట్ రేషన్ కార్డులు, స్మార్ట్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్లు, మిషన్ కె 100 ధాన్యం సేకరణ కార్యాచరణ. సిలోస్‌లు, సిఎంఆర్ ధాన్యం అక్రమార్కులపై మెరుపు దాడలు' అన్నట్లు పౌరసరఫరాలశాఖ ఆధునీకరణలతో ఓవైపు ఆహారభద్రతకు పెద్దపీట వేస్తూ మరోవైపు కస్టమ్ మిల్లింగ్ ధాన్యం పక్కదారి పట్టించే రైసుమిల్లర్లపై మెరుపుదాడులు చేస్తూ తెలంగాణ ప్రజల ఆదరాభిమానం చూరగొంటున్నది. తెలంగాణలో ఆహార భద్రతకు శనివారం సంగారెడ్డిలో లాంఛనంగా స్మార్ట్ రూపం ఇచ్చింది.స్వాతంత్ర్యదినోత్సవ కానుకగా రాష్ట్రవ్యాప్తంగా 3.43కోట్ల మంది లబ్ధిదారులకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. స్మార్ట్‌కార్డులపై బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. రేషన్ బియ్యం పంపిణీలో కేంద్రం నిధులు సింహభాగంలో ఉంటాయనీ ఎవని అయ్య జాగీరు రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫోటోలు మాత్రమే వేసుకొన్నారని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ప్రశ్నించారు. మెదక్ ఎంపి రఘునందన్‌రావు తక్షణమే కార్డుల పంపిణీ నిలిపేయాలని అసంతృప్తిని వ్యక్తం చేశారు. స్మార్ట్ కార్డుపై కేవలం ఇద్దరిఫోటోలు మాత్రమే ముద్రించడం ఇంటా బయట విమర్శలు వస్తున్నా రాష్ట్రంలోని 33జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం చేపట్టాలని పౌర సరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనలమేరకు అన్ని జిల్లాలో మొదలైంది.రాష్ట్రంలో ప్రస్తుతం1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43కోట్ల మంది లబ్ధిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారు. వీరిందరికి రానున్న పది రోజుల్లో స్మార్ట్ రేషన్‌కార్డులు అందిస్తారు.కొత్త స్మార్ట్ రేషన్ కార్డులకు నకిలీలను రూపొందించకుండా నివారించేలాతొమ్మిది రకాల ఆధునిక భద్రతా ఫీచర్లతో తయారు చేశారు. బ్యాంకు నోట్లు, పాస్పోర్టులు వంటి అత్యంత భద్రత కలిగిన పత్రాల్లో ఉపయోగించే టెక్నాలజీని వినియోగించారు.పైన ఎడమవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కుడివైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రాలను ముద్రించారు. రేషన్ కార్డు నంబరు, కుటుంబ యజమాని పేరు, చౌకధరల దుకాణం సంఖ్యతో పాటు గ్రామం,మండలం, జిల్లా లబ్ధిదారుని ఇంటి చిరునామా వివరాలున్నాయి. కుటుంబ యజమానిగా మహిళల పేర్లనే ముద్రించారు. సాంకేతికమైన పలు భద్రతా ఫీచర్లు జోడించడంతో ఈ కార్డును స్కాన్ చేయగానే లబ్ధిదారుల వివరాలు నిర్ధారణ అవుతాయి. ఈకార్డు ఉన్న ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి నెలకు ఆరుకిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల




ప్రవేశంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్ధిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత రేషన్ కార్డుల జారీ చేసే విషయంలో ఆనాటి బిఆర్ఎస్ పాలకులు ఉదాసీనంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు అందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకొంది. దీనితో గత ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ పాలకులు పాతవాటికి తోడు 16,32,810 కొత్త ఆహార భద్రత కార్డులను జారీ చేసి ఆ కుటుంబాలకు చెందిన 61,08,544 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కల్పించారు. ప్రస్తుతంరాష్ట్రంలో మొత్తం ఆహార భద్రత కార్డుల సంఖ్య 1,06,28,092 కోట్లకు చేరడమే కాకుండా కాంగ్రెస్ పాలకులు చేసిన కృషి కారణంగా 3.43కోట్ల మందికి కడుపునిండా ఎన్నడులేని తిండితినే అవకాశం కల్పించారు.తెలంగాణలో ఆహార భద్రత కార్యక్రమం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఇందుకు ప్రభుత్వం చేస్తున్న వ్యయమే ప్రబలనిదర్శనం. రేషన్ బియ్యం కోసం ఏటా సుమారు రూ. 14 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు మరో రూ.20 వేలకోట్ల వరకు ప్రభుత్వం వెచ్చిస్తోంది.ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. ఇంత భారీ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా లబ్ధిదారుడి చెంతకు తీసుకెళ్లడానికి బియ్యం రవాణాలో పారదర్శకతకు స్మార్ట్ సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్ అనే పద్ధతిని తీసుకొచ్చారు.మండల్ లెవల్ స్టాక్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం రవాణాలో పూర్తి పారదర్శకత పాటించేందుకు పౌరసరఫరాల సంస్థలో స్మార్ట్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ అనే నూతన విధానం ప్రవేశపెట్టారు.స్మార్ట్ ఎస్‌సిఎం విధానం అమలు చేయడానికి యాప్ ప్రత్యేకంగా రూపొందించారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు స్టేజ్2 కాంట్రాక్టర్ లారీల ద్వారా బియ్యం రవాణా చేసేవారు. ఆ లారీలకు గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం అమర్చారు. ఆ లారీ ఎటువెళుతుంది, ఎక్కడ ఆగింది? ఈ విధానంలో తెలుస్తుంది. కానీ బియ్యం ఎక్కడ, ఎంత దిగుమతి అయ్యిందో తెలియదు. ఎఫ్‌సిఐ, ఎసిడబ్ల్యూసి గోదాముల నుంచి ఎంఎల్ఎస్ పాయింట్లకు బియ్యం రవాణా చేసే స్టేజ్1 విధానంలోనూ అమలు చేస్తే పారదర్శకత పెరుగుతుందని అధికారులు, డీలర్లు భావిస్తున్నారు.నూతన స్మార్ట్ ఎస్‌సి ఎం విధానంలో టెండర్ల సమయంలో అనుమతించిన నంబర్లతో ఉన్న లారీల వివరాలను కాంట్రాక్టర్ ఆన్లైన్లోనమోదు చేస్తారు. ప్రస్తుతం ల్యాప్టాప్, డెస్క్టాప్లో నూతన యాప్ అందుబాటులోకి వచ్చింది. త్వరలో మొబైల్స్ యాప్ అందుబాటులోకి తేనున్నారు. డీలర్, కాంట్రాక్టర్, ఎంఎల్ఎస్ పాయింట్, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారుల మొబైల్స్‌లో ఈ యాప్ అందుబాటులోకి రానుంది. మరోవైపు రైస్‌మిల్లు అక్రమార్కులపై పకడ్బందిగా దాడులు చేస్తూ ధాన్యం స్టాక్ చూపని వారిపై కేసులు నమోదు చేస్తున్నారు.సివిల్ సప్లయ్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఒక వైపు విజిలెన్స్ డిజిపి డిఎస్‌చౌహాన్ రైసుమిల్లర్లను ఏ మాత్రం ఊపిరి తీసుకోకుండా ధాన్యం అప్పగించాలని ఒత్తిడి పెంచుతున్నారు. సివిల్‌సప్లయ్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర జిల్లాలో డిఎస్‌వో,డిఎం సివిల్ సప్లయ్‌కార్పొరేషన్‌లు పోలీసు స్టేషన్‌హౌజ్ ఆఫీసర్లకు కేసులు వీగిపోకుండా ఎఫ్ఐఆర్ కేస్ షీట్ రాసేందుకు తర్ఫీదు ఇచ్చారు. గతంలో కోర్టు తీర్పుల అనుభవాలను తీసుకొని ప్రత్యేకంగా ఒక పుస్తకాన్ని తీసుకొచ్చి ఇక ముందు రైస్‌మిల్లు ఓనర్లకు ఏ తప్పించుకోని అవకాశం ఇవ్వకుండా చర్యలు చేపట్టారు. దీనితో కోర్టుల్లో ముందస్తు బెయిల్ రాకుండా పోయింది. మరో వైపు కొంతమంది మిల్లర్లు ఇతర దేశాలకు పారిపోయే అవకాశం ఉందని తెలిసి వారిపై లుకౌట్ నోటిసులు కూడా జారి చేయడానికి ఉపేక్షించకూడదని కింది స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు పరిస్థితికనుగుణంగా చర్యలు తీసుకొనే స్వేచ్ఛను ఇచ్చారు. దీనితో ప్రతి రోజు సిఎంఆర్ ధాన్యం అక్రమార్గం పట్టించిన మిల్లర్లు బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు తాము ఊచలు లెక్కించాల్సి వస్తుందో అనే భయంతో నెట్టుకొస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కస్టమ్ మిల్లింగ్ ధాన్యంపక్కదారి పట్టించిన రైసు మిల్లులపై మిల్లుల్లో విజిలెన్స్, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు మెరుపుదాడి చేసి తనిఖీలు చేయడం జులై 20నుంచి నిరంతరంగా కొనసాగిస్తూనే ఉంది. విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన తనిఖీల్లో 89రైస్‌మిల్లుల్లోనే3,72,693.23 టన్నుల ధాన్యం మాయం అయినట్లు అధికారులు గుర్తించారని తెలిసింది. ఈ వడ్ల విలువ రూ.927.16 కోట్లు అయితే ఇందులో పదిరోజులుగా రూ. 715 ప్రభుత్వం రాబట్టింది మొత్తానికి ఈ సారి భారీగా రికవరీ చేయగలిగారు. బ్యాంకుల నుంచి వడ్డీకి రుణాలు తీసుకుని రైతులకు డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన వడ్లను మిల్లర్లకు ఇస్తే..మరాడించి బియ్యం ఇవ్వకుండా అమ్మేసుకుంటున్నారు. పక్కదారి పట్టించిన వడ్లలో 2022-23 రబీ, 2025-26 ఖరీఫ్ సీజన్లకు సంబంధించినవే అత్యధికంగా ఉన్నాయి. మరోవైపు అజ్ఞాతంలోకి వెళ్ళిన కొంతమంది రైసుమిల్లర్లపై లుకౌట్ నోటిసులకు సన్నాహాలు చేస్తున్నారు. ఒకే ఒక్కరోజు జులై మూడోవారం భారీ స్థాయిలో రైసుమిల్లులు ధాన్యం పక్కదారి పట్టించిన వరగంల్, మహబూబ్‌నగర్, జగిత్యాల, నల్లగొండ,సూర్యాపేట మెదక్ రైసుమిల్లుపై దాడి చేసి రూ.154 కోట్ల ధాన్యం రైసు మిల్లులు పక్కదారిపట్టించినట్లు గుర్తించి కేసులుపెట్టారు. జులై చివరివారం రెండవ అతి పెద్ద ధాన్యం వ్యత్యాసం ఐదు రైస్ మిల్లుల్లో ఏకంగా రూ.106 కోట్ల అక్రమాల్నిగుర్తించారు. ●

జార్ఖండ్

పరీక్షలే ఇప్పుడు ప్రభుత్వాలకు పరీక్షగా మారుతున్నాయి. ఢిల్లీ జంతర్ మంతర్‌వద్ద రగిలినఆందోళనల జ్వాలలు ఇప్పుడు రాంచీ మీదుగా వివిధ రాష్ట్రాలకువిస్తరిస్తూ అందరిలో ఆందోళన పెంచుతున్నాయి. విద్యార్థులు,ఉద్యోగార్థులు చేయిచేయి కలిపి తమకు న్యాయం కలిగించని ప్రభుత్వాలపై తిరగబడడం రాజకీయ నాయకులలో దడపుట్టిస్తోంది. జంతర్ మంతర్ ఆందోళనల ఫలితంగా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఒక కీలక పరిణామమైతే, జార్ఖండ్‌లో సోరెన్ నాయకత్వంలోని జెఎంఎం ప్రభుత్వం ప్రస్తుతం గడ్డుపరిస్థితిని ఎదుర్కోవడం మరో కీలక పరిణామం. మూడు వారాలుగా విద్యార్థులు, ఉద్యోగార్థులు రాంచిలో సాగిస్తున్న ఆందోళనల జ్వాలలు ఉవ్వెత్తున ఎగసిపడుతూ నేతలకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జెపిఎస్సీ)జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జెపిఎస్‌సి) నిర్వహించిన నియామక పరీక్షల్లోని అవకతవకల ఆరోపణలకు వ్యతిరేకంగా ఆందోళనలు ఉద్రిక్తతలను పెంచుతున్నాయి. జెఎస్ఎస్‌సి కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ (సిజిఎల్) పరీక్షను రద్దు చేయాలని, నియామకాల్లోని అవకతవకలపై సిబిఐదర్యాప్తు జరపాలనీ ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థినేతలు, ప్రభుత్వం మధ్య ఇప్పటికి మూడు దఫాలుగా చర్చలు జరిగినా సమస్యకు పరిష్కారం లభించకపోవడం చూస్తే ప్రభుత్వం ఎంత మొండివైఖరితో ఉన్నదో స్పష్టమవుతుంది. 14వ జెపిఎస్‌సి నియామక పరీక్ష రద్దు చేస్తామనీ, నిర్వహించిన టిడిపిఎల్ సంస్థపై ఇడి విచారణకు ఆదేశిస్తామనీ ప్రభుత్వం హామీ ఇచ్చినా సిబిఐ విచారణ జరిపించే వరకు తాము వెనక్కి తగ్గబోమని ఉద్యమ నాయకులు స్పష్టం చేస్తున్నారు. విద్యార్థుల నిరసనల నేపథ్యంలో జెపిఎస్‌సికి చెందిన ముగ్గురు సభ్యులు డా.అజిత్ భట్టాచార్య, డా. అనిమా హన్స్ దా, డా.జమీల్ అహ్మద్ ఇప్పటికే రాజీనామాచేశారు. సిజిఎల్ పరీక్షను సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకే నిర్వహించామనీ, అది న్యాయ పరిధిలో ఉన్నందున రద్దు కుదరదనీ మంత్రి సుదివ్య కుమార్ సోను ప్రకటించిన తర్వాత ఆందోళనలు మరింత ఉధృతమయ్యాయి. సిజిఎల్ పరీక్ష

# 'పరీక్షా' కాలం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఫలితాలు కూడా వచ్చేశాయి. రెండు వేల మంది పైగా అభ్యర్థులు ఉద్యోగాల్లో చేరడంకూడా పూర్తయింది. అటువంటప్పుడు పరీక్ష రద్దు కోరడమేమిటని ప్రభుత్వం ప్రశ్నిస్తోంది. పార్లమెంటును నీట్ ఆందోళనలు ఓ కుదుపు కుదిపితేనియామక పరీక్షలు జార్ఖండ్ అసెంబ్లీని తలకిందులు చేస్తున్నాయి. గత సోమవారం విద్యార్థి ఉద్యమం హింసాత్మకంగా మారి రక్తపాతాన్ని సృష్టించడంతో దానిప్రభావం అసెంబ్లీపై ఎక్కువగా పడింది.



విద్యార్థుల ఆందోళన

బుధవారం దాకా కొనసాగవలసిన అసెంబ్లీమంగళవారమే నిరవధికంగా వాయిదా పడింది. విద్యార్థులపై జరిగిన లాఠీ చార్జిని నిరసిస్తూ విపక్ష ఎమ్మెల్యేలు గళమెత్తడంతో అసెంబ్లీ ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. ఉద్యోగాలను డబ్బుకు అమ్ముకుంటున్నారంటూ పలువురు ఎమ్మెల్యేలు అసెంబ్లీలో కరెన్సీని వెదజల్లడం నిరసనలకు పరాకాష్ట అనాలి. పరీక్షల సంస్కరణలకు సంబంధించి 855 సలహాలు వచ్చాయనీ, జవాబుదారీవ్యవస్థను మెరుగుపరుస్తామనీ సిఎం సోరెన్ అసెంబ్లీలో ప్రకటించినా ఎమ్మెల్యేలు వెనక్కితగ్గకపోవడంతో స్పీకర్ విధిలేక సభను నిరవధికంగా వాయిదా వేయవలసి వచ్చింది. పరీక్షల అవకతవకలపైనిరాహారదీక్ష చేస్తున్న ఆరుగురిలోరాహుల్ క్రాంతి ఆసుపత్రి ఐసియు నుంచే దీక్ష కొనసాగించడం ఉద్రిక్తతను మరింత పెంచుతోంది. జంతర్ మంతర్ ఆందోళనల్లో సోనమ్ వాంగ్చుక్ లా రాంచీ ఆందోళనల్లో దీపేంద్ర నాథ్ మహతో నిరవధిక నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. జార్ఖండ్ లోక్ తాంత్రిక్ క్రాంతికార్ మోర్చా (జెఎల్‌కెఎం) నేత అయిన మహతో చేస్తున్న దీక్ష జెఎంఎం ప్రభుత్వ పునాదులను కదుల్చుతున్నట్లే కనిపిస్తోంది. జెపిఎస్ సి మాజీ ఛైర్మన్ ఎల్.ఖియంగ్తేను సిఐడి పోలీసులు గత సోమవారం అరెస్టు చేసిన తర్వాత ప్రభుత్వం ఆందోళనకారులతో మరో దఫాచర్చలు జరిపినా ప్రయోజనం లేకపోవడంతో పరిస్థితి పూర్తిగా అదుపుతప్పినట్లే కనిపిస్తోంది.నిషేధిత సంస్థ టిఎస్సార్ డేటా ప్రాసెసింగ్‌కు పరీక్ష నిర్వహణ కాంట్రాక్టు అప్పగించడాన్ని కూడా విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఖియంగ్తే 2 కోట్ల రూపాయల లంచంతో పాటు 20శాతం కమిషన్ కూడా తీసుకొన్నట్లు ఆరోపణలున్నాయి. అటువంటి వారు మరికొందరుకూడా ఉన్నారు. దానిపై ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం లభించకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది.కేవలం కంటితుడుపు చర్యగా కొందరు ముఖ్యులతో రాజీనామాలు చేయించినట్లుకనిపిస్తోంది.గత సోమవారం రాంచిలో ఆందోళనకారులు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి చివరికి హింసాత్మకం అయింది. ఒక దశలో పోలీసులు లాఠీ చార్జిని కూడా జరిపి, బాష్పవాయువును ప్రయోగించారు. కొన్ని డజన్ల మంది తీవ్రంగా గాయపడ్డారు కూడా. ఈఘటన దేశవ్యాప్తంగా తీవ్రసంచలనం కలిగించింది. ఇషాంత్ సింగ్ యుద్ధంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే శనివారం స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆందోళనకారులు భారీగా నిర్వహించిన 'తిరంగా యాత్ర' నిరసన ర్యాలీ కూడా దేశంలో అందరి దృష్టినీ ఆకర్షించింది. ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్న సిబిఐ దర్యాప్తునకు ప్రభుత్వం ఇంకా అంగీకరించకపోవడంతో పరిస్థితి పూర్తిగా చేయిదాటుతోంది.ప్రభుత్వం,విద్యార్థులు, ఉద్యోగార్థులు ఈ ఆందోళనలకు ఒక సరైన ముగింపుఇవ్వకపోతే ప్రజలు తీవ్రసమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది. ఆందోళనకారులు సమస్యను మరింత సాగదీయకుండా ఒక సామరస్య పరిష్కారానికి ప్రయత్నించాలి.పరీక్షల్లో అవకతవకలకు ఆస్కారం లేకుండా ఒక పటిష్టమైన, పారదర్శకమైన అధికారయంత్రాగాన్ని ప్రభుత్వం రూపొందించవలసి ఉంది. లేకుంటే ప్రభుత్వానికి నిత్యం పరీక్షే ఎదురవుతూంటుంది. ●

ఫ్రాన్స్

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సర్కారుకు రాజకీయ సంక్షోభంతోపాటు ప్రధాని కార్యాలయం ఉద్యోగుల ఆత్మహత్య ఘటనలు సతమతం చేస్తున్నాయి. రెండేళ్లలోనే నలుగురు ప్రధానులు మారిన మాక్రాన్ సర్కారులో ఉన్నత ఉద్యోగులు, కొత్త కేబినెట్ రాక వంటివాటితో ఉద్యోగులపై మానసిక ఒత్తిడి పెరిగిందన్న భావన ఎక్కువైంది. మరీ ముఖ్యంగా ప్రధానమంత్రి సెబాస్టియన్ లెకోర్ను కార్యాలయానికి అనుబంధంగా పనిచేసే వివిధ ప్రభుత్వ విభాగాల్లో వరుసగా ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఉద్యోగులపై మానసిక వేధింపుల ఆరోపణలపై ఫ్రెంచ్ ప్రాసిక్యూటర్లు క్రిమినల్ దర్యాప్తు ప్రారంభించారు. ఈవ్యవహారంలో పారిస్ ప్రాసిక్యూటర్ కార్యాలయం ప్రాథమిక దర్యాప్తును చేపట్టింది.ఇప్పటివరకు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మహత్య చేసుకోగా, మరో ఇద్దరు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు అధికారులు గుర్తించారు. మరో ఉద్యోగి మృతి కూడా అనుమానాస్పద పరిస్థితుల్లో జరిగింది. రాజకీయ దుమారాన్ని అరికట్టేందుకు ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలకు సంబంధించిన ఉద్యోగుల్లో ఎవరూ ప్రస్తుత ప్రధానమంత్రి సెబాస్టియన్ లెకోర్ను వ్యక్తిగత కార్యాలయంలో పనిచేయలేదని, వారెవరూ ప్రధానమంత్రితో నేరుగా పని చేసిన సిబ్బంది కాదని చెపుతున్నా ఆత్మహత్యల పరంపర విస్తృత దర్యాప్తునకు బాటలు వేసింది. దీనికి గత ఏప్రిల్‌లో జరిగిన ఓప్రభుత్వ ఉద్యోగి లారా అనే సీనియర్ ప్రభుత్వ ఉద్యోగిని ఏప్రిల్‌లో రైలు ముందు దూకి ఆత్మహత్యకు యత్నించిన ఘటన మూలం అయింది. ఓవ్యక్తి ఆమెను రక్షించడంతో ప్రాణాలతోబయటపడ్డారు. ఆతర్వాత లారా తన కార్యాలయంలో తనపై మానసిక వేధింపులు, అవమానకర ప్రవర్తన, తన ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితులు సృష్టించారని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. ప్రధాన మంత్రి కార్యాలయ సేవలకు అనుబంధంగా ఉన్న కరస్పాండెన్స్ విభాగంలో పనిచేసిన తనను ఉద్దేశపూర్వకంగా ఒంటరి చేశారని ఆమెఆరోపించారు. ఆమెను సమావేశాలకు పిలవకుండా చేయడం, సంస్థాగత చార్టుల నుంచి ఆమె పేరును తొలగించడం, సహచరుల నుంచి దూరంగా ఉంచడం, అవమానించడం, ఎగతాళి చేయడం వంటి చర్యలకు గురిచేశారని తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి కొన్ని నెలలముందే లారా తన వీలునామా,అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చేసుకున్నట్లు ఫ్రెంచ్ మీడియాలో విస్తృత వచ్చాయి. లారా ఘటన ఒక్కటే కాదని ప్రధాన మంత్రి కార్యాలయ సేవల పరిధిలోనిప్రభుత్వ విభాగాల్లో గత కొంతకా లంగా ఇలాంటి విషాద

# ఆత్మహత్యల 'సెగ'లు!

**గన్ని మోహన్**



సెబాస్టియన్ లెకోర్ను

ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అధికారులు చెబుతున్నారు. గత అక్టోబర్‌లో ఓప్రభుత్వఉద్యోగి కార్యాలయంలోనే ఆత్మహత్యకు ప్రయత్నించారు. మార్చిలో ఓప్రాజెక్ట్ మేనేజర్ ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు. మరో ప్రభుత్వ ఉద్యోగి కార్యాలయ తీవ్ర ఒత్తిడితో రైలు ముందు దూకిమరణించినట్లు ఆరోపణలున్నాయి. లారా ఆత్మహత్యాయత్నం అనంతరం పారిస్‌లోని ప్రభుత్వ కార్యాలయంలో ఓ యువ ఉద్యోగి మృతదేహం కూడా లభించింది. ఈవరుస ఘటనల నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల పని వాతావరణం, మానసిక ఆరోగ్యం, ఉన్నతాధికారుల వ్యవహారశైలిపై ప్రశ్నలుతలెత్తాయి. ప్రభుత్వంలోనే వ్యవస్థాగత స్థాయిలో ఉద్యోగులపై వేధింపులు జరు గుతున్నాయంటూ ఓ సిబ్బంది ప్రతినిధి జూన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగానే ప్రాసిక్యూటర్ కార్యాలయం ప్రాథమిక దర్యాప్తును ప్రారంభించింది.ఉద్యోగులపై వ్యక్తిగతంగా వేధింపులు జరిగాయా? ప్రభుత్వ విభాగాల్లోని విధానాలు, తరచూ జరుగుతున్న మార్పులు, అధికారులశైలి కారణంగా వ్యవస్థాగత ఒత్తిడిఏర్ప డిందా అనే అంశాలను దర్యాప్తులోకి చేర్చారు. ఫ్రాన్స్‌లో గత రెండేళ్లుగా కొనసాగుతున్న రాజకీయ అస్థిరత కూడా ప్రభుత్వ ఉద్యోగులపై పనిఒత్తిడిని పెంచిందని ఉద్యోగ సంఘాలు,సిబ్బంది ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ జాతీయ అసెంబ్లీని రద్దు చేసిన తర్వాత దేశరాజకీయాల్లో అనిశ్చితి పెరిగింది. రెండేళ్లలో ఫ్రాన్స్‌కు నలుగురు వేర్వేరు ప్రధానమంత్రులు రావడంప్రభుత్వ యంత్రాంగంలో తరచూ నాయకత్వ మార్పులకు దారితీసింది. ప్రధానమంత్రి మార్పులతోపాటు ఉన్నత స్థాయి అధికారుల బదిలీలు, మేనేజ్‌మెంట్ పునర్వ్యవస్థీకరణలు, విభాగాలపునర్నిర్మాణం తరచూ జరగడంతో ఉద్యోగుల్లో అయోమయం, అస్థిరత, ఒత్తిడి పెరిగిందని ఫ్రెంచ్ మీడియాతో పలువురు సిబ్బంది తెలిపారు. ప్రాసిక్యూటర్ కార్యాలయం చేపట్టిన క్రిమినల్ దర్యాప్తుతోపాటు ఫ్రెంచ్ ప్రభుత్వంకూడా ఈఘటనలపై అంతర్గత విచారణలకు ఆదేశించింది. వ్యక్తిగతంగా జరిగిన విషాద ఘటనలను పరిశీలించడంతో పాటు ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగుల సంక్షేమం, పని పరిస్థితులపై కూడా సమగ్రసమీక్ష చేపట్టింది. ఉద్యోగుల మానసిక ఆరోగ్యం,కార్యాలయ వాతావరణం, నిర్వహణ విధానాలు, ఉద్యోగులపై ఒత్తిడివంటి అంశాలపై దర్యాప్తు చేసారు.ప్రధాని కార్యాలయంలోని అన్ని విభాగాల్లో పని పరిస్థితులపై ప్రత్యేక నిపుణుల ఆడిట్ నిర్వహణకు ఆదేశించడంతో పీఎంవో సేవల పరిధిలోని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగులపై మానసిక ఒత్తిడి, వేధింపులు ఉన్నాయన్న ఆరోపణలపై ఇప్పుడు క్రిమినల్ దర్యాప్తు ప్రారంభం కావడం ఫ్రాన్స్ ప్రభుత్వ యంత్రాంగంలో ఉద్యోగుల పని పరిస్థితులపై తీవ్రచర్చకు దారితీసింది. వరుస ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాల వెనుక వ్యక్తిగత కారణాలే ఉన్నాయా? లేక కార్యాలయాల్లోని వేధింపులు,పరిపాలనా అస్థిరత, అధికపని ఒత్తిడి కూడా కారణమా?అనే అంశాలపై దర్యాప్తు పూర్తయ్యే వరకు స్పష్టత వచ్చే అవకాశం లేదు. ప్రభుత్వ ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, సురక్షితమైన పనివాతావరణం కల్పించాల్సిన బాధ్యతను ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు ఈ ఘటనలు మరోసారి గుర్తుచేస్తున్నాయి. ●

# కొత్త ఆధ్యాత్మిక చైతన్యమే 'ఇస్కాన్'

**డి.శ్రీనివాస్**

అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్ నెస్...ఈ పేరు నేడు ఒక ఆధ్యాత్మిక విప్లవానికి పర్యాయపదం. కృష్ణ చైతన్యానికి మారు పేరు. హరినామ సంకీర్తన ధ్యేయంగా, శ్రీమద్ భగవద్గీత పునాదిగా, శ్రీమద్ భాగవతం, శ్రీ చైతన్య మహాప్రభు బోధనలు ఆలంబనగా విరాజిల్లుతోంది. హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే.. హరే రామ హరే రామ రామ రామ హరే హరే.. అనే మహమంత్రం భక్తులు నిత్యం వందలు, వేలసార్లు జపిస్తూ ధార్మిక జగత్తులో ఓలలాడుతున్నారు. భౌతిక సుఖాలకు పాకులాడకుండా శాశ్వతమైన గోలోకా బృందావనాన్ని చేరుకోవాలని తపిస్తుంటారు. ఏ.సి. భక్తివేదాంత స్వామి ఈ సంస్థ వ్యవస్థాపక ఆచార్యులు. తదనంతరం వీరే శ్రీల ప్రభుపాదులుగా వ్యవహారింపబడినారు. ఇస్కాన్‌ను భక్తి వేదాంత స్వామి 1966 జులై 13 న న్యూయర్క్‌లో ఏర్పాటు చేశారు. అలా ఈ సంస్థ ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇటీవలనే ఉత్సవాలు జరిగాయి. ఇంకా జరుగుతున్నాయి. ఇస్కాన్ స్థాపించాక వారు ప్రపంచవ్యాప్తంగా 108 కృష్ణ మందిరాలను నెలకొల్పారు. అందులో భాగంగా మనదేశంలో వారు తన స్వహస్తాలతో మాయాపూర్, కొలకత్తా, బృందావనం, హైదరాబాద్‌లో ఇస్కాన్ మందిరాలను ప్రతిష్ఠించారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఇస్కాన్ శ్రీశ్రీ రాధా మదన మోహన మందిరాన్ని 1976 ఆగస్టు 18న ప్రతిష్ఠించారు. అంటే ఈనెల 18తో ఈ మందిరం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్నాయి. ఒకవైపు ఇస్కాన్ ఏర్పడి 60 సంవత్సరాలు, ఇస్కాన్ హైదరాబాద్ ఆబిడ్స్ మందిరం 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా వీటి వివరాలు ఒకసారి పరిశీలిద్దాం. భక్తివేదాంత స్వామి కలకత్తాలో 1896 సెప్టెంబర్ 1న సాంప్రదాయ గౌడియ వైష్ణవ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులు పెట్టిన పేరు అభయ్. సంప్రదాయంగా వచ్చిన భక్తితో పాటు వారి తండ్రి మోహన్ దే కున్న అపారమైన భక్తి వీరికి కూడా బాల్యం నుండే అబ్బింది. అదే తదనంతర కాలంలో తన ఆధ్యాత్మిక ప్రయాణానికి బాటలు వేసింది. అందులో భాగంగా వేదాంత స్వామి 1922లో శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి ఠాకూర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఠాకూర్ మాట్లాడుతూ ఆంగ్ల భాష తెలిసిన మీరు పాశ్చాత్య దేశాలలో కృష్ణ చైతన్యం ప్రచారం చేయాలని అభిలషించారు. అలాగే 1932లో సరస్వతి ఠాకూర్ మరోమారు వేదాంత స్వామికి 'నీవద్ద డబ్బులు ఉంటే కృష్ణ చైతన్యం పుస్తకాలు' ప్రచురించాలని, రచనలు చేయాలని సూచించారు.1935లో వారి వద్దనే వేదాంతస్వామి దీక్ష తీసుకున్నారు. 1944లో కలకత్తా నుండి 'బ్యాక్ టు హెడ్' పత్రికను ప్రారంభించారు. అనేక ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ పత్రికను ప్రచురించారు. కృష్ణ చైతన్యం కొరకు కృషిచేశారు. పత్రిక ప్రచురణ, కృష్ణ చైతన్యం లక్ష యంగా ఢిల్లీ తరచుగా వెళ్లేవారు. ఎందరి నో కలిసి సహకరించాలని అభ్యర్థించేవారు.అయినా చేయూ త లభించలేదు. కృష్ణ ప్రచారం పోరాటంలో బృందావనా నికి తన మకాన్ని మార్చారు. అంతేకాకుండా 1959లో సన్యాసం స్వీకరించారు. గురువు ఆజ్ఞ మేరకు పుస్తకం ప్రచురణ, అనువాదం చేయటం ప్రారంభించారు. ఆశించిన రీతిలో ఆధ్యాత్మిక ప్రయాణం సాగటం లేదని గుర్తించి అమెరికా వెళ్లాలన్న చెక్కుచెదరని సంకల్పంతో ముందుకు సాగారు. ప్రచారం చేయాలని తలిచారు. చేతిలో డబ్బులు లేవు. వెళ్ళాక ఎక్కడ ఉండాలో తెలియదు. అయినా సంక ల్పం చెక్కుచెదరలేదు. ఎట్టకేలకు సింధియా స్టీమ్ షిప్ లైన్ సంస్థ అధినేత్రి సుమతి మురార్జీని వేదాంతస్వామి 1965 ఆగస్టు 13న కలకత్తా షిప్ హార్బర్ నుండి జలదూత అనే షిప్‌లో ప్రయాణమైనారు. 37 రోజుల ప్రయాణం తర్వాత సెప్టెంబర్ 19న న్యూయార్క్ చేరుకున్నారు. పెన్సిల్వేనియా రాష్ట్రంలోని బట్లర్ నగరంలో ఉన్న గోపాల్ ఆగర్వాల్‌ఇంటికి వెళ్లారు. అనంతరం అనేక ప్రదేశాలలో తిరుగుతూ కృష్ణ చైతన్యం బోధనలు ఇవ్వసాగారు. అయితే ఆ రోజులలో అమెరికాలోని చాలా



శ్రీశ్రీ రాధా మదన మోహన



శ్రీల ప్రభుపాదులవారు

ప్రాంతాలలో యువత హిప్పి కల్చర్ కలిగి, మత్తు మందులు, మాదక ద్రవ్యాలు,తాగుడుకు బాని సలై ఉండటాన్ని గమనించిన వేదాంతస్వామి ఆశ్చర్యకరంగా వారి మధ్యనే నివసించాల్సిన పరిస్థితులు నెలకొని ఉండేవి. అమెరికాలో 9 నెలలకు పైగా నిర్విరామంగా కృష్ణబోధనలు చేస్తూ, భారతీయ ఆధ్యాత్మికం, కృష్ణచైతన్యం పట్లవిశ్వాసం ఉన్న వ్యక్తుల తోడ్పాటుతో వేదాంతస్వామి తనకంటూ ఒక ఆశ్రయం ఏర్పాటు చేసుకున్నారు. న్యూయార్క్‌లోని సెకండ్ అవెన్యూ స్టోర్ ఫ్రంట్‌లో కృష్ణ సందేశాలు ఇవ్వడానికిహాల్, తాను నివాసం ఉండేందుకు ఒక గది కల భవనంలోకి తన మకాంని మార్చారు. అక్కడి నుండే కృష్ణ చైతన్య ప్రచారం కార్యక్రమాలు, భజనలు, హరినామ సంకీర్తనలు, శ్రీమద్ భగవద్ గీత, భాగవతం, కృష్ణ సంబంధ గ్రంథాలపై ప్రవచనాలు భక్తివేదాంత స్వామి ఇచ్చారు. ఈ కృష్ణ చైతన్య యాత్రలో చిరస్థాయిగా నిలిచేందుకు వారు 1966 జులై 13న 'ఇస్కాన్' ను స్థాపించారు. పూర్తి స్థాయి సంస్థగా రూపాకల్పన చేశారు. పుస్తక రచనలు, అనువాదాలు, ప్రచురణల కొరకు 'భక్తి వేదాంత బుక్ ట్రస్ట్' ను నెలకొల్పారు. శ్రీ అభయ చరణారవింద భక్తి వేదాంత స్వామి తదనంతరం శ్రీల ప్రభుపాదులుగా ప్రసిద్ధి చెందారు.ఎంతో మందికి దీక్షలు ఇచ్చారు.70కి పైగా వైదిక గ్రంథాలు, కృష్ణచైతన్య పుస్తకాలకి సంబంధించి సంపుటాలు రచించారు, అనువదించారు, అలాగే వాటికి వ్యాఖ్యనాలు రాసారు.వీరి గ్రంథాలు 95 భాషలలోకి అనువాదం అయ్యాయి. భగవద్గీత యథాతథం, శ్రీమద్ భాగవతం, శ్రీ చైతన్య చరితామృతం, భక్తి రసామృతం, శ్రీ ఈషోపనిషత్తు,ఉపదేశామృతం, దేవాదిదేవుడు శ్రీకృష్ణ భగవానుడు వంటిఅనేక సుప్రసిద్ధమైనగ్రంథాలు ఇవి కొన్ని. ఇక శ్రీల ప్రభుపాదులవారు కేవలం 11సంవత్సరాల వ్యవధిలో 14 సార్లు ప్రపంచాన్ని చుట్టివచ్చారు.తన జీవిత కాలం అంతా కృష్ణసేవలో, ఆచార్యుల మార్గనిర్దేశంలో గడిపిన శ్రీల ప్రభుపాదులవారు 1977 నవంబర్ 14న తనువు చాలించారు. నేడు అనేక దేశాలలో ఇస్కాన్ కృష్ణ మందిరాలున్నాయి. కోట్లల్లో ఇస్కాన్ భక్తులున్నారు. వివిధ సేవ కార్యక్రమాలు, ఉచిత భోజన వితరణ, విద్యా సంస్థలు, గోశాలలు, గురుకులాలు, వర్ణాశ్రమాలు, సమాజ హితం కోసం పనులు చేస్తూ, మరోవైపు భక్తి యుత సేవ చేస్తూ ఇస్కాన్ నేడు ఆధ్యాత్మిక భూలోక బృదావనంగా తీర్చిదిద్దబడింది. ముఖ్యంగా జగన్నాథ రథయాత్రలు అన్ని చోట్లా నిర్వహిస్తున్నారు.ప్రపంచవ్యాప్తంగా 150కి పైగా దేశాలలో ఇస్కాన్ కృష్ణ చైతన్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 900కు పైగా ఇస్కాన్ రాధాకృష్ణ మందిరాలు నెలకొల్పబడినాయి. 75కోట్ల భక్తి గ్రంథాలు ప్రపంచ దేశాలలో అనేక భాషలలో వితరణ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 1.2కోట్ల మంది భక్తులు ఇస్కాన్ ఆలయాలను సందర్శిస్తున్నారు. భారతదేశంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమం ద్వారా ప్రతి రోజూ సుమారు 30లక్షల మంది పిల్లలకు భోజనం అందించబడుతోంది. వైద్యసేవల్లో భాగంగా ఇస్కాన్ ఆసుపత్రులు, వైద్య శిబిరాలు, నేత్ర శిబిరాల ద్వారా ఇప్పటివరకు సుమారు 3.4 లక్షల మంది రోగులు సేవలను పొందారు. 1967నుంచి ఇప్పటివరకు సుమారు ఒక లక్షమంది భక్తులు అధికారిక ఆధ్యాత్మిక దీక్షను స్వీకరించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా సుమారు 6వేల కృష్ణ చైతన్య ఉత్సవాలు నిర్వహించబడుతున్నాయి. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఇస్కాన్ శ్రీశ్రీ రాధా మదన మోహన మందిరం ఈనెల 18వ తేదీతో 50సంవత్సరాలు పూర్తిచేసుకుని, స్వర్ణోత్సవ శోభను సంతరించుకుంది. శ్రీల ప్రభుపాదులు 1976 ఆగస్టు 18న ఈ మందిరంలో శ్రీ శ్రీ రాధా మదన మోహన, శ్రీ శ్రీ గౌరనితాయి, శ్రీశ్రీజగన్నాథ, సుభద్ర, బలదేవ విగ్రహాలను ప్రతిష్ఠించారు. 50 ఏళ్ళ ప్రస్థానాన్ని అత్యంత వైభవంగా ఆలయకమిటీ నిర్వహిస్తోం ది. ఈ సందర్భంగా ఆగస్టు 15, 16, 17, 18 తేదీలలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 5లక్షల భోజనాలు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ప్రత్యేక గీతాన్ని ఆవిష్కరిస్తారు. 50ఏళ్ల ప్రస్థానంలో సేవలందించిన వారికి సత్కారం చేయాలని నిర్ణయించారు. భక్తితత్వంతో నిస్వార్థ సేవ.. అమెరికాలో అననుకూల పరిస్థితులను సైతం సానుకూలంగా మార్చుకుని యువతను 'కృష్ణ చైతన్యం'లోకి తెచ్చారు.

ong-5_ong-5.qxd 8/15/2026 11:55 PM Page 1



## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

**ఉలవపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద పట్టపు పాలెం గ్రామంలోని బకింగ్ హామ్ కాలువ పై 20 లక్షల ఎంపీ సొంత నిధులతో ఏర్పాటు చేసిన బ్రిడ్జిని శని వారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. అదేవిధంగా 20.5 లక్షల వ్యయంతో నిర్మించిన హెల్త్ క్లినిక్ ను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో రోజుకు 20 గంటలకు కష్టపడుతున్నాడు అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఏకపక్షంగా తీర్పుని ఇవ్వాలని ప్రజలను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంచి మనసున్న వ్యక్తి అని మండలంలో ఎంతోమంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ళు అందించారని, కృష్ణాపురం గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి 40 లక్షలు మంజూరు చేశారన్నారు. ఎవరు ఏది అడిగినా కాదనకుండా సాయంచేసే మంచి వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, గ్రామ కాపులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎస్.కె. నియామతుల్లా బాషా, ఎండీ డాక్టర్ తహూరా, డైరెక్టర్ ఆఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎస్.కె. నియామతుల్లా బాషా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎండీ డాక్టర్ తహూరా మాట్లాడుతూ యువత కంప్యూటర్ నైపుణ్యాలను పెంపొందించుకుని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. డైరెక్టర్ ఆఖిల్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు అండగా నిలిచే ఉద్దేశంతో 50 మంది పేద విద్యార్థులకు ఉచిత జాబ్ ఓరియెంటెడ్ కంప్యూటర్ కోర్సులను అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఉచిత కంప్యూటర్ జాబ్ ఓరియెంటెడ్ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థులు ఆగస్టు 20వ తేదీలోపు బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని డైరెక్టర్ ఆఖిల్ కోరారు. ఉచిత శిక్షణ – మెరుగైన నైపుణ్యాలు – ఉద్యోగానికి మంచి అవకాశం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి పథకం మహిళలకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలు నియోజకవర్గంలో మహిళలతో కలిసి కర్నూల్ రోడ్డు ఆర్‌టిసి బస్‌స్టాండ్ నుండి మంగమూరు రోడ్డు జంక్షన్ వరకు బస్సులో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఉడా చైర్మన్ షేక్ రియాజ్‌లు ప్రయాణించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "స్త్రీ శక్తి" పథకం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఒంగోలు నగరంలో "స్త్రీ శక్తికి సంవత్సరం – రెట్టింపైన ఆత్మగౌరవం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శాసనసభ్యులు జనార్ధన్ పాల్గొని మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మహిళా ప్రయాణికులతో, ఆర్టీసీ బస్సు కండక్టర్లతో ముఖాముఖిగా మాట్లాడి స్త్రీ శక్తి పథకం అమలు తీరు, అందుతున్న ప్రయోజనాలు, ఎదురవుతున్న సమస్యలు, మహిళల సూచనలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. స్త్రీశక్తి పథకం వల్ల నెలకు సుమారు 1,500 వరకు ప్రయాణ ఖర్చు ఆదా అవుతోందని ఒక మహిళ శాసనసభ్యులు జనార్ధన్‌కి తెలిపారు. మరో మహిళ స్త్రీ శక్తి పథకంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి డోలా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న జూనియర్ అసిస్టెంట్ వినయ్

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలులోని పోలీస్ గ్రౌండ్ నందు శనివారం జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఒంగోలు డివిజనల్ పంచాయితీరాజ్‌శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మేడికొండ వినయ్ ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, డిపిఓ అనుపమా తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న మేడికొండ వినయ్‌ను పంచాయితీ రాజ్ కార్యాలయ ఉద్యోగులు ఈ సందర్భంగా పలువురు అభినందించారు. అవార్డు గ్రహీత వినయ్ మాట్లాడుతూ ఈ అవార్డుకు అర్హుడిగా ఎంపిక చేసినందుకు డివిజనల్ పంచాయితీ అధికారి, జిల్లా పంచాయతీ అధికారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలు సెంట్రల్ క్లబ్ ఆఫ్ రోటరీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక షిర్డీ సాయి సమగ్ర విజ్ఞాన కేంద్రం స్కూల్ నందు జెండా వందనం నిర్వహించి తదుపరి విద్యార్థులకు ఆటలపోటీలలో గెలిచిన వారికి బహుమతులు, స్కూల్ ఆవరణలో పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా మొక్కలు నాటడం, విద్యార్థులకు స్వీట్ పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కోగంటి గోపాల్ కృష్ణ, కార్యదర్శి గుమ్మడి శ్రీధర్, కోశాధికారి గూడూరి విజయ్, జిల్లా చైర్మన్ బండారు లక్ష్మీనారాయణ మరియు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## రాష్ట్ర దళిత సేన ఆధ్వర్యంలో స్వాతంత్ర్యవేడుకలు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



రాష్ట్ర దళిత సేన జిల్లా కార్యాలయంలో రాష్ట్ర దళిత సేన ఆధ్వర్యంలో స్వాతంత్ర్యవేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జరుపుకునే స్వాతంత్ర్య దినోత్సవం మన దేశానికి ఎంతో గర్వకారణమైన రోజన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం పొందామన్నారు. నేటి యువత విద్య, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి మరియు దేశ సేవలో ముందుండాలి. మనలో ప్రతి ఒక్కరూ మన బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తూ బలమైన, అభివృద్ధి చెందిన, ఐక్యమైన భారతదేశ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన జిల్లా అధ్యక్షుడు పీక మధుసూదనరావు అధ్యక్షతన వహించగా కె.వి కృష్ణారావు జెబిపి జిల్లా అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర కార్యదర్శి చిట్టి మాల సంపత్‌కుమార్, శ్రీపతి ప్రకాష్ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పాలడుగు విజయేంద్ర బహుజన్ పాల్గొన్నారు.




# ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


## కొండపిలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**కొండేపి ఆగస్టు 15 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొండపిలో 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎస్ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. మండల కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో ఇంజనీరింగ్ కార్యాలయంలో డి ఈ రవిబాబు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సి ఐ వైవి రమణయ్య స్టేషన్లో ఎస్సై త్యాగరాజు జాతీయ జెండాను ఎగరవేసి పలువురికి మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ కార్యాలయాలు పాఠశాలలు సచివాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.



# స్వర్ణాంధ్ర లక్ష్యసాధనలో భాగస్వాములు కావాలి

**- మంత్రి డోలా, కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జేసీ కల్పనా కుమారి**





ఒంగోలు, ప్రభాతవార్త

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో వికసిత భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుతో కలిసి ప్రత్యేక వాహనంలో ప్రయాణించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. రాష్ట్రాన్ని 2047 నాటికి సుమారు రూ.200 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటం, ప్రతి ఒక్కరి తలసరి ఆదాయాన్ని సుమారు రూ.36 లక్షలకు పెంచటం, ఏటా 15 శాతానికి పైగా వృద్ధిరేటు సాధించడం ప్రధాన లక్ష్యాలుగా ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ఈ దిశగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా తన ప్రసంగంలో మంత్రి వివరించారు. ఈ వేడుకలలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డీఆర్వో పీవీ రమణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు హాజరైన స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు, కరువది వెంకటేశ్వర్లు, గంగవరపు వందనం, ఆదిపూడి వెంకటసుబ్బారావు, గొల్లపూడి వీరాస్వామిల కుటుంబ సభ్యులను మంత్రి, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ స్వయంగా వారి సీట్ల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి ఘనంగా సత్కరించారు.

**ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు:**

వ్యవసాయ, దాని అనుబంధ విభాగాలు, పంచాయతీ, డీఆర్డీఏ, డ్వామా, మెడికల్, ఎక్సైజ్ ప్రొహిబిషన్, సాంఘిక సంక్షేమం, విద్య, ఏపీఎస్ఆర్టీసీ, గనులు భూగర్భ వనరుల శాఖలు తమ పరిధిలో అమలు చేస్తున్న పథకాలను తెలియజేసేలా ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్, మెప్మా, విద్యాశాఖ, మత్స్యశాఖ, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు శాఖ, ఇరిగేషన్, పరిశ్రమలు, అటవీ, కార్మిక, వ్యవసాయ, ప్రకృతి సేద్యం, పశుసంవర్ధకం శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను కూడా మంత్రి, కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఆసక్తిగా వీక్షించారు. రైస్ ఇంజనీరింగ్ కాలేజ్, డ్రీమ్స్ ఉన్నత పాఠశాల, భాష్యం ఉన్నత పాఠశాల, శ్రీ సూర్య నికేతన్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు దేశభక్తిని చాటేలా ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షించాయి. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని రక్షించడంలో వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసే విధానాన్ని తెలిపేలా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది.

**విజేతలు వీరే:**

శకటాల రూపకల్పన, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో ప్రతిభ చూపినవారికి మంత్రి స్వామి జ్ఞాపికలను అందించారు. శకటాలలో మెడికల్, డ్వామా, వ్యవసాయ దాని అనుబంధం శాఖలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. డిఆర్డిఏ కు కన్సోలేషన్ బహుమతి లభించింది. స్టాల్స్ లో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సచివాలయ, కార్మిక, పశు సంవర్ధక శాఖలు మొదటి మూడు స్థానాలలో నిలిచి బహుమతులు పొందాయి. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించిన వారిలో డ్రీమ్స్ హై స్కూల్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, శ్రీ సూర్య విద్యా నికేతన్ లకు తొలి మూడు బహుమతులు వచ్చాయి. భాష్యం స్కూల్ విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతి దక్కింది. రహదారి భద్రతపై అవగాహన కల్పించిన వివిధ శాఖల సిబ్బందితో కూడిన బృందానికి కూడా ప్రత్యేక బహుమతిని మంత్రి ప్రదానం చేశారు.

**ప్రతిభకు పట్టం:**

విధుల నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేస్తూ ప్రతిభను చూపిన అధికారులకు, సిబ్బందికి, విశిష్ట సేవలు అందించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు కలిపి మొత్తం 680 మందికి ప్రతిభ పురస్కారాలను ఈ వేడుకలలో మంత్రి ప్రదానం చేశారు.

**రూ.358.58 కోట్ల చెక్కులు పంపిణీ:**

డిఆర్డిఏ సభ్యులకు రూ.325.70 కోట్లు, మెప్మా సభ్యులకు రూ.32.72 కోట్ల రుణాలను, ఏపీఎంఐపి పథకంలో లబ్ధిదారులకు







# వెట్టిచాకిరి చేయిస్తే కఠినచర్యలు: కలెక్టర్ రాజాబాబు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**





వెట్టి చాకిరి అనేది నేరమైనది, దానిని ప్రోత్సహించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు అన్నారు. శనివారం అల్లూరు గ్రామంలో పర్యటించి వెట్టి చాకిరి బాధితులను పరామర్శించి వారి సార్థకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెట్టి చాకరి గురైన వారికి ప్రభుత్వం. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ అండదండగా ఉంటుందన్నారు. వారి పిల్లలకు స్కూలుకు పంపడం, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులతో పాటు బ్యాంక్ అకౌంట్ తెరిపించడం వంటివి మంజూరు తదిత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. వారి పిల్లలు మంచి చదువులు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వం దానికి ప్రోత్సాహకం కూడా అందిస్తుంది అన్నారు. గతం తాలూకు అవచనీయ సంఘటనలు మరిచి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. ఆత్మగౌరవం ఎంతో అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ముందుకు సాగడానికి ఎలా ఎదగాలి అనే దానిపై దృష్టి సారించాలి అన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కేక్‌కట్ చేసి వారితో పాటుగా ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి చాలా మానవతా దృష్టితో ఉన్న మనిషిని మరియు మంచి హృదయం గల మనిషిని ఆయన కొనియాడారు. వేడుకలను వెట్టి చాకిరీ కూలీలతో పంచుకోవాలని ఆమె ఆశయం గొప్పదని నేను కూడా పాలు పంచుకోవడం జరిగింది అన్నారు. జిల్లాలో వెట్టిచాకిరిని ప్రోత్సహించేది లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా వారికి మిఠాయి ప్యాకెట్స్‌తో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, మండల రెవెన్యూ అధికారి రామానాయుడు, జిల్లా లేబర్ ఆఫీసర్ గౌస్ బాషా ఇతరులు పాల్గొన్నారు.

## త్రివర్ణ పతాక ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం ఒంగోలు నగరంలో నిర్వహించిన వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రెడ్డిలు పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఒంగోలులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు-1 వద్ద వాకర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ వేడుకలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కర్నూలు రోడ్డులోని స్టేట్ బ్యాంకు వద్ద మిలిటరీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ మాగుంట పాల్గొని జెండా ఆవిష్కరించారు. సీవీఎన్ రీడింగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకలో ఎంపీ మాగుంట పాల్గొని జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈదుపల్లి గురునాథరావు, నితిన్‌రాజురెడ్డి, కోడూరి రాధాకృష్ణ, తోట సాయి నవీన్, అరిగ వీర ప్రతాప్, సీవీఎన్ పాలకవర్గ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఏర్పాటు చేసిన వేడుకలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌లు జెండా ఆవిష్కరించగా నగర మున్సిపల్ కమీషన్ వెంకట కృష్ణయ్య, ఎంహెచ్‌ఓ వైష్ణవిలు పాల్గొన్నారు. బాపూజీ కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన వేడుకలో ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ వేడుకలో ఓయుడీఏ చైర్మన్ షేక్ రియాజ్, కాంప్లెక్స్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్, ఓయుడీఏ చైర్మన్ షేక్ రియాజ్‌లు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.



## కుర్రా ప్రసాద్‌కు విశిష్ట సాహిత్య సేవా పురస్కారం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



జిల్లాలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితిను స్థాపించి 2003వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం "శ్రీకృష్ణదేవరాయ ఉగాది కవితా మహోత్సవాలు" ను నిర్వహించి, రాష్ట్ర స్థాయిలో "కుర్రా కోటిసూర్యమ్మ స్మారక సాహితీ పురస్కారాల" ను తెలుగు భాషా వికాసానికి ప్రముఖ సాహితీవేత్తలకు అందజేస్తూ కవిసమ్మేళనాలను ఏర్పాటుచేసి వందలాది మంది కవులను ప్రోత్సహిస్తూ తెలుగు సాహిత్య రంగానికి విశేష కృషి చేస్తున్న సాహితీవేత్త కుర్రా ప్రసాద్ బాబుకు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి రాజబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఉత్తమ సాహిత్య సేవా ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాగభైరవ కళాపీఠం అధ్యక్షులు నాగభైరవ ఆదినారాయణ, నరసం గౌరవ అధ్యక్షురాలు టి.అరుణ, కళామిత్ర మండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మ రావు, నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, మిడసల మల్లికార్జునరావు, కనమాల రాఘవులు, రాహుల్ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు కరణం రాఘవరావు తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## అవార్డు అందుకున్న దిశ సిఐ వై నాగరాజు

**ఒంగోలుకలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలులోని పోలీస్ గ్రౌండ్ నందు శనివారం జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఒంగోలు దిశాపోలీస్‌స్టేషన్ సిఐ వై నాగరాజు ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తదితరులు ఉన్నారు.

## వెలిగండ్లలో 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ

### - జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



**కొనకనమిట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త**
మండలంలోని వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శనివారం 100 మీటర్ల జాతీయ జెండాతో గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి గ్రామస్తులు సంఘీభావం తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ విద్యార్థులు, గ్రామస్తులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో వెలిగండ్ల గ్రామం మార్మోగింది. జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థుల ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయులు దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం తమ పాఠశాల ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ కావడంతో గ్రామస్తులు ఐక్యంగా ముందుకు వచ్చారని, పాఠశాల అభివృద్ధి కోసం గ్రామస్తులు 8 లక్షల రూపాయలకు పైగా నిధులను సమకూర్చి అందించారని చెప్పారు. దేశభక్తిని చాటుతూ వెలిగండ్లలో నిర్వహించిన ఈ తిరంగా ర్యాలీ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనకనమిట్ల తహసిల్దార్ కేకే కిషోర్ కుమార్‌కి ఉత్తమ తహసిల్దార్ అవార్డు



**కొనకనమిట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త**
జిల్లా కేంద్రం మార్కాపురంలో శనివారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత చేతులమీదుగా మండల తాసిల్దార్ కేకే కిషోర్ కుమార్ ఉత్తమ తాసిల్దార్ అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కొనకనమిట్ల డిప్యూటీ తాసిల్దార్ టి అరుణ, చింతకుంట్ల గ్రామ రెవెన్యూ అధికారిణి పనిచేయుచున్న మోనిక లకు కూడా ఉత్తమ అవార్డులు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిల ద్వారా అందుకున్నారు. తహసిల్దార్, డిటి, వీఆర్వోలకు ఉత్తమ అవార్డులు వారి సేవలకు గుర్తింపుగా అందుకున్నందుకు మండల ప్రజానీకం, కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సహాయకులు గ్రామ సర్వేయర్లు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కొనకనమిట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త**
మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తహసిల్దార్ కార్యాలయంలో.. తహసిల్దార్ కేకే కిషోర్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో.. ఎంపీపీ మోరబోయిన మురళి కృష్ణ, పోలీస్ స్టేషన్లో.. ఎస్ఐ శ్రీకాంత్ జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యుత్ ఉప కేంద్రంలో.. ఏఈ ఎస్ .వీరబ్రహ్మం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో.. వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ రెడ్డి, ఎంఆర్సీలో.. ఎంఈఓ 1 ఎన్సే దాంగే షరీఫ్, వెలుగు కార్యాలయంలో.. ఏపీఎం బి సుధాకర్ రావు, కొనకనమిట్ల, రేగడపల్లి, మరిపాలెం, గొట్లగట్టు, వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి ఉదయ్ కుమార్, వి రామాంజనేయులు, నాగేశ్వరరావు, ఆదినారాయణ, దుర్గాప్రసాద్ లు జాతీయ జెండాలు స్వాతంత్ర దినోత్సవ ప్రాధాన్యత గురించి వివరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఈ ఈశ్వరమ్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు వితరణ



**తాళ్లూరు, ఆగస్టు 15,ప్రభాత వార్త**
మండలంలోని నాగం బొట్ల పాలెం మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు నెల్లూరు జిల్లాలో ఎక్సైజ్ సీఐగా పనిచేస్తున్న పి.శ్రీనివాసరావుసొంత నిధులతో విద్యార్థులకు ఐడికార్డులు అందజేశారు. ఆయనను ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌కుమార్, పీఎంసీ చైర్మన్ బొద్దువెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, చంద్రశేఖరరావు, శ్యామల, విద్యార్థుల పాల్గొన్నారు.

## తానికొండ మాల్యాద్రి పెద్దకర్మకు హాజరైన మంత్రి స్వామి, దామచర్ల సత్య



**పొన్నలూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త**
మండలంలోని వెంకుపాలెం గ్రామంలో ఇటీవల పరమపదించిన మండలపార్టీ ఉపాధ్యక్షులు తానికొండ మహేంద్ర తండ్రి తానికొండ మాల్యాద్రి పెద్దకర్మ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్, జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య హాజరై మాల్యాద్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మండల నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండల ప్రసాద్, గుమ్మళ్ల వెంకటరావు, అనుమోలు సుధాకర్, మండవ మురళీమోహన్, పల్లపోతు ప్రసాద్, చిడిపోతు శ్రీకాంత్, ఉరుగంటి నరసింహం, తదితరులు ఉన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి




**తాళ్లూరు, ఆగస్టు 15,ప్రభాత వార్త**
మండలంలోని నాగం బొట్ల పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆ గ్రామ స్వర్ణ కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సోము వసిరెడ్డి (వరుణ్ ) విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు. అందులో ఒక విద్యార్థిని చదువు పూర్తయ్యే వరకు తాను సహకారం అందిస్తానన్నారు. వరుణ్‌ను ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజలి, గ్రామస్తులు మోపూరి విజయలక్ష్మి, ఎస్. వెంకటేశ్వర్లు, నాలి వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు.

## యువతకు నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు, సాధికారత ఎంతో అవసరం

### - మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**మార్కాపురం టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త**
యువతకు నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు, సాధికారత ఎంతో అవసరమని, ఇంజినీరింగ్ విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పరిశ్రమలకు అవసరమైన ప్రాక్టికల్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని మాజీ మంత్రివర్యులు మరియు కళాశాల సాంకేతిక సలహాదారులు డా. ఆదిమూలపు సురేష్ సూచించారు. స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య దినోత్సవం జాతీయ పండుగ అని, కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐక్యత, దేశభక్తి భావాలతో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యువత బాధ్యతాయుత పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలోని ముఖ్యమైన చారిత్రక సంఘటనలను వివరిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల టెక్నికల్ అడ్వైజర్ ఎన్‌సిసి క్యాడెట్ల అద్భుతమైన ప్రదర్శనను అభినందించి, వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ ఎం. మస్తానయ్య అన్ని విభాగాల విభాగాధిపతులు అధ్యాపకులు, ఎన్‌సిసి క్యాడెట్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



### కందుకూరులో...

కందుకూరు పట్టణంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలనుఘనంగా నిర్వహించారు. ప్రభుత్వప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు వారి వారి కార్యాలయాలపై కార్యాలయాధిపతులు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. స్వాతంత్రోద్యమచరిత్ర మరియు స్వాతంత్ర్య దినోత్సవ ఆవశ్యకతను పలువురు వక్తలు వివరించారు. పట్టణవీధులో విద్యార్దులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్దులకు స్వీట్లు పంచారు. విధినిర్వహణలో చిత్తశుద్ధి, అంకితభావం ప్రదర్శించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందచేశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, తహసిల్దార్ పి.మురళీ, ఎంపీడీవో రత్నజ్యోతి, సీడీపీవో ఉషారాణి, సీఐ అన్వర్ బాషా, కమీషనర్ అనూషా, ఏరియా వైద్యశాల సూపరింటెండెంటు డా॥ఇంద్రాణి, ప్రిన్సిపల్ ఎం.రవికుమార్, ఆక్స్ పర్డ్ విద్యాసంస్దల చైర్మన్ ఉన్నం బాస్కరరావు తదితరులు వారి వారి కార్యాలయాలపై జెండా ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలోనూ, ఏరియా వైద్యశాల లోనూ జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరైనారు. ఆక్స్ పర్డ్‌లో ఎమ్మెల్యే మాట్లడుతూ విద్యార్ధి దశ నుంచే దేశభక్తి, క్రమశిక్షణ అలవరచుకోవాలని విద్యార్దులకు పిలుపునిచ్చారు. బారీ జెండాతో విద్యార్దులతో చేపట్టిన బారీ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### తెదేపా కార్యాలయంలో...

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జాతిపిత గాంధీజి చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్యదిన ఆవశ్యకతను వివరించారు. కందుకూరు నియోజకవర్గంలో గత రెండేళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, దామా మల్లేశ్వరరావు, వడ్లమూడి సురేష్, బెజవాడ ప్రసాద్ చదలవాడ కొండయ్య, గడ్డం మాలకొండయ్య, ఎం.ఒంకారయ్య, రఫి తదితరులు పాల్గొన్నారు.

### సబ్ కలెక్టర్ కార్యాలయంలో...



విద్యాభ్యాసంలోనే దేశభక్తి, జాతీయవాదంలపై అవగాహన పెంపొందించుకోవాలని స్దానిక సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ విద్యార్దులకు సూచించారు. శనివారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతిపిత గాంధీజికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన అధికార లాంఛనాలతో ఆయన జాతీయ జెండావిష్కరించారు. తదుపరి విద్యార్దులనుద్దేశించి మాట్లాడారు. ఆగస్టు-15, జనవరి-26 తేదీల ప్రాముఖ్యతను వివరించారు. జెండా ఆవిష్కరణలో చేపట్టాల్సిన మెళుకవలు వివరించారు. స్వాతంత్రోద్యమనేతలు జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు తహసిల్దార్ పి.మురళీ, రెవిన్యూ అధికారులు సుబ్బారావు, చెంచురామయ్య, చంద్రయ్య, పొట్టేళ్ల హరిబాబుతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్దులకు స్వీట్లు పంచారు.

### మున్సిపల్ కార్యాలయంలో...



మునిసిపల్ కార్యాలయంలో కమీషనర్ అనూషా ఆధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాకారానికిప్రాణాలొడ్డిన త్యాగమూర్తులను స్మరించుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర సాకారానికి సీఎం చంద్రబాబు, పీఎంమోడీల కృషిని వివరించారు. ప్రతివ్యక్తి దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. కమీషనర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగేశ్వరరావు సారద్యంలో పట్టణంలో చేపడుతున్నఅభివృద్ధిని అగ్రగామిలో నిలుస్తుందన్నారు. అనంతరం ఉత్తమ సేవలుఅందించిన పలువురు ఉద్యోగులకు ఎమ్మెల్యే ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డీఈ గణపతి, ఆర్‌వో రామయ్య, మెప్మా సీఎంఎం ఫణికుమారి, సీవో సురత్న, సచివాలయ సిబ్బంది రాంబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఆక్స్‌పర్డ్ విద్యాసంస్దలో....



ఆక్స్ పరడ్ విద్యాసంస్దల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా బీఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన భారీ జాతీయ జెండా ర్యాలీ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండా ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మువ్వన్నెల జెండాను చేతిలో పట్టుకుని, దేశభక్తి నినాదాలతో పురవీధుల్లో ఉత్సాహంగా ఊరేగిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులకు స్వయంగా కరచాలనం చేస్తూ, వారి దేశభక్తిని పేరుపేరునా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తీళి ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేద్ర బాబుతోపాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...



కందుకూరు టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్దులు స్వాతంత్ర దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులంతా మంచిగా చదువుకోవడం తోపాటు దేశభక్తితో మెలగాలన్నారు. దేశ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. దేశపురోభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో వివిద విబాగాల అధ్యాపకులు డా॥ కె.వి.పద్మావతి, పిడి కరుణ రత్నకుమార్, డా॥ఎన్వి. శ్రీహరి, కె శ్రీనివాసులు, డా॥ పి.రాజగోపాల్, డా॥రాజశేఖర్, డా॥ఎన్.తిరుపతి స్వామి, డా॥పుష్పమ్మ, బి.కమలబాబు, కె.నరేష్ రాజా, డా॥సురేష్ కుమార్, డా॥మల్లికార్జున, మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### బీజేపీ కార్యాలయంలో...



స్థానిక భారతీయ జనతాపార్టీ పట్టణశాఖ కార్యాలయంలో అధ్యక్షులు చుండి మురళీధర్ జాతీయ జెండావిష్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల సాధన ఫలితమే నేటి స్వాతంత్ర్యమన్నారు. వికసితభారత్ 2047 లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య బిఎల్‌ఏ 1 జొన్నాదుల సురేష్, సీనియర్ నాయకులు మరియు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ముప్వల భూషయ్య మన్నేపల్లి వరప్రసాదరావు ప్రధాన కార్యదర్సులు మాటూరి రమేష్ నాయుడు రావి సరిత విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు ఆకురాతి బలరామకృష్ణమూర్తి పాణెం గాంధీ ఏకాంబరం సత్యనారాయణ మహిళా నాయకురాళ్లు దరిమడుగు అజంత, తలపనేని అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ అవార్డు అందుకుంటున్న సీఐ అన్వర్ బాషా



కందుకూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ షేక్ అన్వర్‌బాషా ఉత్తమ అధికారి అవార్డు పొందారు. ఈ మేరకు 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలు పోలీస్ పెరేడ్ గౌన్స్ నందు నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ప్రకాశం జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు చేతులు మీదుగా, ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు సమక్షంలో కందుకూరు సిఐ షేక్ అన్వర్ భాష సేవా పురస్కారం ప్రశంసా పత్రం అందుకున్నారు. గత కొంతకాలంగా ఆయన పట్టణంలో శాంతిభద్రతలును పర్యవేక్షించడం లో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రెండ్లీ పోలీస్ పదానికి అర్దం చెపుతూ వివాదరహితంగా చిత్తశుద్ధి, అంకితభావంతో నేరచరితుల మనస్సు మార్చడానికి చట్టపరిధిలో ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపద్యంలో ప్రభుత్వం ఆయన పనితీరును గుర్తించి ఉత్తమ పోలీస్ అధికారిగా ఎంపికచేయడాన్ని పలువురు స్వాగతిస్తున్నారు. అభినందనలు తెలిపారు.

### పొన్నలూరులో...



మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సంబంధిత శాఖల అధికారులు వారి వారి కార్యాలయాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈసందర్భంగా పలువురు అధికారులు, నాయకులు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని కొనియాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునేందుకు మనందరం ఎంతో గర్వకారణంగా భావించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ద్వారా యావత్ ప్రపంచానికి మనదేశం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ వేడుకలలో అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### తాళ్లూరులో...




మహనీయుల త్యాగాలు మరువ లేనివని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో , గ్రామ స్వర్ణ కార్యాలయల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎస్. మల్లికార్జున రావు, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏఈ ఎం. రామకృష్ణ రెడ్డి, పలు కార్యాలయాల వద్ద, గ్రామ స్వర్ణ కార్యాలయాల వద్ద ప్రత్యేకాధికారులు, జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. ఆయా కార్యక్రమాలలో జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఇన్ ఛార్జ్ ఎంపీడీవో వి. శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర నాటకఅకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ బి.ఓబుల్ రెడ్డి, నాయకులు మానం రమేష్, గొల్లపూడి వేణుబాబు, శివ నాగిరెడ్డి, కరీముల్లా, ఎంపీడీవో కార్యాలయం ఏవో గోపాలకృష్ణ, ఆర్ఐ ఎంవీఎస్ సుధీర్ కుమార్, ఎంఈవో సుబ్బయ్య, వ్యవసాయ శాఖ ఏవో బి. ప్రసాదురావు, తదితరులు పాల్గొన్నారు.

### సింగరాయకొండలో...



మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్ర పటలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ వి. లీల శ్యామసుందరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం అనంతరం జెండాకు గౌరవ వందనం సమర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్.వి.బి. రాజేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ వెంకట్రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ శివకుమారి ఆధ్వర్యంలో, సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీహరి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎల్. సుదీర్‌కుమార్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ కత్తి శ్రీనివాసరావు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ జాఫర్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రాజ్యాంగ స్ఫూర్తి, న్యాయ విలువలను పరిరక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు, న్యాయవాదులు, వివిధ శాఖలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



మండలంలోని సోమరాజుపల్లి గ్రామ సచివాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాష్ట్ర గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య చేతులు మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు తెలుగు యువత నాయకుడు షేక్ డిల్లు దుస్తులు పంపిణీ చేశారు. దుస్తుల కుట్టుకూలీకి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సింగయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి అండగా నిలవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో గ్రామ పార్టీ అధ్యక్షుడు శీలం సుబ్రహ్మణ్యం, క్లస్టర్ ఇన్‌చార్జి నర్రా రాంబాబు, బీజేపీ నాయకుడు ప్రసాద్, కొండపి నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని పాల్గొన్నారు. బూత్ ఇన్‌చార్జులు షేక్ ఫాజల్, పోనుగోటి శ్రీహరి, మసనం రాజగోపాల్, పి. శ్రీకాంత్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

### సీఎస్‌పురంలో...



సీఎస్‌పురం కదిరి బాబురావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సెక్రటరీ కరెస్పాండంట్, కదిరి పార్ధసారధి, కళాశాల డీన్ డాక్టర్ కె.మోషే కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్ధసారధి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మనకు ఆగస్టు 15 వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. సంకల్పంతో దేశం నాకు ఏం చేసిందని కాదు దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించుకొని విద్యార్థులు బాగా చదువుకొని దేశానికీ ఉపయోగపడని కోరారు. ఈ కార్యక్రమం లో కెవిఎన్‌ఎల్ ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతి రావు, కొట్టే శ్రీను, స్కూల్ చైర్మన్ మస్తాన్‌రెడ్డి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు బోడె ప్రసాద్, ఉపాధ్యాయులు, మాజీ ఎంపీటీసీలు మునగల నారాయణ రెడ్డి, మూరం కాశిరెడ్డి, తికణం బాబురావు, మామిడాల కిషోర్, షేక్ నాయబ్ రసూల్, ఇరగని మాధవరావు, నున్నా నారాయణ, పాశం సురేష్, జలాల్, తికణం లక్ష్మి నారాయణ, శంకరశెట్టి సుబ్బయ్య, మునగల వెంకటేశ్వర్లు, కదిరి ప్రసాద్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### లింగసముద్రంలో...



డీఆర్‌డీఏ వెలుగు ఆధ్వర్యంలో లింగసముద్రం మండలంలో 80 వ స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకుని నిరుపేదల కాలనీలో జెండా ఆవిష్కరణ చేసి, డిఆర్‌డిఎ సిబ్బంది తమ సొంత నిధులతో నిరుపేదలకు దుప్పట్లు, స్వీట్ లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన వీరుల త్యాగాలను కొనియాడుతూ ప్రతిఒక్కరూ దేశభక్తి కలుగి ఉండాలన్నారు. ఏపీఎం కట్టిపల్లి సింహాద్రిరావు మాట్లాడుతూ నిరుపేదల కాలనీ నందు పందులు మేపుకొనే వారికి జీవనోపాధి పెంపుదల కోసం డిఆర్డిఎ తరపున శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ సమీర్ భాషా, సీసీలు నారాయణమ్మ, మాధవ, సుందరం, అర్చన, మాధవ రావు, అకౌంటెంట్, విఓఏ లు పాల్గొన్నారు.

### పొదిలిలో...



మార్కాపురం జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా పొదిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాజేష్ కుమార్, పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్‌లకు ఉత్తమ అవార్డులు లభించాయి. జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, మార్కాపురం ఓఎస్‌డి నవీన్ మిశ్రా చేతుల మీదుగా ఈ అవార్డు, ప్రశాంస పత్రాలను అందుకున్నారు. ఉత్తమ అవార్డును స్వీకరించిన పొదిలి సి ఐ, ఎస్ఐ లకు పట్టణ ప్రజలు, నాయకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సేవా పథకం అవార్డు అందుకున్న వెలిగండ్ల కానిస్టేబుల్



వెలిగండ్ల, ఆగస్టు 15, (ప్రభాతవార్త)
వెలిగండ్ల పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బ్రహ్మయ్య ఉత్తమసేవా పథకం అవార్డు అందుకున్నారు. పోలీసు శాఖకు వివిధ దశల్లో విశిష్ట సేవలు అందించినందుకు గాను మార్కాపురం కలెక్టర్ విజయ సునీత చేతుల మీదుగా శనివారం ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మార్కాపురం వార్త



## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మార్కాపురం, ఆగస్టు 15, (ప్రభాతవార్త)
మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ కార్మికులకు మధ్యంతర భృతి ప్రకటించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కే.సుబ్బరాయుడు,ఏ.రమణ,చెన్నే రాయుడు, శేషిరెడ్డి, కరిముల్లా, అల్లావలి, హుస్సేన్, ఆది తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి వెల్లివిరిసింది.. ..మార్కాపురం మురిసింది..

### మార్కాపురంలో...



మార్కాపురం జిల్లా కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఎస్.వి.కె.పి. కళాశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా వివిధ విద్యాసంస్థలు, సాంస్కృతిక అకాడమీలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.జవహర్ నవోదయ విద్యాలయం, మార్కాపురం, స్టైల్ డాన్స్ అకాడమీ, ఏపీఆర్ఎస్ గణపవరం, నాట్యాంజలి నృత్యాలయం, జెడ్‌పీహెచ్‌ఎస్ బాలికల ఉన్నత పాఠశాల, కమలా హైస్కూల్, ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ దోర్నాల, వాసవి విద్యా నికేతన్, కేజీబీవీ పుల్లలచెరువు, ఓం సాయి వికాస్ విద్యానికేతన్, కేజీబీవీ రాయవరం, శ్రీ అరబిందో స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, సంప్రదాయ కళారూపాలు, సమాజానికి సందేశాన్నిచ్చే ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభ, సమన్వయం, క్రమశిక్షణ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది.దేశభక్తి, జాతీయ సమైక్యత, భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా సాగిన సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి. అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా వారిలో దేశభక్తి, సృజనాత్మకత మరింత పెంపొందుతుందని అధికారులు పేర్కొన్నారు.

### పెద్దదోర్నాలలో...



భారత స్వాతంత్ర సంగ్రామంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ పెద్ద దోర్నాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో జాతీయ జెండాలు రెపరెపలాడగా దేశభక్తి గీతాలు, నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుమ్మా పద్మజ, ఎంపీడీవో ఎం విజయ, మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ అశోక్ కుమార్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ ఎస్ వెంకటరమణయ్య, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వన్నంపల్లి మహాలక్ష్మమ్మ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నతాంజలి,ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెంట్ డాక్టర్. నాగమహేశ్వరి, అటవీశాఖరెంజ్ కార్యాలయంలో రేంజ్ అధికారి హరి, ఐసిడిఎస్ దోర్నాల ప్రాజెక్టు కార్యాలయంలో సూపర్వైజర్ ధనలక్ష్మి ,ట్రినిటీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కాస్పెండెంట్ కృష్ణ, ప్రిన్సిపాల్ రిబ్కా, ఇండియన్ హై స్కూల్ కరస్పాండెంట్ మూడవంచు మల్లికార్జున రావు, రవీంద్ర హై స్కూల్ కరెస్పాండెంట్ రమణయ్య, పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేశారు. స్వాతంత్ర సమరయోధుల పోరాటాలను గుర్తు చేసి దేశభక్తి, సేవా నిరతి కలిగి ఉండాలని విద్యార్థులకు బోధించారు. వివిధ ఆట, పాట వ్యాసరచన, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు,

### హనుమంతునిపాడులో...




ఎందరో మహనీయుల పోరాటం, త్యాగఫలంగానే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో తిరుపతిరెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి, సొసైటీ చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, టిడిపి మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య, టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగ సాయి యాదవ్, మండల యూనిట్ కన్వీనర్ దేవి రెడ్డి రాజా రామిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు తదితర నాయకులు పాల్గొన్నారు.

### కమలా జూనియర్ కళాశాలలో ...



మార్కాపురం పట్టణంలోని కమలా జూనియర్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కోసం జరిగిన అనేక ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించిందని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలోని కీలక ఘట్టాలను విద్యార్థులకు వివరించారు. కమలా బి.ఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల్లో జెండా ఆవిష్కరణ విధానంలోని తేడాలను వివరించారు. అధ్యాపకులు ఎస్ శ్యాంబాబు, బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రజా ఉద్యమాలు భారత స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తినిచ్చాయని పేర్కొన్నారు. సీనియర్ అసిస్టెంట్ కల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్ర్యాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మహిళలను గౌరవిస్తూ చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్ నిర్మాణం, జాతీయ భావం తరగతి గది నుంచే ప్రారంభం కావాలని అన్నారు.అనంతరం విద్యార్థుల ప్రసంగాలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్ నాగూర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### కనిగిరిలో...



80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లింగారెడ్డిపల్లి శ్రీ మురళీధర పీఏసీఎస్‌లో శనివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ కమతం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు అమ్మిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కమతం రంగారెడ్డి, బూత్ ఇన్‌చార్జి మాలకొండరెడ్డి, పీఏసీఎస్ సిబ్బంది హబీబ్, హిమాం, మీరావలి, గ్రామ రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ జెండాకు వందనం చేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు,యువకులు, రైతులు, పీఏసీఎస్ సిబ్బందికి ఛైర్‌పర్సన్ కమతం వెంకటేశ్వరరెడ్డి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

### కనిగిరిలో...



దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కనిగిరిలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం పార్టీ శ్రేణులతో కలిసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణయాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి,స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేశామని అన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపడమే లక్ష్యంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశారని తెలిపారు. మహిళా సాధికారతకు కూడా ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, అన్ని వర్గాల ప్రజలకు చేరువగా ఉంటూ పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని దద్దాల నారాయణయాదవ్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ,వార్డు స్థాయిల్లోని వివిధ అనుబంధ విభాగాల సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కనిగిరిలో...



దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా పాటుపడాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కనిగిరి అమరావతి మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని వారికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సమాజంలో మంచిని ప్రోత్సహిస్తూ, మంచి పనులు చేయడం ద్వారా రాష్ట్రంతో పాటు దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహనీయులు చేసిన కృషిని ఎప్పటికీ మరువకూడదన్నారు. దేశం అభివృద్ధి చెందినప్పుడే స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ప్రతి నెలా కనీసం కొన్ని మంచి పనులు చేయాలని, వాటిని డైరీలో నమోదు చేసుకుంటూ ఆదర్శవంతమైన జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యక్తిగత బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తించి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేఎస్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పీసీపల్లిలో...




పీసీపల్లి పీఎంశ్రీ జెడ్పీహెచ్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు ఎస్. సుబ్బరామయ్య అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల నుంచి పీసీపల్లి సెంటర్ వరకు విద్యార్థులతో దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. సెంటర్‌లో విద్యార్థులు దేశభక్తి గీతాలకు నిర్వహించిన వివిధ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన గోగడ శ్రీనివాస్ పాఠశాలకు రూ.70వేల రూపాయల విలువైన క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, విద్యార్థులు క్రమశిక్షణతో, ఉన్నత విలువలతో జీవించాలని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖ అధికారి ఆర్.శ్రీనివాసులు విద్యార్థులకు దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల గురించి వివరించారు. గోగడ రత్తయ్య, గల్లా చెన్నయ్య దేశ నాయకుల పోరాటాలను విద్యార్థులకు తెలియజేసి వారిలో స్ఫూర్తిని నింపారు.పాఠశాల ఎస్ఎంసి చైర్ పర్సన్ మల్లీశ్వరి మాట్లాడుతూ బాలురుతో సమానంగా బాలికలు కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కల్లూరు ప్రసాద్ రూ.10,000 నగదు బహుమతిని అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అతిథుల చేతుల మీదుగా క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏనుగంటి శ్రీను, పీసీపల్లి జడ్పీటీసీ సభ్యులు ఓకే. లక్ష్మీకాంతం, ఓకే రెడ్డి,ములకా నాగేశ్వరరావు, గోగడ సుబ్బారావు, పెద్దన్న, కడప ఓబులరెడ్డి, ఏనుగంటి తిరుపతయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### వెలిగండ్లలో...



వెలిగండ్ల మండలం కోట్లాల పల్లి స్వర్ణ గ్రామంలో 80వస్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించకపోవడంపై కోటాలపల్లి గ్రామస్తులు కలెక్టర్ విజయ సునీతకు శనివారం ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే మార్కాపురం జిల్లా వెలిగండ్ల మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఎగరవేశారు. కానీ కొటాలపల్లి స్వర్ణ గ్రామ సిబ్బంది తమకేమీ పట్టి పట్టనట్లుగా విధులకు హాజరు కాకపోగా జాతీయ జెండాను స్వర్ణ గ్రామంలో ఆవిష్కరించగలకుండా నిరక్ష్య వైఖరితో ఉన్నారు. దీంతో గ్రామస్తులు కలెక్టర్ విజయ సునీతకు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు వెలి గండ్ల తహసిల్దార్ మరియు ఎంపిడిఓ మండల సిబ్బంది కొట్లాలపల్లి స్వర్ణ గ్రామానికి సందర్శించి గ్రామస్తులను విచారించగా జెండాను ఎగరవేయలేదని నిర్ధారించుకున్నారు. ఈ స్వర్ణ గ్రామంలో మొత్తం ఎనిమిది మంది సిబ్బంది ఉండగా ఒకరు మెడికల్ లీవ్ లో ఉన్నారు. మరో ముగ్గురు వివిధ కార్యక్రమంలో విధులు నిర్వహించగా మిగతా నలుగురు హాజరు కాకపోవటంపై అధికారులు విచారించి వారిపై చర్యలు తీసుకొని నివేదికను జిల్లా కలెక్టర్ విజయ సునీతకు నివేదిక పంపించారు.

### జార్జ్ ఫార్మసీ కళాశాలలో...



స్థానిక జార్జ్ ఫార్మసీ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు స్వాతంత్ర్య దినోత్సవం ఔన్నత్యాన్ని, దేశ స్వాతంత్రం కోసం స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను వివరించారు. వారి త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం లభించిందని, దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డాక్టర్ సునీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం డాక్టర్ అశోక్, సీఓఈ ముజీబ్ తదితర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి.

### గిద్దలూరులో...



గిద్దలూరు పట్టణంలోని ఎమ్మార్వో,ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### త్రిపురాంతకంలో...



మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం నాడు ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మురళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి ఆళ్ల సుబ్బమ్మ పాల్గొని స్వాతంత్రం అంటే ఏమిటి, దానివల్ల దేశానికి కలుగు పలు ప్రయోజనాలు ఏమిటి, స్వాతంత్రం తీసుకురావడానికి కృషి చేసిన సమరయోధులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం అధికారిణి సుజాత, డిప్యూటీ ఎంపీడీఓ రామలింగేశ్వర రావు, సీనియర్ అసిస్టెంట్ ఖాదర్ వలి, జూనియర్ అసిస్టెంట్ దయాకర్, ఎంపిటిసి ఆళ్ల అంజి రెడ్డి, దూపాడు ఎంపీటీసీ సారా, మిరయంపల్లి ఎంపీటీసీ సుబ్బారావు, పాత అన్నసముద్రం ఎంపీటీసీ ఆళ్ల అంజలీదేవి, మండల విద్యాశాఖ అధికారి కేటీ మల్లికార్జున నాయక్, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాలొన్నారు.

## జిల్లా ఆవిర్భావం తర్వాత తొలిసారి...

**- ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు ...**

**- ఎస్వీకేపీ కళాశాలలో జిల్లా స్థాయి వేడుకలు ...**

**- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు ...**

### మార్కాపురంలో...







నూతన మార్కాపురం జిల్లా ఆవిర్భావం తర్వాత తొలిసారిగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం మార్కాపురం పట్టణంలోని ఎస్వీకేపీ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన తొలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కావడంతో కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. జాతీయ జెండాలతో అలంకరించిన కళాశాల ప్రాంగణం దేశభక్తి నినాదాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో సందడిగా మారింది.వేడుకలకు జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి,ఓఎస్డీ నవజ్యోతి మిశ్రా, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్, మార్కాపురం ఆర్డీఓ వెంకట శివరామి రెడ్డి, కనిగిరి ఆర్డీఓ అజయ్ కుమార్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. నూతన మార్కాపురం జిల్లాలో ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, రహదారులు, సంక్షేమ రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.

### విద్యార్థుల ప్రదర్శనలు అదుర్స్

వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, వివిధ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశ సమైక్యత, భారతీయ వైవిధ్యం, జాతీయత, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా విద్యార్థుల ప్రదర్శనలు సాగాయి. తమ ప్రతిభతో విద్యార్థులు ఆకట్టుకోగా, కార్యక్రమాలను వీక్షించిన అధికారులు, ప్రజాప్రతినిధులు వారిని అభినందించారు.శకటాలతో ప్రభుత్వ పథకాల ప్రదర్శనవివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు వేడుకల్లో మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయా శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, పథకాలను శకటాల ద్వారా ప్రదర్శించారు. ప్రజలు ఆసక్తిగా శకటాలను తిలకించి ఆయా పథకాల వివరాలను తెలుసుకున్నారు.పండుగ వాతావరణంలో వేడుకలుజాతీయ జెండా ఆవిష్కరణ, దేశభక్తి కార్యక్రమాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల శకటాలతో ఎస్వీకేపీ కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. జిల్లా ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అధికారులు, ప్రజాప్రతినిధులు స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో నూతన మార్కాపురం జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలోముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

### మార్కాపురంలో...



స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి భారతీయుడికి గర్వకారణమైన పండుగ అని మార్కాపురం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. మార్కాపురం పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ జెండాకు గౌరవ వందనం చేసిన అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు,మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్రం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, వారికి మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. రైతుల సంక్షేమం, యువత అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ మార్కాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం జెండా ఎగురవేసే కార్యక్రమానికే పరిమితం కాకుండా దేశం పట్ల మన బాధ్యతలను గుర్తుచేసే రోజుగా భావించాలని ఎమ్మెల్యే సూచించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పురపాలక సంఘ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు, యువత, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి నినాదాలు, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.

### రాచర్లలో...



మండలంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి, తహశిల్దార్ కార్యాలయంలో తహశిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ గిరిధర శర్మ, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శివ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో మహబూబ్ బాషా జెండా ఆవిష్కరించారు. గురుకుల పాఠశాల, ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో ఆ పాఠశాలల ప్రిన్సిపల్స్ మేరీ మంజుల, మురళి, మాలకొండమ్మలు జెండాలు ఆవిష్కరించారు. అనుములవీడు పిహెచ్సిలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ కోశాధికారి అంబవరం శ్రీనివాస రెడ్డి జెండా ఆవిష్కరించగా వైద్యాధికారి ఫణి కిషోర్ వికలాంగులకు ఊత కర్రలు పంపిణీ చేశారు. జండా ఆవిష్కరణ కార్యక్రమం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు కళాశాలల్లో ఘనంగా జరిగింది.

### ఆకట్టుకున్న స్పందన పాఠశాల విద్యార్థుల ర్యాలీ :

80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక స్పందన ఉన్నత పాఠశాల ఎండి సుధీర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు విద్యార్థులకు సంబంధిత అధికారులు, నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాల జండా ఆవిష్కరణలో రాష్ట్ర జి అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ కె యోగానంద్, సనావుల్లాఖాన్, తదితర నాయకులుపాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకున్న జ్యోతి

**సంతనూతలపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

ఒంగోలు పోలీస్ పేరేడ్ గ్రౌండ్ నందు శనివారం జరిగిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సంతనూతలపాడు మండలం మైనంపాడు పంచాయతీ అభివృద్ధి అధికారిణి అర్. జ్యోతి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి నుండి ఉత్తమ కార్యదర్శి అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తదితరులు ఉన్నారు.



## ఉత్తమ ఏపీఎంగా అవార్డు అందుకున్న బాబురావు

**సంతనూతలపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

ఒంగోలులో శనివారం నాడు జరిగిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ నుండి సంతనూతలపాడు మండల వెలుగు ఏపిఎం. టి. బాబురావు ఉత్తమ ఏపీఎం.అవార్డును అందుకున్నారు. ఆదివిధంగా మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు పి. మేరిమ్మ, సంతనూతలపాడు మండల వెలుగు కార్యాలయ అకౌంటెంట్ సురేఖలు అందించిన ఉత్తమ సేవలకు జిల్లా పీడీ. నారాయణ ఉత్తమ అవార్డులను అందజేశారు.



## ఉత్తమ వీఆర్వో అవార్డు అందుకున్న శ్రీనివాసులు

**సంతనూతలపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

ఒంగోలులోని పోలీస్ గ్రౌండ్స్ నందు శనివారం జరిగిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి నుండి సంతనూతలపాడు రెండవ కేంద్రం విఆర్వో దాసరి శ్రీనివాసులు ఉత్తమ వీఆర్వో అవార్డును అందుకున్నారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఎస్పీ. హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ విఆర్ఓ అవార్డు అందుకున్న దాసరి శ్రీనివాసులు ను సంతనూతలపాడు మండల రెవెన్యూ ఉద్యోగులు ఈ సందర్భంగా అభినందించారు.



## మంత్రి డోలా చేతుల మీదుగా ఉత్తమ ఎస్సైగా అవార్డు అందుకున్న రవి

**సంతనూతలపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

ఒంగోలు పోలీస్ గ్రౌండ్ నందు శనివారం నాడు జరిగిన 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి నుండి సంతనూతలపాడు నియోజకవర్గ ఇంటెలిజెన్స్ విభాగం సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న జెట్టి రవి ఉత్తమ ఎస్ఐగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ. హర్షవర్ధన్ రాజు, కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తదితరులు పాల్గొన్నారు.



## సుబ్బయ్య హైస్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సంతనూతలపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని బీవీ సుబ్బయ్య హైస్కూల్లో శనివారం జరిగిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ బొడ్డు కోట్లి లింగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై వేణుగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు వలువురిని అలరించాయి. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.



## ఏయంసి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సంతనూతలపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం జరిగిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలల్లో మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి జి. కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ ఖాజావలి, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, కమిటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న సబ్ రిజిస్టర్ కార్యాలయ ఉద్యోగి శ్రీదేవి

**సంతనూతలపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

ఒంగోలులోని పోలీస్ గ్రౌండ్ నందు శనివారం జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి నుండి సంతనూతలపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కే. శ్రీదేవి ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న శ్రీదేవిని సంతనూతలపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయ ఉద్యోగులు ఈ సందర్భంగా పలువురు అభినందించారు.



## అవార్డు అందుకున్న మద్దిపాడు ఎస్సై సూర్య

**సంతనూతలపాడు( మద్దిపాడు), ఆగస్టు 15, ప్రభాతవార్త**

ఒంగోలులోని పోలీస్ గ్రౌండ్ నందు శనివారం నాడు జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి నుండి మద్దిపాడు ఎస్సై జి.వెంకట సూర్య ఉత్తమ ఎస్ఐగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి తదితరులు ఉన్నారు.



## మంత్రి డోలా నుండి ఉత్తమ ఎంఈఓ.అవార్డును అందుకున్న వెంకారెడ్డి

**సంతనూతలపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

ఒంగోలు పోలీస్ గ్రౌండ్ నందు శనివారం జరిగిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు లలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి నుండి సంతనూతలపాడు మండల విద్యాశాఖ అధికారి డి. వెంకారెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంఈఓ. అవార్డును అందుకు న్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఎంఈఓ. అవార్డును అందుకున్న వెంకారెడ్డి ని సంతనూతలపాడు మండలంలో పలువురు అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,, వివిధ శాఖల ఉద్యోగులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ. హర్షవర్ధన్ రాజు, జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి తదితరులు పాల్గొన్నారు.



## రైజ్ కళాశాలలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ఒంగోలుకలెక్టరేట్, ప్రభాతవార్త**

రైజ్‌కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ కళాశాలలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వైస్ చైర్మన్ ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాశరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కళాశాల సెక్రటరీ కరెస్పాండెన్స్ శిద్దా హనుమంతరావు, చైర్మన్ శిద్దా వెంకటేశ్వరరావు, చైర్మన్ ఇస్కాల చినరంగమన్నారు, వైస్ చైర్మన్ శిద్దా సూర్య ప్రకాశరావు, కళాశాల ట్రెజరర్ శిద్దాభరత్, కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపల్స్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, రమేష్‌బాబు పాల్గొని పూజ నిర్వహించి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భముగా ట్రెజరర్ శిద్దా భరత్ మాట్లాడుతూ సంవత్సరములో రెండు జాతీయ పండుగల ప్పుడు మాత్రమే దేశసేవచేసిన వారిని స్మరించుకోవడం కాకుండా ప్రతి విద్యార్థి మంచి విద్యార్థిగా ఎదుగుతూ కొంత సమయాన్ని ఖచ్చితముగా సోషల్ సర్వీసెస్ కొరకు కేటాయించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమములో భాగంగా చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నార్ మాట్లాడుతూ నేడు సమాజములో విద్యార్థులు చాల పోటీ తత్వాన్ని ఎదుర్కొనే విధముగా తయారు కావాలన్నారు. విద్యార్థులకు సెక్రెటరీ చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. అనంతరము విద్యార్థులకు అధ్యాపకులకు మిఠాయిలు పంచిపెట్టారు.



## ఎస్ఎస్‌యన్‌లో జెండా ఆవిష్కరణ

**ఒంగోలుకలెక్టరేట్, ప్రభాతవార్త**

స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ముంగమూరు రోడ్లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాతీయ జెండా మన దేశ స్వాతంత్రానికి, ఐక్యతకు, గౌరవానికి ప్రతీక అని, త్రివర్ణ పతాకం లోని కాషాయం ధైర్యం, తెలుపు శాంతి, ఆకుపచ్చ అభివృద్ధి మరియు సస్యశ్యామలత కి ప్రతీకలనీ, మధ్యలో ఉండే అశోక చక్రం ధర్మం,న్యాయం, నిరంతర పురోగతినిసూచిస్తుందని, విద్యార్థులు దేశభక్తి, జాతీయ సమైక్యత, క్రమశిక్షణను పెంపొందించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎన్‌సిసిఇప్రోగ్రామ్ అధికారులు శ్యామల, సౌజన్య, నిరుష మరియు వైస్ ప్రిన్సిపల్ టి. రాజ శేఖర్ రెడ్డి,శ్రీకాంత్ అధ్యాపకులు అంజయ్య, రాయుడు, పి. ఖాజపీర్, పి. గఫూర్, రాజశేఖర్, పాల్గొన్నారు.



## లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఆధ్వర్యంలో ఆలూరు జెడ్‌పి హైస్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌యం, ఉపాధ్యాయులు సిబ్బందిని కలిసి వారితో ఆత్మీయంగా మమేకమై, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు తరఫున పాఠశాలలోని 35 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు వెంకటశివ అందించారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ మరియు పాఠశాల సిబ్బంది మొత్తానికి స్నాక్స్ లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు తరఫున అందించడం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ బాలాజీ నాయక్, కిరణ్మయి, సెక్రటరీ కోటా సతీష్ కుమార్, ట్రెజరర్ డాక్టర్ ఈ. శ్రీనివాసరావు, వెంకట్ శివా, కిషోర్ కుమార్, ప్రసన్న, క్లబ్‌సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంఈఓ కాలేషావలి

**జె. పంగులూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఒంగోలు లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో మంత్రివర్యులు డోలా. బాల వీరాంజనేయ స్వామి నుండి జిల్లా ఉత్తమ మండల విద్యాశాఖాధికారి1 గా ప్రశంసా పత్రాన్ని శనివారం అందుకుంటున్న విద్యాశాఖ అధికారి ఎస్.కె కాలేషావలి. ఈ సందర్భంగా ఎస్.కె కాలేషావలి మాట్లాడుతూ ఈ పురస్కారం మరింత బాధ్యతాయతంగా విధులు నిర్వహించేలా దోహదపడుతుందని, మంత్రి డోల.బాల వీరాంజనేయ స్వామి, ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జెసి. కల్పనా కుమారి,అద్దంకి ఆర్డిఓ విజయ జ్యోతివారి సమక్షంలో ప్రశంసా పత్రాన్ని అందుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తాసిల్దార్ పి. సింగారావు, ఎంపీడీవో కె.స్వరూప రాణి, ఎంఈఓ-2 జి. వీరాంజనేయులు, పలు గ్రామాల నాయకులు తదితర అధికారులు అభినందనలు తెలియజేశారు.



## వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెపలు: తాసిల్దార్ పి.సింగారావు

**జె.పంగులూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

ఎందరో మహానుభావుల ధన ప్రాణ త్యాగాలతో స్వాతంత్రం సిద్ధించిందని తాసిల్దార్ పి.సింగారావు అన్నారు. మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో 80వ స్వతంత్ర దినోత్సవాన్ని పరిష్కరించు కొని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పి. సింగారావు కార్యాలయ సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పీసంగారావు మాట్లాడుతూ ఎంతోమంది స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితాలతో మన దేశానికి వచ్చిందని, స్వతంత్రాన్ని దేశ ప్రజలంతా శాంతి సమానత్వం సమైక్యతతో జీవిస్తూ కాపాడుకోవాలని, జాతి నేతలను స్మరించుకుంటూ వారు చూపిన మార్గంలోనే దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలలోను, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాల వద్ద, కోటపాడు, కొండమంజులూరు, గ్రామ సచివాలయాలలో స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ గోగుల వీరాంజనేయులు, చింతల సహదేవుడు, పంచాయతీ సెక్రటరీ వినయ్ పాల్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజారావు, సచివాలయ సిబ్బంది, పంగులూరు మండల టిడిపి కార్యాలయం వద్ద మండల పార్టీ కన్వీనర్ రావుల రమేష్ బాబు, 9వ క్లస్టర్ ఇంచార్జి కుక్కపల్లి ఏడుకొండలు, ముప్పవరం సచివాలయంలో తాసిల్దార్ సింగారావు, గరిమిడి జగన్మోహనరావు, కుక్క పల్లి ఏడుకొండలు సొసైటీ చైర్మన్ అల్లం నేని స్వామి, సింగయ్య, వీరాంజనేయులు, జాతీయ జెండా ఎగరవేసే గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు గ్రామస్తులకు సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు.



## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**అద్దంకి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, అద్దంకి యూనిట్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పెన్షన్ పితామహుడు నకార విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంఘ అధ్యక్షులు నర్రా గోపాలరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా స్థానిక సబ్ ట్రెజరీ అధికారి అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మానందం, ఉపాధ్యక్షులు మక్కెన వెంకటేశ్వర్లు, అద్దంకి యూనిట్ కార్యదర్శి నిమ్మరాజు నాగేశ్వరరావు, కోశాధికారి వారణాసి రఘురామశర్మ, మొరవినేని సర్వేశ్వరరావు, పెండ్యాల అంకయ్య, యోగయ్య, కందికంటి సత్యం, మలాది శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, కోట అంజమ్మ, కొలసనకోట తారకరామారావు, జయరాణి, వర్యం సీతారామ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



## రాతి ముఖమండపానికి విరాళం

**అద్దంకి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖమండప కట్టుబడి నిమిత్తం ఒంగోలుకు చెందిన కారుసాల తాతారావు వారి జ్ఞాపకార్థం ధర్మపత్ని అరుణ, రూ. 100,116లు విరాళము పాలక మండలి అధ్యక్షుడు చుండూరి మురళీ సుధాకర్ రావుకి అందజేశారు. దాతలకు స్వామివారి తీర్థ ప్రసాదములు , స్వామి వారి చిత్రపటం ఇచ్చి అర్చకులు ఆశీర్వచనములు అందజేశారు. శనివారం సందర్భంగా స్వామి వారికి పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.



## చిన్నారికి చింతలపూడి అశీస్సులు

**అద్దంకి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

సోము పరమేశ్వర రెడ్డి, సాయి కుమారీల మనుమరాలు, సుభాష్ రెడ్డి, లావణ్యల కుమార్తె సాన్వి మొదటి పుట్టిన రోజు సందర్భంగా అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ చిన్నారికి అశీస్సులు అందజేశారు.



## మెరిట్ విద్యార్థులకు రోటరీ ఆధ్వర్యంలో నగదు బహుమతులు

**అద్దంకి, ఆగస్టు 15, ప్రభాతవార్త**

అద్దంకిలోని ప్రకాశం ప్రభుత్వ బాలుర పాఠశాలలో 10వ తరగతిలో మెరిట్ విద్యార్థులకు 15వేలు, బాలికల పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు 25వేలు, నగదును 80 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో నగదు బహుమతులను దాతలు చిన్ని వెంకట బాపిశెట్టి, బత్తుల రాజశేఖరరెడ్డి, ఎంవి రంగారావు, చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, గాలి భరద్వాజ్, ఎం. రఘునాథ్, కె. శ్రీనివాసరావు, కొటికలపూడి భాస్కర్ సౌజన్యంతో అందజేశారు. అదే విధంగా గాజులపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాల, బాలికలకు విద్యా విషయిక సామాగ్రి, పెన్స్, స్కేల్స్, పెన్సిల్స్, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో రోటరీ బాధ్యులు పాల్గొన్నారు.



## ఉద్యానవన శాఖ అధికారికి ఉత్తమ అవార్డు

**అద్దంకి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

అద్దంకి డివిజన్‌లో పనిచేస్తున్న ఉద్యానవన శాఖ అధికారిని ఎన్.దీప్తికి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ అధికారిగా జిల్లా అధికారులు, జిల్లా మంత్రి చేతుల మీదగా అవార్డు అందుకున్నారు.



## చిన్నకొత్త గ్రామ ఉద్యానవన సహాయకురాలికి ఉత్తమ అవార్డు

**అద్దంకి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

మండలంలోని చిన్నకొత్త పల్లి గ్రామంలో ఉద్యానవనశాఖలో సహాయకురాలిగా పనిచేస్తున్న శ్రీలక్ష్మికి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలో ఉత్తమ సహాయకురాలిగా అవార్డు అందుకున్నారు.



## వైసిపి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అద్దంకి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

అద్దంకిలోని వైసిపి కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ జాతీయ జెండాను అవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గాన్ని అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పేదవానికి వైద్యం అందుబాటులో వుండే విధంగా 100పడకల ఆసుపత్రిని సాధించడం, నాణ్యమైన విద్య, ప్రతిఇంటికి మంచినీరు, రోడ్ల వసతి, డ్రైనేజి వ్యవస్థ అందుబాటులో తీసుకొనిరావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వున్నారు.



## టిడిపి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**అద్దంకి, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

పట్టణంలోని పోతురాజుగండి రోడ్డులో గల టిడిపి కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## నేషనల్ బిల్డర్ అవార్డుకుఎంపికైన డాక్టర్ మీరావలి షేక్

**కొరిసపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

మండలంలోని మేదరమెట్లకు చెందిన డాక్టర్ మీరావాలి షేక్ కు పంజాబ్ కు చెందిన ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్గనైజేడ్ రీ సెర్చ్ సంస్థ ప్రతిష్టాత్మమైన నేషనల్ బిల్డర్ అవార్డును అందించింది. ఆగస్టు 15 భారతదేశ 80వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ మీరా వలికి ఈ అవార్డును అందించారు. విద్యా రంగానికి ఆయన అందించిన విశిష్ట సేవలు, విలువైన కృషి, ప్రతిభ, సాధించిన విజయాలకు గుర్తింపుగా ఈఅవార్డు ఆయనకు లభించింది. ఆయనను గ్రామంలోనిఇస్లాం పేటకు చెందిన వారు, మేదరమెట్ల గ్రామ ప్రజల కూడా అభినందించారు.



## ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**కొరిసపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

భారతదేశ 80 స్వతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని కొరిసపాడు, రావినూతల, పమిడిపాడు ,బొడ్డువానిపాలెం సచివాలయాలతో పాటు మిగిలిన అన్ని సచివాలయాలలో ని గ్రామాల ప్రజలు శనివారం ఘనంగా ,ఉత్సాహంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన కొరిసపాడు లోని మండల కార్యాలయంలో ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి ,తహసిల్దార్ జి వి సుబ్బారెడ్డి,ఎంపీడీవో రాజ్యలక్ష్మి లతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు జడ్పీటీసీ తుల్లూరి వెంకటరమణ, మండల టిడిపి అధ్యక్షుడు చింబోతుల సత్యనారాయణ, సాదినేని మస్తానరావు, కొరిసపాడు పీఎసిఎస్ అధ్యక్షుడు మున్నంగిసుబ్బారెడ్డిలతో పాటు, మండల కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బెస్ట్ ఎంపీడీవోగా ఎంపికైన కొరిసపాడు ఎంపీడీవో రాజ్యలక్ష్మి

**కొరిసపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త :**

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు కొరిసపాడు ఎంపీడీవో రాజ్యలక్ష్మి బెస్ట్ ఎంపీడీవో అవార్డుకు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో ఆగస్టు 15 శనివారం నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆమెకు అందించారు. బెస్ట్ ఎంపీడీవో గా ఎన్నికైన రాజ్యలక్ష్మిని ఎంపీపీ సాధినేని ప్రసన్న కుమారి, తహసిల్దార్ జి వి సుబ్బారెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చింబోతుల సత్యనారాయణ, సాధినేని మస్తానరావు లతోపాటు, మండల కార్యాలయ సిబ్బంది అభినందించారు.



16-8Pg5_16-8Pg5.qxd 15/Aug/26 11:15 PM Page 1



# ప్రధాని చెప్పిన 'సప్తధార'లు ఇవీ..

## ఏడు లక్ష్యాలతో దేశ అభివృద్ధికి వడివడిగా అడుగులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** సప్తధార శక్తి సామర్థ్యాలతో దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తామన్న ప్రధానిమోడీ భారతావనికి నూతన వేగం అందిస్తామని, సరికొత్త లక్ష్యాలను సాధించి, వాటిని అధిగమించేలా శక్తివంతం చేస్తామన్నారు. యువతలో ఉన్న అపార సామర్థ్యాలను దేశ నిర్మాణం కోసం పూర్తిగా వినియోగిస్తామన్నారు. యువత ప్రతిభ, ఉత్సాహం, శక్తిని ఏకం చేసి బలమైన, మరింత అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే దిశగా మళ్లిస్తామని మోడీ ప్రకటించారు. తయారీ రంగం, రైతాంగం, సాంకేతికత, గతి శక్తి, రక్ష శక్తి, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్ పవర్ అనే ఏడు ధారల సాయంతో దేశాన్ని స్వయం సమృద్ధం చేస్తామన్నారు. దేశ ప్రగతికి తయారీ రంగాన్ని భారత భవిష్యత్తుకు గ్రోత్ ఇంజిన్‌గా అభివర్ణించిన ప్రధాని మోడీ తయారీ రంగానికి ఊతమివ్వాలని పిలుపునిచ్చారు. మనకు విడి భాగాలతోపాటు పూర్తి స్థాయి ఉత్పత్తులు కూడా కావాలన్న ప్రధాని ప్రపంచ సప్లయ్ చైన్‌లో భారత్ కేంద్ర బిందువుగా మారాలని పిలుపునిచ్చారు. సప్తధారలో రెండో ధారగా వ్యవసాయం, ఆహార శుద్ధి రంగాన్ని ప్రధాని మోడీ అభివర్ణించారు. ఈ దిశలో మనం ముందుకెళ్లాలన్న ప్రధాని ఇప్పుడు ప్రపంచ మార్కెట్లు మన రైతులకు తెరిచి ఉన్నాయన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల అతిపెద్ద మార్కెట్లు సైతం మనకు అందుబాటులోకి వస్తున్నాయని మనం వాటిని చేరుకోవాలన్నారు. పొలం నుంచి ఎగుమతి మార్కెట్‌కు మన ఉత్పత్తులను మళ్లించాలన్నారు. మన సంప్రదాయ ఆహారం, మిల్లెట్స్, సుంగధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలు అంతర్జాతీయ బ్రాండ్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. మూడో సప్తధారగా టెక్నాలజీ, ఆవిష్కరణలు అని పేర్కొన్న మోడీ డేటా సెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త టెక్నాలజీల యుగం నడుస్తోందన్నారు. ఈ టెక్నాలజీల హబ్‌గా భారత్ మారాలని పిలుపునిచ్చారు. యుపిఐని ప్రవేశపెట్టడం ద్వారా మన సామర్థం ఏంటో మనకు తెలిసిందన్నారు. మేడిన్ ఇండియా 6జీ దేశమంతటా చేరాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. యుపిఐ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాతోపాటు నెక్స్ట్ జనరేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీలో మనం మరో పెద్ద అడుగు వేయాలన్నారు. దేశవ్యాప్తంగా వేగవంతమైన కనెక్టవిటీని పెంపొందించాలన్న ప్రధాని వ్యాపార రంగానికి ఊతం ఇవ్వడం కోసం కొత్త రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. సప్తధారల్లో రక్షణ కూడా భాగమన్న ప్రధాని రక్షణ ఉత్పత్తుల తయారీ, రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించాలన్నారు. డ్రోన్ టెక్నాలజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన ప్రధాని డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ టెక్నాలజీ భారత్ మరింత పెట్టుబడులు పెడుతుందన్నారు. గ్రీన్ ఎనర్జీని ఆరో ధారగా పేర్కొన్న ప్రధాని దేశంలో కాలుష్యం తగ్గించడం కోసం గ్రీన్ టెక్నాలజీ రంగంలో పెద్ద ఆవిష్కరణలకు పిలుపు నిచ్చారు. భారత సాఫ్ట్ పవర్‌ను ఏడో ధారగా ప్రకటించిన ప్రధాని యోగా, చేతివృత్తులు, సినిమా, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, సృజనాత్మక రంగాన్ని సాఫ్ట్ పవర్‌కు ఉదాహరణగా పేర్కొన్నారు. పెద్ద స్థాయిలో అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే సామర్థం భారత్‌కు ఉందన్న ప్రధాని దేశంలో అనేక జాతీయ పార్కులు, మ్యూజిక్ కన్సెర్ట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ, ఇతర ఆకర్షణీయ ప్రదేశాలు ఉన్నాయన్నారు.

# దిమాగీ నక్సల్స్‌తో జాగ్రత్త...

## యువతకు ప్రధాని మోడీ హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీజాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ దిమాగీ నక్సల్స్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో ఆయుధాలు పట్టిన నక్సలిజాన్ని విజయవంతంగా నిర్మూలించామని, సాయుధ నక్సల్స్ కనుమరుగైనా దిమాగీ నక్సల్స్ మిగిలి ఉన్నారని ప్రధాని అన్నారు. దిమాగీ నక్సల్స్ ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని, సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ప్రధాని మోడీ తెలిపారు. మనం వారిని గుర్తించి ఏకాకిని చేయాలని మోడీ సూచించారు.

3,500 మందికి పైగా భద్రతా సిబ్బంది నక్సలిజం పోరాటంలో అమరులయ్యారని, ఇది యుద్ధాల్లో ప్రాణాలు కోల్పోయిన వారికంటే ఎక్కువని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోడీ పిలుపునిచ్చారు. నేను అందరినీ ఒక సాయం చేయాలని అడుగుతున్నాను. జనగణన విషయంలో ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో మీరు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దు కుంటాయి.

దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోడీ పేర్కొన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోడీ యువతకు తీపి కబురు చెప్పారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సదుపాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. గడిచిన కొన్నేళ్లలో దేశంలో 650కి పైగా కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జాతీయ విద్యా విధానం ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాలు కూడా భారత్‌లోకి వస్తున్నాయని, మన యువత స్వదేశంలోనే విదేశీ డిగ్రీలు పొందే అవకాశం లభించిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు.



# యుద్ధ నౌకలతో హర్మూజ్‌ను స్వాధీనం చేసుకోలేరు

## ట్రంప్‌కు ఇరాన్ కౌంటర్

**టెహ్రాన్, ఆగస్టు 15:** హర్మూజ్ జలసంధిపై పూర్తి నియంత్రణ అమెరికాదేనని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. జలసంధి ఎప్పటికీ తమ నియంత్రణలోనే ఉంటుందని.. దానిని ఎవరూ ఆక్రమించుకోలేరని పేర్కొంది. హర్మూజ్‌ను మూసి ఉంచాలా? తెరవాలా? అనేది తమ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ తెలిపారు. యుద్ధ నౌకల మోహరింపు ద్వారా జలసంధిని స్వాధీనం చేసుకోలేరని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. అగ్రరాజ్యం తన భ్రమలను విడిచిపెట్టి.. ఓటమిని అంగీకరించే వరకు హర్మూజ్‌పై ఇరాన్ దిగ్బంధనాన్ని అమలు చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. తాము బెదరింపులకు భయపడబోమని.. సైనిక ప్రదర్శనలకు లొంగబోమని స్పష్టం చేశారు. హర్మూజ్ ద్వారా నౌకలు స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నాయని అమెరికా చెబుతున్న మాటల్లో నిజంలేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే.. జలసంధి పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందన్నారు. తమ సాయుధ దళాల అనుమతి లేకుండా ఏ వాణిజ్య నౌక కూడా ఈ మార్గంలో ప్రయాణించబోదని స్పష్టం చేశారు. హర్మూజ్ విషయంలో అమెరికా తప్పుడు అంచనాలు వేస్తోందన్నారు.

**డొనాల్డ్ ట్రంప్ ఏమన్నారంటే..?**

యుద్ధంలో ఇరాన్‌ను ఓడిస్తామని.. ఆ దేశం ఓటమిని చవిచూసినతర్వాత హర్మూజ్‌ను అమెరికా భూభాగంగా ప్రకటిస్తామని శనివారం జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశంవద్ద అణ్వాయుధ సామర్థ్యం ఉండడం ఎప్పటికైనా ప్రమాదమేనని.. దానిని నాశనం చేయాలనే లక్ష్యంతో యుద్ధానికిదిగినట్లు వెల్లడించారు.

# భారత్-అమెరికా సంబంధాలు మరింత బలోపేతం

## యుఎస్ విదేశాంగమంత్రి మార్కో రూబియో



**వాషింగ్టన్, ఆగస్టు 15:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలిపారు. భారత్-అమెరికా సంబంధాలు మునుపెన్నడూ లేనంత బలంగాఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యమే ఇందుకు కారణమని చెప్పారు. రక్షణ, ఇంధన భద్రత, కీలక ఖనిజాలు, కృత్రిమ మేధ, అంతరిక్షం, వాణిజ్య రంగాల్లో ఇరు దేశాల సహకారం మరింత విస్తరిస్తోందని తెలిపారు. భారత్, అమెరికా ప్రజల మధ్య ఉన్న స్నేహం ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాదిగా నిలుస్తోందని రూబియో పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం కేవలం రెండు దేశాల ప్రయోజనాలకే పరిమితం కాదని, అంతకు మించి విస్తరించి ఉందని స్పష్టం చేశారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఢిల్లీతో పరస్పర సహకారానికి వాషింగ్టన్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భవిష్యత్తులోనూ భారత్‌తో కలిసి పనిచేసేందుకు అమెరికా ఎదురుచూస్తోందని తెలిపారు. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్.. భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇరు దేశాల మధ్య స్నేహ బంధం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సింగపూర్ ప్రభుత్వం భారత్‌తో తమకున్న వ్యూహాత్మక, ఆర్థిక బంధాన్ని గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా ప్రత్యేక సందేశాన్ని విడుదల చేస్తూ.. ఇరు దేశాల మధ్య డిజిటల్ కనెక్టివిటీ, గ్రీన్ ఎనర్జీ, రక్షణ రంగాల్లో భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించింది.

# పోటీ పరీక్షార్థులకు ఆన్‌లైన్ ఉచిత కోచింగ్

## జనగణనలో అందరూ భాగస్వాములు కావాలి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వేదికగా ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ యువతకు కీలక ప్రకటన చేశారు. దేశంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రకటించారు. కోచింగ్ సెంటర్లకు వెళ్లేందుకు మధ్యతరగతి, పేద కుటుంబాలు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్న ప్రధాని మోడీ వారిపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు పోటీ పరీక్షల కోచింగ్ కోసం కుటుంబాలు రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆ భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. చదువుల కోసం యువత వారి కుటుంబాలకు దూరంగా వెళ్లాల్సిన పరిస్థితి కూడా తగ్గాలని అభిప్రాయపడ్డారు. దేశంలో ఇప్పటికే ఉన్న డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకుని ఫ్రీ ఆన్‌లైన్ కోచింగ్ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, విద్యావేత్తల సేవలను ఈ ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ కోసం ఉపయోగించుకో నున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు నాణ్యమైన విద్యా వనరులను అందుబాటులోకి తీసుకురావడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశంగా ఆయన ప్రసంగంలో వివరించారు. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో యువత చురుకుగా భాగస్వాములు కావాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు.

## సిజెపి చీఫ్ ఇన్‌స్టాకు అంతరాయం..

# ఎగసిన దుమారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** కాక్రోచ్ జనతా పార్టీకి చెందిన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ శనివారం కొద్దిసేపు నిలిచిపోయింది. ఈ విషయాన్ని సిజెపి ఫౌండర్ అభిజీత్ దీప్కే తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా వెల్లడించారు. సిజెపి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నిలిపివేయడాన్ని పిరికిపంద చర్యగా అభిజీత్ దీప్కే వర్ణించారు. అయితే, కొంతసేపటి తర్వాత అకౌంట్ తిరిగి ప్రారంభమైంది. ఈ అంశంపై దీప్కే స్పందించారు. సిజెపి అకౌంట్ నిలిచిపోవడానికి సంబంధించిన స్క్రీన్ షాట్లను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. ఆయనతోపాటు సిజెపి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం 6.16 గంటలకు సిజెపి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నిలిచిపోయింది. దీనిపై ఫిర్యాదు చేయడంతో 6.45 గంటలకు ఖాతా తిరిగి పునరుద్ధరించారు. భారత స్వాతంత్ర్య దినం రోజున తమ గొంతు నొక్కే ప్రయత్నం జరిగిందని, ఇలాంటి చర్యలకు తాము భయపడబోమని దీప్కే ప్రకటించారు. ఇది పిరికిపందలు చేసిన చర్యగా అభివర్ణించారు.

# మహిళను హత్యచేసి వన్యమృగాలకు ఆహారం

## ఏడువేల కిలోమీటర్లు ఛేదించి అరెస్టుచేసిన పోలీసులు

**జైపూర్, ఆగస్టు 15:** రాజస్థాన్‌లో షాబాజ్ అనే వ్యక్తి ముస్కాన్ అనే మహిళను హత్య చేసి ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు ఆమె మృతదేహాన్ని అడవి మృగాలకు ఆహారంగా వేశాడు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగాఉన్న షాబాజ్ ఖాన్‌ను రాజస్థాన్ పోలీసులు సుమారు ఏడు వేల కిలోమీటర్లు వెంబడించి బీహార్‌లో అరెస్ట్ చేశారు. జూన్ 22న ముస్కాన్ దారుణహత్యకు గురైంది. షాబాజ్ ఖాన్,అతని సహచరుడుకలిసి ముస్కాన్‌ను రాంపుర కొండప్రాంతంలో హత్య చేశారు. అక్కడ ఆమె తలపై రాళ్లతో కొట్టి చంపారు. అనంతరం మృతదేహాన్ని క్రూర మృగాలు తినివేస్తే ఆనవాళ్లు కూడా మిగలవనే దురాలోచనతో సమీపంలోని ఒక జంతువుల గుహవద్ద పడేశారు. అయితే మృతదేహం పూర్తిగాధ్వంసం కాకముందే పోలీసులుదానిని స్వాధీనంచేసుకున్నారు. అప్పటికే మిస్సింగ్‌కేసు పెట్టిన కుటుంబసభ్యులు అది ముస్కాన్ మృతదేహంగా నిర్ధారించారు.

# ఎర్రకోటవద్ద వందేమాతరం ఆలాపన చరిత్రాత్మకం



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** చరిత్రాత్మక ఘటన చోటుచేసుకున్నది. వందేమాతరం గేయాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారంపూర్తి స్థాయిలో ఆ గీతాన్ని పాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ గేయాన్ని పాడడం ఇదే మొదటిసారి. వందేమాతరం గీతాన్ని రాసి 150 యేళ్లు పూర్తి అవుతోంది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం కీలక పాత్ర పోషించింది. దేశ ప్రజల్లో ఆ పాట జాగృతి నింపింది. ప్రధాని మోడీ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత ఎర్రకోటపై వందేమాతర గీతం ప్రతిధ్వనించింది. తొలుత 21 గన్ సెల్యూట్ చేశారు. 1721 ఫీల్డ్ బ్యాటరీ సెర్మోనియల్ గ్రూపు ఈ సెల్యూట్ నిర్వహించారు. 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్ వాడారు. ఆర్మీ బ్యాండ్ ద్వారా వందేమాతరాన్ని ఆలపించారు. ఎర్రకోట వేదికపై రెండు ఎంఐ17 హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. ఓ హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని మోసుకెళ్లింది. మరో హెలికాప్టర్ వందేమాతరం గీతం రాసిన జెండాను తీసుకెళ్లింది. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటిసారి వందేమాతరం గీతాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు.

# మోడీ హగ్ సెటైర్లకు బిజెపి కౌంటర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని విమర్శించే క్రమంలో, ప్రధాని నరేంద్రమోడీ విదేశాధినేతల్ని ఆలింగనం చేసుకోవడంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విదేశీ నేతల్ని కౌగిలించుకోవడం ఎలాంటి విదేశాంగ విధానం అని ప్రశ్నించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌ను కౌగిలించుకుని, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనిని ప్రస్తావిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల వ్యవహారం తిరిగి కాంగ్రెస్‌కే ఎదురుదెబ్బగా మారింది. బిజెపి నేతలు ఇందిరాగాంధీ గతంలో విదేశీ నేతల్ని ఆలింగనం చేసుకున్న ఫోటోలను షేర్ చేస్తున్నారు. తాజాగా బిజెపి ఎంపీ నిషికాంత్ దూబే తన ఎక్స్ అకౌంట్లో నెహ్రూకు సంబంధించిన పలు పాత ఫోటోలను పోస్ట్‌చేశారు. నా లైబ్రరీలోని నెహ్రూగాంధీ కుటుంబానికి సంబంధించిన ఓ పుస్తకంలోని కొన్ని అయితే, దూబే వీటిని నెహ్రూ కిస్ ఫోటోలని నేరుగా పేర్కొననప్పటికీ, నెహ్రూ మహిళలతో సన్నిహితంగా ఉన్నట్లు చూపించే ఉద్దేశంతోనే వాటిని పోస్ట్ చేసినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దీనిపై కాంగ్రెస్ ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ స్పందిస్తూ నెహ్రూ ఫోటోలు అసలు సందర్భం నుంచి విడదీసి తప్పుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక ఫోటోలో నెహ్రూ సోదరి విజయలక్ష్మి పండిట్ ఆయన చెంపపై ముద్దు పెడుతున్నారని, మరో ఫోటోలో ఆయన మేనకోడలు నయనతార సహగల్ ఉన్నారని ఆమె వివరించారు. 1962 మార్చిలో తీసిన మరో ఫోటోలో హోలీ సందర్భంగా జాక్వెలిన్ కెన్నెడీకి నెహ్రూ రంగులు పూస్తున్నట్లు ఉందని సుప్రియా శ్రీనేత్ తెలిపారు. క్రియేటివ్ కాంగ్రెస్ కార్య క్రమంలో రాహుల్ గాంధీ, సందీప్ దీక్షిత్‌లు ఆలింగనం చేసుకుని ప్రధాని మోడీపై వ్యంగ్యంగా స్పందించారు.

ఈ సమయంలోనే సందీప్ దీక్షిత్, రాహుల్ గాంధీతో నన్ను మెలోనీ అనుకోలేదుగా? అని ప్రశ్నించగా, రాహుల్‌గాంధీ నేను ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదని బదులిచ్చారు. దీని తర్వాత బిజెపి ఇందిరా గాంధీఫిడెల్ క్యాస్ట్రో, ఇందిరా గాంధీయాసర్ అరాఫత్ ఫోటోలను కూడా షేర్ చేసింది. నెహ్రూ తన సోదరి విజయలక్ష్మి పండిట్, మేనకోడలు నయనతార సహగల్, అమెరికా మాజీ ప్రథమ మహిళ జాక్వెలిన్ కెన్నెడీతో ఉన్న చిత్రాలు ఉన్నాయి.

# ప్రధానిమోడీ ఐర్లాండ్ పతాకం ధరించారంటూ కాంగ్రెస్ సెటైర్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ధరించిన దుస్తులు ఇప్పుడు రాజకీయ దుమారానికి దారితీశాయి. ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే సమయంలో ఆయన ధరించే ప్రత్యేక శైలితో కూడుకున్న దుస్తులు, వైవిధ్యంగా కనిపించే తలపాగాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమోతుంటాయి. ఈసారి మాత్రం దీనికి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రధాని మోడీ ధరించిన జాకెట్‌పై అలంకరించిన పాకెట్ స్క్వేర్స్‌లో కనిపించిన జాతీయ పతాకం అమరిక ఇప్పుడు తీవ్ర వివాదానికి కేంద్రబిందువు అయింది. ప్రధాని మోడీ జాతీయజెండాను తలకిందులుగా అమర్చుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ఘాటు విమర్శలు గుప్పించింది. ఈ విమర్శలకు మరింత ఆజ్యం పోసింది. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలుపు రంగు కుర్తాపైజామాతో పాటు చాక్లెట్ బ్రౌన్ కలర్ స్లీవ్‌లెస్ జాకెట్, సాంప్రదాయ తలపాగాలను ధరించారు. ఈ జాకెట్‌పై ఆకుపచ్చ, తెలుపు, కాషాయం రంగులలో ఉన్న మూడు జేబు రుమాళ్లను అమర్చారు. సాధారణంగా భారత జాతీయ జెండా పైభాగంలో కాషాయం, మధ్యలో తెలుపు, దిగువన ఆకుపచ్చ రంగులు ఉంటాయి. దీనికి భిన్నంగా మొదట ఆకుపచ్చ రంగు, ఆ తర్వాత తెలుపు, చివర్లో కాషాయ రంగుతో తలకిందులుగా కనిపించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు పవన్‌ఖేరా. ఆయన వేసుకున్న పాకెట్ స్క్వేర్ రంగులు, దాని అమరికను తప్పుపట్టారు. ప్రధాని మోడీ మన దేశ మువ్వన్నెల పతాకాన్నికాకుండా ఐర్లాండ్ జాతీయ పతాకాన్ని ధరించారని ఆరోపించారు. ప్రధాని మోడీధరించిన జాతీయ పతాకం కూడా కుడి నుంచి ఎడమవైపుగా అమర్చినట్లు ఉందని పవన్ ఖేరా సెటైర్లు వేశారు. పైగా అది ఐర్లాండ్ జాతీయ పతాకాన్ని పోలిఉందని, ప్రధాని మోడీ ఆ దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నట్లుగా అనిపిస్తోందని తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో సెటైర్లు వేశారు.



# భారీ వర్షాలకు ఈశాన్య అరుణాచల్ అతలాకుతలం

**ఇటానగర్, ఆగస్టు 15:** అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. వేర్వేరుగా జరిగిన ఈ ఘటనల్లో నలుగురు చనిపోగా, ఐదుగురు సైనికులు గల్లంతయ్యారు. ఆ రాష్ట్రంలోని అప్పర్‌సుబన్‌సిరి జిల్లాలోని కియోజరింగ్‌బయాచింగ్ రోడ్డు మలుపు ప్రాంతం, దిబంగ్ లోయ జిల్లాలో ఈ ఘటనలు జరిగాయి. పసుపానీ ఆర్మీ క్యాంపులోని రెండు షెల్టర్లు కొట్టుకుపోయాయి. ఐదో గ్రెనేడియర్‌కు చెందిన ఏడుగురు జవాన్లు కొట్టుకుపోయారు. ఇద్దరిని రక్షించగా, ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైనవారిని హవల్దార్ ఉపేందర్, ఆర్మీ సిబ్బంది కుందన్, వినోద్, ఆదిత్య, సముందగా గుర్తించారు. ఐదో గ్రెనేడియర్, ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ 58వ బెటాలియన్, జనరల్ రిజర్వ్ ఇంజినీర్ ఫోర్స్‌కు చెందిన ఆర్‌సిసి, అరుణాచల్‌ప్రదేశ్ పోలీసులు, వలంటీర్లు సహాయక చర్యలు చేపట్టారు. అప్పర్‌సుబన్‌సిరి ప్రాంతంలో విరిగిపడిన కొండచరియల శిథిలాల కింద పలువురు కూరుకుపోయారు. టాడు బాకి, తాజి రాయ్, మర్కోష్ బసుమతారి, బాబుల్ అలీ మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు.

# సంక్షిప్త వార్తలు

## నేడు ప్రత్యేక పూజలకోసం తెరుచుకోనున్న శబరిమలై



**పతనంతిట్ట, ఆగస్టు 15:** శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారంనుంచి తెరుచుకోనుంది. చింగం మాసం పూజల కోసం ఈ ఆలయాన్ని తెరుస్తున్నట్లు ట్రావన్‌కోర్‌దేవస్వోమ్ బోర్డు వెల్లడించింది. సాయంత్రం ఐదు గంటలకు ఆలయ ప్రధాని పూజారి ఆలయ తలుపులను తెరుస్తారు. తరువాత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 17వ తేదీ ఉదయం ఐదు గంటల నుంచి భక్తులకు దర్శనం అవకాశం కల్పించనున్నారు. ప్రసిద్ధి చెందిన శబరిమల ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయం ఆదివారం సాయంత్రం సరిగ్గా 5 గంటలకు తెరుచుకోనుంది.

## ఉగ్ర సంస్థలతో లింకులు: బెంగళూరులో ఒకరి అరెస్టు

**బెంగళూరు, ఆగస్టు 15:** అఫ్ఘానిస్థాన్ కేంద్రంగా నడుస్తోన్న ఉగ్రమూకతో సంబంధం ఉన్న అసఫూల్ మాలిక్ అనే యువకుడిని బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) సభ్యుడితో కలిసి, ఆ సంస్థలో చేరడానికి ప్రయత్నిస్తున్నట్లు గుర్తించారు. అనుమానాస్పద ఆన్‌లైన్ కార్యకలాపాలపై సమాచారం అందడంతో అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన అసఫూల్ మాలిక్ బెంగళూరులో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా ఉగ్రవాద సంస్థలతో లింకులు బయటపడ్డాయి.

## విద్యుత్ తీగ తగిలి కరెంట్‌షాక్, టీచర్ మృతి

**భువనేశ్వర్, ఆగస్టు 15:** ఒక స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల సమయంలో విషాద సంఘటన జరిగింది. జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఐరన్ పోల్‌కు విద్యుత్ వైర్ తగిలింది. దీంతో కరెంట్ షాక్‌తో టీచర్ మరణించగా, ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జెండా ఆవిష్కరణ స్టాండ్‌కు ఐరన్ పైపు అమర్చడానికి వారు ప్రయత్నిస్తున్నప్పుడు అనుకోకుండా పైనుంచి వెళ్తున్న విద్యుత్ లైన్‌కు అది తగిలింది. ఈ నేపథ్యంలో ఆ టీచర్, ముగ్గురు విద్యార్థులు విద్యుతాఘాతానికి గురయ్యారు.

## విద్యావ్యవస్థ లోపాలే నిరసనలకు కారణం: బాబారామ్‌దేవ్

**హరిద్వార్, ఆగస్టు 15:** విద్యార్థుల నిరసనలు, ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియపై యోగా గురువు రామ్‌దేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతోన్న నిరసనలు, గందరగోళం లాంటివి విద్య, ఉపాధి వ్యవస్థల్లో ఉన్న తీవ్రమైన లోపాలను సూచిస్తున్నాయని అన్నారు. పతంజలి యోగపీఠంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా రామ్‌దేవ్ మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలల్లో ఇప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు వీధుల్లోకి వస్తున్నారని బాబా రాందేవ్ అన్నారు.

## మద్యం కొన్నా, అమ్మినా 5 వేలు ఫైన్

**చెన్నై, ఆగస్టు 15:** దేశవ్యాప్తంగా యువతను యుతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్,మద్యం అలవాట్లను కట్టడిచేసేందుకు తమిళనాడులోని ఓ గ్రామం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. విజుంతమావడి గ్రామం తీసుకున్న నిర్ణయం దేశ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. తమిళనాడులోని విజుంత మావడి గ్రామంలో పెళ్లి కాని యువకులకు మద్యం విక్రయించడాన్ని నిషేధించారు అక్కడి పెద్దలు. ఈ రూల్స్‌ను అతిక్రమిస్తే రూ.ఐదువేల జరిమానా విధించనున్నట్లు తెలిపారు.

## కాశ్మీర్ ప్రజలు తిరుగాబుటు చేసేవారు: సిఎం ఒమర్

**శ్రీనగర్, ఆగస్టు15:** జమ్ముకశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ప్రత్యేక హోదాను రద్దు చేయకపోవడం, రాష్ట్ర హోదాను కేంద్రం తొలగించకపోయి ఉంటే పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె) ప్రజలు జమ్ముకశ్మీర్‌లో విలీనం కావడానికి తిరుగుబాటు చేసేవారని అన్నారు. శనివారం శ్రీనగర్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఒమర్ అబ్దుల్లా మాట్లాడారు. 1947లో పాకిస్థాన్ నుంచి దండెత్తి వచ్చిన గిరిజన దుండగులకు వ్యతిరేకంగా పోరాడి, భారతదేశంలో భాగం కావాలని ఎంచుకున్న కశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని పిఒకెలోని ప్రస్తుత పరిస్థితులు సమర్థిస్తున్నాయని తెలిపారు.

## పందిళ్లపల్లిలో జనసేన నాయకులతో చిలకలపూడి పాపారావు భేటీ

**చీరాల, ఆగస్టు 15, (ప్రభాతవార్త**



అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు శనివారం సాయంత్రం పందిళ్లపల్లి గ్రామంలో జనసేన నాయకులు, కార్యకర్తలను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యకలాపాలపై నాయకులను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేసి జనసేన పార్టీకి అండదండగా నిలవాలని చిలకలపూడి పాపారావు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాగి శ్రీకాంత్, కోలా వెంకటేశ్వర్లు, బసిరెడ్డి వరదరాజు, సాగి శివ, చల్ల రవి, ముంగర రాజా, గొల్లకారం హరి, రవుల సాయి, చెరుకూరి వంశీ, సాగి మణి, గ్రంధి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్రివర్ణ పతాకాలతో కారంచేడులో విద్యార్థుల సందడి

**పర్చూరు, ఆగస్టు 15, (ప్రభాతవార్త**



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కారంచేడు గ్రామంలో పాఠశాల విద్యార్థులు శనివారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చేతుల్లో త్రివర్ణ పతాకాలను పట్టుకుని గ్రామంలో శోభాయాత్రగా సాగారు. ఈ సందర్భంగా విద్యార్థులు వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటుకున్నారు. ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ పతాకం ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేశారు. కుల, మత, ప్రాంతీయ భేదాలను విడనాడి అందరూ ఒక్కటే అనే ఐక్యతా భావనను చాటి చెప్పడంతో పాటు యువతలో దేశభక్తి, జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

## ఉత్తమ సీఐగా ప్రశంసా పత్రం అందుకున్న శేషగిరిరావు

**నాగులుప్పలపాడు, ఆగస్టు 15, (ప్రభాతవార్త**



ఉత్తమ సీఐగా శేషగిరిరావు ప్రశంసా పత్రం అందుకున్నారు. శనివారం ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి స్వామి, జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎస్పీల చేతుల మీదుగా ఈ అవార్డును శేషగిరిరావు అందుకున్నారు.

## శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థాన పునర్నిర్మాణానికి రూ.20 లక్షల నిధుల కోసం కృషి

**పామూరు, ఆగస్టు 15, (ప్రభాతవార్త**



పామూరు పట్టణంలోని శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థాన పునర్నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరు చేయించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో శ్రీవాణి ట్రస్ట్ నిధుల కోసం ఆలయ కమిటీ దరఖాస్తు చేసింది. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ మండల ఇన్‌చార్జి గిరిరాజు నరసింహబాబు సైట్ ఇంజనీర్ ఈ. యుగంధర్ ఆలయాన్ని పరిశీలించారు. పునర్నిర్మాణ పనులకు అవసరమైన కొలతలను తీసుకున్నారు. రూ.20 లక్షల నిధులతో గర్భగుడి, మండపం, ప్రదక్షిణ మార్గం, ప్రహరీ గోడ తదితర నిర్మాణ పనులు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలతో నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు సైట్ ఇంజనీర్ ఈ.యుగంధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్రి కోటిరెడ్డి, పెదకాపు పేరం రఘునాథరెడ్డి, బైపురెడ్డి, రామిరెడ్డి, రాగిపాటి సుధాకర్, ఒగూరు నరసింహులు, తుపాకుల అంజి, యాటా రాఘవ, అంచూరి వెంకటరెడ్డి, ఇర్రి హజరత్‌రెడ్డి, గుత్తికొండయ్య, పసుపులేటి రఘురామ్.. తదితరులు పాల్గొన్నారు.

## పామూరు ఎస్సై సేవకు ప్రశంసా పత్రం

**పామూరు, ఆగస్టు 15, (ప్రభాతవార్త**



పామూరు ఎస్సై కట్టా అనూక్ 80 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ పోలీస్‌గా ప్రశంస పత్రం అందుకున్నారు. మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ్ సునీత, జిల్లా ట్రైనింగ్ ఓ ఎస్ డి మిశ్రా చేతుల మీదగా సేవ పథకం అవార్డు అందుకున్నారు. ప్రజలకు సకాలంలో ఉత్తమ సేవలు అందించడమే కాకుండా వివిధ పనుల నిమిత్తం స్టేషన్‌కు వచ్చేవారి పట్ల ప్రవర్తించే తీరు వారికిచ్చే గౌరవం ఇవన్నీ బేరీజు వేసుకొని జిల్లా ఉన్నతాధికారులు పామూరు ఎస్సైను ఉత్తమ ప్రతిభ గల అధికారిక ఎంపిక చేశారు. పామూరు మండల ప్రజానీకం ఎస్సైకు ఉత్తమ అధికారిగా అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ తహసిల్దార్‌గా ఆనాటి లక్ష్మీనారాయణ

**పామూరు, ఆగస్టు 15, (ప్రభాతవార్త**



ప్రతిభ పనితీరు సాటివారితో మెలిగే విధానం కార్యాలనుకొచ్చే వారితో ప్రవర్తించే తీరును బట్టి ఎంపిక చేసే ఉత్తమ ప్రతిభ అవార్డును పామూరు తాసిల్దార్ ఆనాటి లక్ష్మీనారాయణను వరించింది. పామూరు తాసిల్దారుగా అతి తక్కువ కాలంలోనే బాధ్యత స్వీకరించిన లక్ష్మీనారాయణకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు చేతులమీదుగా ఉత్తమ ప్రశంసా వార్డు అందుకోవటం పట్ల మండల స్థాయి ఉద్యోగులు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు అభినందనలు తెలియజేశారు .

## శాంతి సమాధానాలతో దేశం సౌభ్రాతృతంగా ఉండాలి

**యర్రగొండపాలెం, ఆగస్టు 15, (ప్రభాతవార్త**



దేశంశాంతి సమాధానాలతో సౌభ్రాతృత్వంగా ఉండాలని, ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావం పెంపొందాలని కల్వరి అగాపే ట్రైబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాస్టర్ జి.ఇశ్రాయేలు ఆకాంక్షించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని యర్రగొండపాలెం కల్వరి ఆగాపే చర్చిలో పాస్టర్ గోచిపాతుల ఇశ్రాయేలు అధ్యక్షతన శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశానికి స్వాతంత్రం సాధించేందుకు ఎందరో చేసిన త్యాగాలు పోరాటాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహాత్మా గాంధీ, బాలగంగా తిలక్, జవహర్లాల్ నెహ్రూ లాగానే స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడి ప్రాణాలర్పించిన క్రైస్తవులలో కనుమరుగైన బ్రహ్మ బంధు ఉపాధ్యాయ , మహాత్మా గాంధీ శిష్యుడు టిటెజి, ఆయన భార్య అన్నమ్మ, జోసెఫ్ బాప్టిస్టా, అక్కమ్మ చర్యన్, జోయాకిం, రాజ్ కుమారి అమృత్ కౌర్, కాళీ చరణ్ బెనర్జీ, అనిబిసెంట్ వంటి క్రైస్తవ యోధులు స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్ల సంఘం అధ్యక్షుడు చేదురి. లక్ష్మయ్య, కార్యదర్శి పాలంకయ్య, మండల అధ్యక్షులు అబ్రాహాము, పాస్టర్లు పాల్గొన్నారు

## బోయల పల్లి వద్ద పల్టీలు కొట్టిన కారు డ్రైవరుకు గాయాలు

**యర్రగొండపాలెం, ఆగస్టు 15, (ప్రభాతవార్త**





యర్రగొండపాలెం మండలం బోయలపల్లి వద్ద జాతీయ రహదారి 565పై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా ఆటో అడ్డురావడంతో ఆటోను తప్పించబోయిన కారు అదుపుతప్పి జాతీయ రహదారిపై పల్టీలు కొట్టి బోల్తా పడింది. ప్రమాదంలో కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. గాయాలపాలైన డ్రైవరును యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ప్రమాదంలో కారు పై భాగం నుజ్జు నుజ్జయింది. అయితే ప్రమాద సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో ప్రాణ నష్టం జరగలేదు. కారు రహదారిపై బోల్తా పడటంతో సమాచారం అందుకున్న హైవే సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో కారును రహదారి పక్కకు తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై యర్రగొండపాలెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జాతీయ రహదారిపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, వేగాన్ని నియంత్రించుకుని ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### చీరాలలో...



బాపట్ల పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యుత్‌శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవి కుమార్, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసు దళాల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకానికి సెల్యూట్ చేశాను. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దార్శనిక నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రం సాధించిన ప్రగతిని వివరించాను. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, డాగ్ స్క్వాడ్ డెమోను తిలకించాను. ప్రజలకు అత్యున్నత సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు, విశిష్ట సేవా మెడల్స్ అందించడంతో పాటు, అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులు, కళాకారులకు అవార్డులు ప్రదానం చేశాను. చీరాల మున్సిపల్ కార్యాలయం, ఆర్డిఓ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, అధికారులు తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ...



వేటపాలెం మండలం పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ చెరుకూరి రాంబాబు జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారాలతో పాటు మేమేంటోలు అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం, రొండా వేణుగోపాలరెడ్డి ట్రస్టు నుండి రొండా దసరథరామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు.

### వేటపాలెం రోటరీ క్లబ్ ...

80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రోటరీ ప్రెసిడెంట్ డాక్టర్ ఉగ్గిరాల మార్కండేయులుచే జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం ప్రతి వెంకట సుబ్బారావు, కొత్త శ్రీనివాసరావు, కారంచేటి శివరామకృష్ణ, వెంకటేశ్వర్లు, బట్ట మోహన్ రావు, ప్రొబస్ క్లబ్ ప్రెసిడెంట్, ప్రొబస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

### హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...



హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రౌండ్ నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ జరిగినది. పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ 1947 స్వాతంత్ర్య సాధన కొరకు వేలాది మంది మహనీయులు మహోన్నత త్యాగాలు చేశారు. వారి స్ఫూర్తితో నేటి దేశ సమస్యలను పరిష్కరించటానికి అనేక పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుంది అన్నారు. సభ్యులు అందరికీ స్వీట్,హాట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, సెక్రటరీ చారగుళ్ళ రుద్రప్రసాద్, సుదాకరరావు, నారాయణమూర్తి, తుకారాం, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, పూర్ణా, నరసింహారావు, రమణారావు, శ్రీరామమూర్తి, తారక రామారావు, తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

### రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ...

రోటరీ క్లబ్ చీరాల ఆధ్వర్యంలో కూడా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, బాల వెంకటేశ్వరరావు, బండారుపల్లి హేమంత్‌కుమార్, కరణం శ్రీనివాస బాబు, గుర్రం రాఘవరావు, పోలుదాసు రామకృష్ణ పాల్గొన్నారు. 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఈ రోజు రూరల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రావు, వేటపాలెం పోలీస్ స్టేషన్ నందు పతాక ఆవిష్కరణ చేసి గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులతో మరియు వేటపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బందితో కరచలనం జరపడం జరిగింది.

### వేటపాలెంలో...

వేటపాలెం మండల పరిషత్ కార్యాలయము నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అయిన శ్రీ టి వెంకటేశ్వరావు గారి చేత జాతీయ జెండా వందన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు విద్యార్థిని విద్యార్థులు మరియు మండల పరిషత్ సిబ్బంది హాజరైస్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

### హనుమంతునిపాడులో...

మండలంలోని ముప్పళ్ళపాడు స్వర్ణ గ్రామ కార్యాలయంలో 80వ



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లోటిడిపి మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జాతికి వందనం చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు డి.వెంకటేశ్వర రెడ్డి, బూత్ కన్వీనర్ మాజీ సర్పంచ్ గోరా రంగయ్య, పంచాయతీ సెక్రటరీ నరసింహులు, పలువురు నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### గిద్దలూరులో...



పట్టణంలోని విశ్వభారతి పాఠశాలలో80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ షేక్ ఆదాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల యాజమాన్యం ఆయనకు ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రిన్సిపల్ బండారు ఆదిలక్ష్మి మాట్లాడుతూ, ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేసి మనకు అందించిన స్వేచ్ఛకు మనమే వారసులం. వారి త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను, పెద్దలను గౌరవిస్తూ మంచినైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించు కోవాలి. మంచికి-చెడుకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించి సరైన మార్గంలో నడుస్తూ సమాజానికి, దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగడమే మనం దేశానికి ఇచ్చే నిజమైన గౌరవం" అని విద్యార్థులకు సందేశమిచ్చారు. ముఖ్య అతిథి డాక్టర్ షేక్ ఆదాం గారు విద్యార్థులు విద్యతో పాటు మానవత్వం, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. కరస్పాండెంట్ రంగస్వామి రెడ్డి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి బాధ్యతగల పౌరుడిగా ఎదగాలని ఆకాంక్షించారు.

### కురిచేడులో...



మండల కేంద్రమైన కురిచేడు పోలీసు స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎస్సై కోటయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఎస్సై కోటయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసుసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### నాగులుప్పలపాడులో...



మండలంలోని అమ్మనబ్రోలు పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎం సత్యవతి అధ్యక్షతన జరిగాయి. ప్రత్యేక అతిథిగా చుండూరి లక్ష్మీనారాయణ చౌదరి పాల్గొని వారి తండ్రిగారి జ్ఞాపకార్థం 75 వేల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ బాండును ప్రధాన ఉపాధ్యాయునికి అందజేశారు. ఆ బాండ్ పై వచ్చిన వడ్డీని ప్రతి సంవత్సరం 10వ తరగతిలో ప్రతి సబ్జెక్టులో ప్రథమ స్థానం సాధించిన వారికి ఇవ్వవలసినదిగా తెలియజేశారు. పాఠశాలలో పూర్వం కొంతమంది ప్రముఖులు మరియు పూర్వ విద్యార్థులు వారి డిపాజిట్లు పై వచ్చిన వడ్డీని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అందించడం జరిగినది. పాఠశాల ఆవరణలో సుమారు 100 సంవత్సరముల నుండి ఉన్నటువంటి ఎందరో విద్యార్థులకు నీడ ఇచ్చినటువంటి మర్రిచెట్టు ప్రస్తుతం వీస్తున్న వడగాలులకు కొమ్మలు విరిగిపోయాయి. ఆ చెట్టుకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనుటకు వచ్చిన గ్రామస్తులు పెద్దలు వందన సమర్పణ చేసి ఆ చెట్టు గొప్పతనాన్ని ఆ చెట్టు కింద వారు చదివిన చదువులను గురించి కొనియాడారు. ఆ విరిగిన చెట్టు కొమ్మలను తొలగించవలసినదిగా వారు ప్రధానోపాధ్యాయుని గారిని కోరారు.

### మార్టూరులో...



మార్టూరులోని రాయల్ స్కూల్ నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిచారు. సంస్థ సెక్రటరీ, కరెస్పాండంట్ పి.రవీంద్రబాబు జెండా వందనం చేశారు. సంస్థ ఇంచార్జి కె.మధుబాబు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమం లో రాయల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రహ్మణ్యం, రాయల్ పయనీర్స్ ప్రిన్సిపాల్ కె సుజాత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల స్వాతంత్ర్య యోధుల వేషధారణ ఎంతగానో ఆకట్టుకున్నాయి.

### ఎంఈఓ కార్యాలయంలో ...

మార్టూరులోని మండల విద్యాశాఖ కార్యాలయము నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి కార్యాలయ సిబ్బంది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎంసిహెచ్.వస్రామ్ నాయక్, కె.ప్రేమలత, సిఆర్పిలు రామారావు, రమేష్ శ్రీనివాసరావు ఆఫీసు సిబ్బంది ఆంజనేయులు, కోటేశ్వరరావు స్థానిక రాయల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో...

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ కోలలపూడి శతాబ్ది వారు స్థానిక అమ్మ ఆశ్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వృద్ధులకు స్వీట్స్ పండ్లు రొట్టెలు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు పోపూరి జ్యోతి కార్యదర్శి కందిమళ్ళ నిర్మల, సభ్యులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరము ఆగస్టు 15న అమ్మ ఆశ్రమం కి విచ్చేసి జండా ఆవిష్కరించి వృద్ధులకు పండ్లు స్వీట్స్ పంపిణీ చేస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ కోలలపూడి శతాబ్ది వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

### పామూరులో...



80వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని సెయింట్ మార్క్స్ స్కూల్ నందు విద్యార్థులు స్వాతంత్ర్యోద్యమనాయకుల వేషధారణలతో అలరించారు. ప్రిన్సిపాల్ ముప్పారపు జయకుమార్ జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలాపన చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యద్యోమ నాయకులను ఆదర్శంగా చేసుకొని నాయకుల అడుగుజాడలలో విద్యార్థులు నడవాలని, ఉత్తమ పౌరులుగా ఉండాలని, కోరారు. విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. చివరగా జాతీయ గీతాలాపన చేశారు. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పామూరులో...



గ్రామ సీమల అభివృద్ధికి యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు పాత్ర పోషిస్తే సున్నమ ప్రదేశాలలో ముందడుగు వేస్తామని ఒంగోలు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. పామూరు మండలంలోని కమ్మల్నే గ్రామంలో అబ్దుల్ కలాం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛనీటి పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గోళ్ళ వీరబాబు మన రమణయ్య గోళ్ళ వీరాంజనేయులు. కనిగిరి వేసే మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు. రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి. పార్టీ సీనియర్ నాయకులు గోళ్ళ భాస్కర్. మాజీ సింగిల్ విండో చైర్మన్ గద్దె గంగయ్యా చౌదరి. మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ చుంచుకొండయ్య చౌదరి. ప్రముఖ న్యాయవాది కొప్పల్లి సురేష్ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభను ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా గ్రామాలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని కానీ అభివృద్ధి చెందిన గ్రామాల్లో యువత ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే ఆ గ్రామాల అభివృద్ధికి బాటలు వేసిన వారు అవుతారని అభివర్ణించారు. కోటం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రతి గ్రామంలో తెలుగుదేశం అనుబంధ సంస్థల అభ్యర్థులు గెలిచే విధంగా కార్యకర్తలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముందుగా మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మెన్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలను వేసి ఘనంగా నివాళులర్పించారు.

### యర్రగొండపాలెంలో...



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆపార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భాన్ని పురష్కరించుకొని పార్టీ కార్యాలయంలో పాఠశాల విద్యార్థులతో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం ఎరిక్షన్‌బాబు జాతీయ జెండాను ఎగురవేసి అందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ అద్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డితో పాటు అధికారులు, పాఠశాల విద్యార్థులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...



వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ శ్రేణులు పాల్గొని 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురష్కరించుకొని పార్టీ కార్యాలయంలో పాఠశాల విద్యార్థులతో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆపార్టీ అధ్యక్షులు ఏకులా మూసాలారెడ్డి, పట్టణ అధ్యక్షులు కాశీవిశ్వనాద్ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసారు. అనంతరం కార్యాక్రమంలో పాల్గొన్న అందరు ఒకరి నొకరు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్పిటీసి విజయబాస్కర్, మాజీసర్పంచ్ అరుణాబాయి, రాష్ట్ర పార్టీ, జిల్లాపార్టీ నాయకులతో పాటు పాఠశాల విద్యార్థులు, నాయకులు, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### పెద్దదోర్నాలలో...



80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చిన్న దోర్నాల గ్రామములోని వేమన ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో రూపొందించిన భారీ 350 అడుగుల జాతీయ పతాకం మండల కేంద్రమైన పెద్ద దోర్నాల పురవీధుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్న ఈ భారీ జాతీయ పతాక ప్రదర్శన దేశభక్తి భావాన్ని చాటుతూ కన్నుల పండుగ గా సాగింది. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందుకు సాగారు. ఈ సందర్భంగా భారత్ మాతాకీ జై, వందేమాతరం జైహింద్ నినాదాలతో దోర్నాల పురవీధులు మారుమోగాయి. భారీ జాతీయ పతాకాన్ని చూసేందుకు ప్రజలు రోడ్ల వెంట నిలబడి ప్రదర్శనను ఆదర్శంగా తిలకించారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పట్ల గౌరవాన్ని పెంపొందించాలన్న ఉద్దేశ్యముతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల చైర్మన్ బట్టు రమణారెడ్డి తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు చేయాలని బట్టు రమణారెడ్డి పిలుపునిచ్చారు.

ong-9_ong-9.qxd 8/15/2026 11:55 PM Page 1



## సంతమాగులూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సంతమాగులూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సంతమాగులూరు మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండాలు రెపరెపలాడాయి. దేశభక్తి నినాదాలతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. మండల కేంద్రం సంతమాగులూరు లో మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలా దుష్ప్రభావాల పై అవగాహనా చైతన్య ర్యాలీ నిర్వహించారు. 100 మీటర్ల జాతీయ జండాతో ర్యాలీ నీ మండల విద్యా శాఖదికారులు వేమవరపు కోటేశ్వరరావు, దార్ల దినేష్ కుమార్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం నుండి గ్రామ విధుల లో బస్ స్టాండ్ వరకు నిర్వహించారు. కార్యక్రమం ఆధ్యంతం భారత్ మాతాకీ జై, డ్రగ్స్ వద్దు చదువే ముద్దు, డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో అంటూ విద్యార్థులు నినాదాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తేలప్రోలు రమేష్, ఎంపీపీ ఎనుబర్ల యలమంద, మండల నాయకులు చేవూరి వాసురెడ్డి, గడ్డం నాగిరెడ్డి, ఎంపీడీఓ జ్యోతిర్మయి, తహశీల్దార్ రవిబాబు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కర ణసంతమాగులూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కే. రవిబాబు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై నాగమల్లేశ్వరరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## కామేపల్లి క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

**సంతమాగులూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త**



మండలంలోని కామేపల్లి గ్రామంలో శనివారం క్రీస్తు సంఘం పాస్టర్ బొంత స్వర్ణ రాజు ఆధ్వర్యంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో గద్దల జ్యోతిర్మయి, ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు హాజరయ్యారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్వాతంత్రం స్వేచ్ఛ అనేది ఒక కులానికి, జాతికి సంబంధించినది కాదు, భారతీయ పౌరులుగా ప్రతి ఒక్కరికి బ్రిటిష్ పాలనలో నుండి స్వతంత్రం వచ్చిన రోజు అని పేర్కొన్నారు. చర్చిలో దేవుని సన్మార్గము, ఆయన నడవడికలో నడుచుకొంటే అసలైన స్వాతంత్రం వచ్చినట్లేనని అన్నారు. దేశం కోసం, స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారు. అలాంటి మహనీయులను స్మరించుకుని జండా వందనంతో దేశ భక్తని చాటాలని సంభోదించారు. ఎంఈఓ వేమవరం కోటేశ్వరరావు మాట్లాడుతూ పాస్టర్గా, ఒక సామాజికవేత్తగా బొంత స్వర్ణరాజు ప్రజలకు, ఆర్థికంగా వెనుకబడిన వారికి సేవలందిస్తూ తనకంటూ ఒక గుర్తింపు పొందారని అధికారులు కొనియాడారు. చర్చి అభివృద్ధికి తోడ్పాటునందించి, జెండా వందనం కార్యక్రమంలో పాల్గొని స్ఫూర్తిదాయకమైన బోధన అందించినందుకు అధికారులకు పాస్టర్ స్వర్ణ రాజు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో జ్యోతిర్మయిని పూలమాలవేసి, శాలువాతో సత్కరించారు. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేశారు.వేడుకల్లో ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ పాత్రికేయులు క్రీస్తు బోధకులుగా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి బొంత స్వర్ణ రాజు అని ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ పాత్రికేయులు శనివారం పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొని ఆయనకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చర్చి అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించి తీర్చిదిద్దారని ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు అంగలకుదుటి కోటేశ్వరరావు, కుమ్మేత అంజిరెడ్డి పేర్కొన్నారు. అనంతరం పాత్రికేయులకు పాస్టర్ స్వర్ణ రాజు పూలమాలవేసి, శాలువాతో సత్కరించి, కలంతో తమ గళాన్ని అధికారుల వరకు తెలియజేయడంలో పాత్రికేయుల కృషి ఎనలేనిదని గుర్తింపుగా కలం (పెన్ను) ను బహూకరించారు. పాస్టర్ల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే దిశగా మా వంతు కృషి చేస్తామని పాత్రికేయులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ బోధకులు, క్రైస్తవులు, స్కూల్ విద్యార్థులు, పాస్టర్ సతీమణి, ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ కార్యదర్శి షేక్ నాగూర్ వలి, సభ్యులు షేక్ ఖాదర్ మస్తాన్, మంద సురేష్ బాబు, కంభంపాటి వినోద్ కుమార్, తమ్మిశెట్టి కృష్ణ, సీనియర్ పాత్రికేయులు గురునాథం ఆంజనేయులు, ఒర్సు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఉలవపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**



80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రవికిరణ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. జి.వి.ఎస్.ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్.సుధారాణి చేతుల మీదుగా జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎందరో మహనుభావుల త్యాగాల వలన మనం స్వేచ్ఛ, స్వాతంత్రాలను అనుభవిస్తున్నామని వారి త్యాగాలను నిరంతరం స్మరిస్తూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి స్వేచ్ఛ, మానవత్వం, అభివృద్ధి ఫలాలను పొందుతూ దేశంలో గర్వించదగ్గ స్థాయికి ఎదగాలని సూచిస్తూ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఉలవపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**



జాతీయ రహదారిపై రాజుపాలెం సమీపంలో జరిగిన ప్రమాదంలో కుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా తల్లి గాయాలతో బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చాగొల్లుకు చెందిన కిషోర్ తన తల్లి సువార్తమ్మ తో పాటు ద్విచక్ర వాహనంపై ఉలవపాడుకు బయలుదేరారు. రాజుపాలెం సమీపానికి వచ్చిందగా వెనుక నుండి భారీ వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో కిషోర్ రోడ్డుపై పడిపోగా తల్లి ద్విచక్ర వాహనంతో సహా రోడ్డు మార్జిన్ లో పడిపోయారు. రోడ్డుపై పడిన కిషోర్ పైకి లారీ వెనుక భాగం ఎక్కడంతో పొట్ట కింది భాగం పూర్తిగా ఛిద్రమై రెండు ముక్కలుగా విడిపోయింది. రోడ్డు మార్జిన్ లో పడిన తల్లి సువార్తమ్మకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు సువార్తమ్మను 108లో ఒంగోలు రిమ్స్ కు తరలించారు. కిషోర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉలవపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రశంస పత్రం అందుకున్న కొత్తపట్నం ఎస్సై వి సుధాకర్

**కొత్తపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో శనివారం నిర్వహించిన వేడుకల్లో కొత్తపట్నం ఎస్సై వేముల సుధాకర్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచినందుకు మంత్రి బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ రాజబాబు, ఎస్పీ హర్షవర్ధన్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంస పత్రాన్ని స్వీకరించారు. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో కృషి చేసినందుకు ఈ గుర్తింపు లభించింది. ప్రశంస పత్రం అందుకున్న ఎస్సై వేముల సుధాకర్‌ను పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానికులు అభినందించారు.

## కొత్తపట్నంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కొత్తపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త**



కొత్తపట్నం మండల ఎంపీడీవో కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సందేశం ఇచ్చారు. దేశభక్తి, ఐక్యత,బాధ్యతాయుత పౌరసత్వ విలువలను చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### హర్‌ఘర్ తిరంగ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై

# జాతీయ జెండా రెపరెపలాడాలి

*- దేశాభివృద్ధికి తన వంతు బాధ్యతలు నిర్వర్తించాలి*

*- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి పిలుపు*

**ఒంగోలు, ప్రభాతవార్త**

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఒంగోలు నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లాకలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజులతో కలిసి మంత్రి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని, జిల్లా ప్రగతి నివేదికలను ప్రజలకు వివరించారు. భారత స్వాతంత్ర్యఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతరం గీత రచనకు 150సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి పౌరుడు వందేమాతరం సందేశాన్ని ఆచరిస్తూ హర్ ఘర్ తిరంగ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడేలా చేసి దేశాభివృద్ధికి తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని రాష్ట్రప్రభుత్వం పిలుపునిచ్చిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలిపి కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరాల్లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌ద్వారా మున్సిపాలిలో రహదారుల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమమం ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వెనుకబడిన జిల్లాగా గుర్తించి ప్రత్యేక తోడ్పాటును అందిస్తున్న ప్రధాని మోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు జిల్లా ప్రజానీకం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛందసంస్థలు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, మీడియా ప్రతినిధులకు, న్యాయాదీశులకు, అధికారులకు, స్వాతంత్ర్యసమరయోధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారాన్ని అందించాలని కోరారు.


















## ఆత్మగౌరవానికి ప్రతీక జాతీయ జెండా

**బల్లికురవ ఆగస్టు 15( ప్రభాతవార్త)**





80వ వసంతంలోకి అడుగుడిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా కొనసాగాయి. మండలంలోని ప్రతి గ్రామంలోనూ మువ్వన్నెల జాతీయ పతాకం ఆత్మగౌరవానికి ప్రతీకగా రెపరెపలాడింది. తాసిల్దార్ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జి మల్లినీడి గోవిందరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగరాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు, విద్యా వనరుల భవనంలో విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రాజారావు, మువ్వన్నెల పథకాన్ని ఎగురవేసి, భారత జాతి ధీరత్వానికి సెల్యూట్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో తాసిల్దార్ రవి నాయక్, ఎస్ఐ నాగరాజు, ఎంపీడీవో కుసుమ కుమారి లు మాట్లాడుతూ 1947 జూలై 22న తెలుపు, ఆకుపచ్చ ,కాషాయం, రంగులతో, 24 ఆకులు కలిగిన ముదురు నీలం రంగు అశోక చక్రంతో రూపొందించిన జాతీయ జెండాను అధికారికంగా, భారతదేశం ఆమోదించటం జరిగిందన్నారు. కాషాయంలో త్యాగనిరతి, తెలుపులో సత్య శాంతులు , ఆకుపచ్చలో ప్రకృతి పట్ల నమ్మకం, వీటి మధ్య నీలి అశోక చక్రం ధర్మచక్రంలా నిరంతర గమనానికి గుర్తుగా మిగిలింది అన్నారు. ఈ వేడుకల్లో సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, డిప్యూటీ తాసిల్దారులు భాష, ప్రహర్ష, డిప్యూటీ ఎంపీడీవో అంజనాదేవి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, పాల్గొన్నారు.

## వేడుకగా 80వ స్వతంత్ర దినోత్సవం

**వేటపాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త**



80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను శనివారం నాడు వేటపాలెం తహసిల్దార్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. మండల తహసిల్దార్ జెండా ఎగురవేసి అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధుల యొక్క త్యాగాలను గుర్తు చేశారు. సమరయోధుల జీవిత చరిత్ర మనకు ఆదర్శం అన్నారు. వారి అడుగుజాడలలోనే విద్యార్థులు ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు ఇచ్చే సత్కారాలలో భాగంగా మండల తాసిల్దార్ గీతా రాణి, జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్ కృష్ణ తేజ, వీఆర్వో వెంకట కృష్ణవేణి ఎంపిక కావడం తో బాపట్ల కలెక్టరేట్ నందు అవార్డులను ప్రధానం చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు వీఆర్వోలు, విఎస్ లు వీఆర్ఏలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు కార్యాలయాల్లో జాతీయ జెండాలు రెపరెపలు

**సంతనూతలపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త**



మండలంలో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పలు కార్యాలయాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, సంతనూతలపాడు గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ నారాయణరెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్ శ్రీనివాసులు, రెవెన్యూ ఉద్యోగులు, వీఆర్వోలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుడంగుంట విజయ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో డి.సురేష్‌బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దుంపా రమణమ్మ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, మండల పరిషత్ ఉద్యోగులు, హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సంతనూతలపాడు లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు వేమూరి నాగమణిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పెర్ణమిట్ట లోని బివి. సుబ్బయ్య హై స్కూల్ వద్ద హెచ్ఎం వై.వేణుగోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంతనూతలపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ సిహెచ్. శ్రీనివాసరావు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్. మన్నం రాజేశ్వరి ప్రసాద్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి జి.కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ షేక్ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు. సంతనూతలపాడు సిండికేట్ రైతు సొసైటీ వద్ద సొసైటీ అధ్యక్షులు కూకట్ల విజయమ్మ జాతీయ జెండాను ఎగరవేశారు. ఎన్ఎస్పి కార్యాలయం వద్ద కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ తోట శ్రీనివాసరావు, సంతనూతలపాడు పసుపుల హాస్పిటల్ వద్ద వైద్యులు అనురాధ, ప్రభుత్వ హాస్పిటల్ వద్ద మెడికల్ ఆఫీసర్ మానస, సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ వద్ద ఏఎస్ఐ. హనుమంతరావు, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ లు. వెంకారెడ్డి, షణ్ముఖ కుమార్ లు, సంతనూతలపాడు హైస్కూల్ వద్ద హెచ్ఎం. ఎం.ప్రమోద, పెర్ణమిట్టలో ని శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల వద్ద కళాశాల చైర్మన్, నల్లూరి వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్. నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో. నల్లూరి జయప్రకాష్ నారాయణ లు జాతీయ జెండాను

## మాలకొండ ఆదాయం రూ.15,51,834

**వలేటివారిపాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త**

వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలోప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ శ్రీ మల్యాద్రి లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల ద్వారా రూ. 15,51,834 లు ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ పి.శ్రీనువాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు అష్టోత్తరానికి రూ.11,600, కుంకుమార్చన రూ.27,440 ,తలనీలాలకు రూ.55,700, వాహనాలపూజలకు రూ. 4420, ప్రత్యేక దర్శనాలకు రూ.4,81,800, స్థలపురాణం పుస్తకాల అమ్మకాలకు రూ. 300,రూము అద్దెలకు రూ. 30,630, కవర్లకు రూ. 10,595,లడ్డు ప్రసాదానికి రూ. 2,18,785,అన్నదానానికి 6,08,105,. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## 80వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు

**వలేటివారిపాలెం, ఆగస్టు 15, ప్రభాతవార్త**



వలేటివారిపాలెం మండల కేంద్రం.పోలీస్ స్టేషన్ ఆవరణంలో జాతీయ జెండాను ఏ ఎస్ ఐ బ్రహ్మయ్య ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80వ.స్వాతంత్ర్య దినోత్సవ పురస్కరించుకొని . మహావీరుల పోరాట ప్రాణ త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దేశంగా భారత్ ను పిలవగలుగుతున్నాం. మన స్వేచ్ఛ సార్వభౌమత్వం ప్రజాస్వామ్య విలువల కోసం ప్రాణాలు అర్పించిన విప్లవ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ పునాదులు మీద ఉజ్వల భావి భారతాన్ని సుస్థిరం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉంది.భిన్నత్వంలో.ఏకత్వం గల భారతీయ సంస్కృతిని సాంప్రదాయాలను గౌరవించుకుంటూ నేషన్ ఫస్ట్ అనేది నినాదంగా కాకుండా దేశ భద్రత రక్షణ కోసం ఆచరణీయం గా ఉండాలి. మన దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ పటంలో మరింత పదిలం చేయాలి. కుంచిత స్వార్థాల కోసం ఇతర దేశస్తుల ప్రలోభాలకు ఆశపడి దేశ భద్రతకు భంగం కలిగించకూడదని దేశ సార్వభౌమత్వానికి బీటలు వారితే మన వ్యక్తిగత సంపదలు ప్రతిష్టలు మరలా పరాయి వాళ్ళ చేతిలోకి వెళ్తాయి. కావున భారత జాతి సార్వభౌమత్వం కాపాడే బాధ్యత ప్రతి భారతీయుడు కి ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. స్కూల్ సిబ్బంది బాలురు బాలికలు తదితరులు పాల్గొన్నారు

## మాలకొండ దేవస్థానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వలేటివారిపాలెం,ఆగస్టు 15,ప్రభాతవార్త**



వలేటివారి పాలెం మండలం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈఓ, పి. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, వేదపండితులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పిస్తూ భక్తిశ్రద్ధలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వలేటివారిపాలెం.,ఆగస్టు 15,ప్రభాతవార్త**



మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం తహసీల్దార్ కార్యాలయం, వెలుగు, ఎం ఈ ఓ కార్యాలయం, ప్రభుత్వవైద్యశాల, పశువైద్యశాల చుండి ఆదర్శపాఠశాల, సచివాలయాలు మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పిటిసి ఇంటూరి భారతి పాల్గొని జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనకు కృషి చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పొనుగోటి మోనిక, జెడ్పిటిసి సభ్యులు ఇంటూరి భారతి, తహసీల్దార్ లావణ్య, పశువైద్యశాల ఏడి డాక్టర్ చెన్నకేశవులు, పోకూరు డాక్టర్ సుధాకర్,ఏ ఎస్ ఐ బ్రాహ్మయ్య, డిప్యూటీ ఎంపీడీఓ లు నారాయణ, రాంబాబు, ఎం ఈ ఓ మాల్యాద్రి రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్, వ లేటివారిపాలెం ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ కమల్ కుమార్ గుత్తమహేశ్వరం వ లేటి మధు. కాకుమాని ఆంజనేయులు. నరసింహ కార్యాలయాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సిసిగా పేరయ్య

**బల్లికురవ, ఆగస్టు 15, ప్రభాతవార్త**



మండలంలోని కొనిదేన, క్లస్టర్ వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న రాయి పేరయ్య ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ శుభవేళ ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన జరిగిన వేడుకల్లో ఈ పురస్కారాన్ని పి.డి నారాయణరావు చేతుల నుండి అందుకున్నాడు. కొనిదేన క్లస్టర్ పరిధిలోని మహిళ సమాఖ్య సభ్యులకు నిత్యం అందుబాటులో ఉంటూ, విధి నిర్వహణలో నిబద్ధతతో పొదుపు సంఘాల అభివృద్ధికి తనవంతు చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా ఏపీఎం రాజారావు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి, కార్యాలయ సిబ్బంది, దమ్ము అంజయ్య తదితరులు పేరయ్యను అభినందించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor:Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps